సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow

www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

గురువారం • 15 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 199 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

అందాల సాగరం



ఎంత సేపు చూసినా తనివి తీరని అరుణోదయ అందాలకు విశాఖ సాగర తీరం వేదికవుతోంది. సుప్రభాత వేళ పర్యాటకులకు కనువిందు చేస్తోంది. చీకటి తెరలను చీల్చుకుంటూ సముద్రంలో నుంచి వస్తున్నట్టుగా దర్శనమిచ్చే రవిని చూసి మురిసిపోతున్నారు జనం. -న్యూస్‌లీడర్, విశాఖపట్నం

మాల్.. గోల్‌మాల్

లూలూ మెడలో విశాఖ హారం





లూలూ గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ



బ్యాటరీ కార్లో యూసఫ్ అలీతో చంద్రబాబు, వెనుక కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



మూడేళ్ళ జైలు శిక్ష పొందిన నాయర్

అవినీతి దిగ్గజం 'లూలూ' కి విశాఖ కన్వెన్షన్ ప్రాజెక్ట్

'లూలూ' కే ఇవ్వాలని ముఖ్యమంత్రి పట్టు

టెండర్లు తోసిరాజని అడ్డుగోలు కేటాయింపు

నేరచరిత విదేశీ సంస్థకు

వేల కోట్ల ప్రభుత్వ భూమి ధారాదత్తం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ ఆర్కే బీచ్ రోడ్‌లో విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ పక్కన అత్యంత ఖరీదైన ఏపీఐఐసీ ఖాళీ స్థలంలో ఒక భారీ కన్వెన్షన్ హాల్ నిర్మించడం కోసం ఇటీవల ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. ఒక పక్క టెండర్ ప్రక్రియ కొనసాగుతుండగా ఈ భారీ ప్రాజెక్టును ఒక అంతర్జాతీయ సంస్థకు అప్పగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యుత్సాహం చూపించారు. అబుదబికి చెందిన లూలూ గ్రూప్ ఇంటర్నేషనల్ సంస్థకి పనులు అప్పగించడానికి ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. ఈ సంస్థ ఒక కన్వెన్షన్ హాల్, ఫైవ్ స్టార్ హోటల్, మెగా షాపింగ్ మాల్ మొదలైన వాటితో భారీ ప్రాజెక్టుపై మూడేళ్ళ వ్యవధిలో సుమారు 700 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. షాపింగ్ మాల్, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణాల్లో అనుభవం ఉన్నందున విశాఖలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణ బాధ్యతల్ని అప్పజెప్పడానికి నిర్ణయించినట్టు ప్రభుత్వం చెబుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేరళ పర్యటించిన సందర్భంగా అక్కడ లూలు గ్రూప్ ఛైర్మన్ యూసుఫ్ ఆలీని కలిశారు. లూలూ సంస్థ నిర్వహణలో ఉన్న భారీ షాపింగ్ మాల్‌ను సందర్శించడంతో పాటు చంద్రబాబు యూసుఫ్ ఆలీ ఇంటికి కూడా వెళ్ళడం జరిగింది. చంద్రబాబు తనతో పాటు విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కూడా తీసుకెళ్ళారు.

ఇంత భారీ ప్రాజెక్టును ఒక ప్రయివేటు సంస్థకు, అందునా విదేశీ సంస్థకు అప్పగించే ముందు ఆ సంస్థ పూర్వాపరాలను తెలుసుకోవడం చాలా అవసరం. అయితే లూలూ సంస్థ విషయంలో ప్రభుత్వం అటువంటివి ఏమీ చేసినట్టు లేదు. లేదా అంతా తెలుసుకునే ప్రభుత్వం లూలూతో ఒప్పందానికి దిగుతోందేమో తెలియదు. లూలూ సంస్థ అబుదబి కేంద్రంగా తన వ్యాపార వ్యావహారాలను నిర్వహిస్తోంది. గల్ఫ్ దేశాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా దీనికి పలు దేశాలలో శాఖలు, అనుబంధ కంపెనీలు విస్తరించి ఉన్నాయి. రిటైల్ వ్యాపారంలో కంపెనీకి ఘన చరిత్ర ఉంది. అదే సమయంలో ఘనమైన నేర చరిత్ర కూడా ఉంది.

బ్రైబ్ ఫర్ టాక్స్:

లూలూ సంస్థ ఇండోనేషియా ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు ఎగ్గొట్టడం కోసం టాక్స్ అధికారికే లంచం ఇస్తూ మిగతా 2లో ▶

నేరచరిత కంపెనీకి బొనాంజాలా?



విశాఖలో ఇప్పటికే అవసరానికి మించిన సంఖ్యలో కన్వెన్షన్ సెంటర్లు ఖాళీగా ఉన్నాయి. కొత్తది ఎంతమాత్రం అవసరం లేదు. అయినా.. ఒక ప్రయివేటు సంస్థ ఫైవ్ స్టార్ హోటల్, మాల్, కన్వెన్షన్ సెంటర్లు నిర్మించి, వ్యాపారం చేసి లాభాలు ఆర్జించడానికి ప్రభుత్వ భూమి ఎందుకు ఇవ్వడం? ఇండోనేషియాలో పన్నుల అధికారికి లంచం ఇచ్చిన కేసులో నేరం రుజువై, లూలూ సంస్థ డైరెక్టర్‌కు శిక్ష పడింది. ఒక విదేశీ సంస్థకు భారీ ప్రాజెక్టు అప్పగించే ముందు ఇటువంటి వాటిని పరిగణనలోకి తీసుకోవడం ఎంతైనా అవసరం. దేశంలో ఇటువంటి ప్రాజెక్టులు చేపట్టగల సంస్థలు ఎన్నో ఉండగా, టెండర్ల విధానాన్ని పక్కకు పెట్టి మరీ లూలూ సంస్థకే ఎందుకు అప్పజెప్పాలి?

ఈ.ఏ.ఎస్. శర్మ, విశ్రాంత ఐఏఎస్ అధికారి

అంబానీ రాక
బాబు పవర్‌కు సంకేతమా ?



అమరావతి, న్యూస్‌లీడర్ : ప్రపంచ ప్రఖ్యాత వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీని అమరావతికి పిలిపించి శభాష్ అనిపించుకునేలా చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. తానేంటో ప్రధాని నరేంద్రమోదీకి చెప్పనకే చెప్పడమే దీని ఉద్దేశం కావచ్చు. రాష్ట్రానికి రాజధాని లేకపోయినా లోటు బడ్జెట్‌లో ఉన్నా అభివృద్ధివైపు ఎంత వేగంగా దూసుకుపోతున్నదీ దీని ద్వారా సంకేతాలందించే అవకాశం ఉంది.. టెక్నాలజీని ఏ విధంగా ఉపయోగిస్తున్నామన్న సంగతిని కూడా ఆర్‌టీజీ ద్వారా తెలియజేశారు. ఇటీవల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కూడా ఆర్‌టీజీని ప్రశంసలతో ముంచెత్తారు. ఇప్పుడు ముఖేష్ అంబానీ కూడా ఆర్‌టీజీని చూసి అద్భుతమంటూ కితాబిచ్చారు. బడ్జెట్ వెలువడినప్పటి నుంచి కేంద్రంతో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమంటున్నట్లు టీడీపీ వ్యవహరిస్తోంది. రాష్ట్ర బీజేపీ నేతలు కూడా విమర్శనస్త్రాలు ఎక్కుపెట్టారు. ఈ క్రమంలోనే హఠాత్తుగా అంబానీ మహాశివరాత్రి పర్వదినాన ఏపీ సచివాలయానికి రావడం విశేషం. ఏపీ ప్రభుత్వం వినియోగిస్తున్న టెక్నాలజీకి మిగతా 2లో ▶

ఎమ్మార్వోపై జేసీ సీరియస్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పుట్టిన రోజుపేరుతో ఆఫీసుకు ఒక పూట సెలవిచ్చి బర్త్‌డే వేడుకలు జరుపుకున్న అనకాపల్లి తహశీల్దార్ బి.వి.సత్యనారాయణపై జాయింట్ కలెక్టర్ సృజన చాలా సీరియస్‌గా ఉన్నారు. 'ఎమ్మార్వో పుట్టిన రోజుకు ఆఫీసుకి' సెలవు పేరుతో లీడర్ దినపత్రికలో ప్రచురించిన కథనంపై ఆమె వెంటనే స్పందించారు. కార్యాలయానికి తాళాలు వేయడం, సిబ్బంది మొత్తం సాయంత్రం వరకు ఆర్ & బి బంగ్లాలోనే గడపడం పట్ల ఆమె తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. దీనిపై అనకాపల్లి తహశీల్దార్‌కు చీవాట్లు పెట్టారు. అసలు ఎందుకలా చేశారనే దానిపై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడా లేని విధంగా వ్యక్తి గత కార్యకలాపాల కోసం ఒక మండల మెజిస్ట్రేట్ అనధికారిక సెలవు ఇవ్వడం సంచలనం రేపింది. అయితే దీనిని రెవెన్యూ ఉన్నతాధికారులు చూసీ చూడనట్టు వదిలేసి ఉంటే ప్రజలకు వారిపై నమ్మకం పోయేది. కానీ జేసీ సృజన స్పందించిన తీరు పట్ల ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. సొంత శాఖ ఉద్యోగి అయినా కూడా తప్పిదం చేస్తే క్షమించరనే నమ్మకం జేసీ కలిగించారంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై తహశీల్దార్ ఏమని వివరణ ఇస్తారో, ఉన్నతాధికారులు ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

విశాఖ బీచ్‌లో ఐదుగురు గల్లంతు

ఇద్దరు మృతి
కొన ఊపిరితో మరొకరు



విశాఖక్రైం,న్యూస్‌లీడర్: సాగర్ నగర్ బీచ్‌లో అపశృతి చోటు చేసుకుంది. సముద్రస్నానాలు చేస్తున్న అయిదుగురు గల్లంతయ్యారు. వారిలో ఇద్దరు మృతి చెందగా, మరొకరు సుర క్షితంగా బయట పడ్డారు. విశాఖలోని డైరీ ఫాం ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన ఐదుగురు మహా శివరాత్రి జాగరణను ముగించు సముద్ర స్నానం కోసం ఇక్కడికి వచ్చారు. అలల తీవ్రతను తట్టుకోలేక వారంతా కొట్టుకు మిగతా 2లో ▶

టీడీపీ ఒక డ్రామా కంపెనీ

పది రోజుల క్రితం రాజీనామా చేయమంటే పారిపోయారు

ప్రత్యేక హోదా కోసమే జగన్ కీలక నిర్ణయం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రత్యేక హోదా కోసం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు పేర్కొన్నారు. ప్రత్యేక హోదా పోరాటం మరింత ఉధృతం చేయడం, పార్టీ ఎంపీల మిగతా 2లో ▶

ప్రేమను సొరుగులో దాచుకోవచ్చు..

బన్స్‌కాస్టియాన్విస్కాలో లవ్ బ్యాంకు లాకర్ సదుపాయం

ప్రేమలేఖలు భద్రపరచుకోవడానికి మంచి ప్రదేశం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రేమికులెవరైనా సరే ప్రేమ ప్రయాణంలో తమ అనుభూతుల్ని జీవితాంతం గుర్తుంచుకోవాలనే కోరుకుంటారు. తొలిప్రేమ అనుభూతులు జీవితంలో ఎప్పటికీ తీయని జ్ఞాపకాలే. ఇంతటి మధురానుభూతులను ప్రేమికులు తమ ప్రేమలేఖల్లోనూ, ఫొటోల్లోను నిక్షిప్తం చేసుకుంటూ తరువాతి లో వాటిని చూసుకుని ఆనందిస్తారు. ఆనాటి అనుభవాలను గుర్తుచేసుకొని ఒక్కసారి గతంలోకి వెళ్ళి ఆ మధుర క్షణాలను ఆస్వాదిస్తారు. అయితే మిగతా 2లో ▶

జగమే మాయ!



మా పెద్దోళ్లు ఎలాగూ ఒప్పుకోరు..మీరైనాసరే మా పెళ్లి జరిపించండి సార్..ప్లీజ్..!

జీవీఎంసీ ఉద్యోగం కోసం పెళ్ళామే చెల్లెలయ్యింది







విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నిబంధనలను తుంగలోకి తొక్కేసి అడ్డదారిలో అత్త ఉద్యోగాన్ని కోడలికి కట్టబెట్టేందుకు జీవీఎంసీ అధి కారులు పావులు కదుపుతున్నారు. కారుణ్య కోటాలో ఉద్యోగం కోసం ఏకంగా రక్తసంబంధాలను మార్చేశారు. అంతేకాకుండా తప్పుడు పత్రాలు సృష్టించేశారు. అర్హత లేకున్నా తమున్నామంటూ జీవీఎంసీలోని యూనియన్ నేతలు కూడా అభయమిస్తున్నారు. కారుణ్య నియమాక విధానంలో ఇవ్వజూస్తున్న ఈ ఉద్యోగం వెనుక గల బాగోతం సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోనికి వచ్చింది. హెచ్‌బీకాలనీ భానునగర్‌కు చెందిన మొండి కాంతమ్మ అనే మహిళ జీవీఎంసీలో మజ్దూర్‌గా పని చేసేది. పదవీ విరమణ చేయకుండానే ఆమె మరణించడంతో ఆ కుటుంబీకులకు కారుణ్య నియమాకం కింద ఉద్యోగం ఇచ్చే అవకాశం ఉంది. అయితే కారుణ్య నియామకం పొంద డానికి వయసు 45 సంవత్సరాలకు మించకూడదు. అలాగే పది లక్షల రూపాయలకు మించి ఆస్తి పాస్తులు ఉండకూడదు. కాంతమ్మకు కొడుకు మొండి కృష్ణమూర్తి, కూతురు బండారు మహలక్ష్మి ఉన్నారు. వీరిలో కృష్ణమూర్తి వయసు ప్రస్తుతం 52 సంవత్సరాలు. గనుక కారుణ్య నియామకానికి ఆయన అనర్హుడు. ఈ నేపథ్యంలో అతడు ఆ ఉద్యోగాన్ని ఎలాగైనా తన ఇంట్లో వారికి దక్కేలా చేసేందుకు గాను అడ్డదారులు తొక్కాడు. అలా ఆ ఉద్యోగం తన భార్యకు చెందేలా స్కెచ్ వేశాడు. కృష్ణమూర్తి మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | గురువారం 15-2-2018

Minimum 1 week రోజుకి రూ.40/- మాత్రమే **Size : 1x3**

CONTACT : 92466 21490 / 92982 05388

5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
9735 1/9-6/3


లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11334 10/2 - 13/3



JOBS...JOBS
Fire & Safety Training
ఇచ్చి ఉద్యోగం కల్పించబడును.
Qly : 10th, Inter, Any Degree/PG.
84990 12143
98859 48180
11407 9/2 - 16/2



10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11410 14/2- 29/2

వెన్నెల ఫంక్షన్ హాల్ ప్రీ
హోటల్ అరిటాకు వారిది
సెంట్రల్ ఏసీ
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155
11313 23/1-24/2

LEASE / RENT
అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గేట్ ఎదురు రోడ్డులో 4 ఫ్లోర్స్ 10000 Sft గల బిల్డింగ్ (గణేష్ స్కేన్స్ ఎదురుగా) హాస్పటల్స్, స్కూల్స్, ఆఫీస్‌లకు అనువైనది.
92466 73199
94945 83444
11406 9/2 - 16/2

PLOTS FOR SALE
స్మార్ట్ సిటీ విశాఖ నగరం సమీపంలో అతి తక్కువ ధరలకే ఇండ్ల స్థలాలు.
73867 09339
11053 8/2 - 15/2

అనుభవం గల **వెయిటర్స్, హెల్పర్స్, క్లీనర్స్ కావలెను**
Real DEEPAK PUNJABI DHABA A/C
హోటల్ మేఘాలయ ఎదురుగా, ఆశీల్‌మెట్ట, వైజాగ్.
93931 09246
0891 - 2743637
11335 9/2 - 16/2

కావలెను
టార్గెట్ లేకుండా జీతం పద్ధతి పై ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్, వి.ఆర్.ఎస్. పర్సన్స్, గృహిణులు కావలెను.
96429 29039
11333 9/2 - 16/2

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11052 8/2 - 15/2

VIVO healthcare
SKILLING INDIA TO SAVE LIVES
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
100% స్కాలర్‌షిప్ మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్
డయాలసిస్ టెక్నీషియన్
ఫ్లెబోటోమి టెక్నీషియన్
డెంటల్ అసిస్టెంట్
జనరల్ డ్యూటీ అసిస్టెంట్
Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం
11054 10/2 - 25/2

భగవద్గీత ఉచితంగా నేర్పబడును
అనకాపల్లి గవరపాలెం గౌరీసంఘంలో గల గీతా మందిరం నందు ప్రతి శనివారం సా॥ 5 గంటల నుండి 7 గంటల వరకు
పిల్లలు పెద్దలు అందరూ ఆహ్వానితులే
7675813632
11405 9/2 - 16/2

PLOT FOR SALE
పైడి భీమవరం దగ్గర హైవే ఫేసింగ్ అప్రూవ్డ్ లేఅవుట్ 25 ఎకరాల వెంచర్‌లో గేటెడ్ కమ్యూనిటీ గజం రూ.3900/- డైరెక్ట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మబడును.
83328 23999
11181 12/1-16/2

A.B.C (G.Y.M)
BASHA BODY Care (A.C)
Ladies & Gents
Body Building, Weight Lifting, Fat Loss, Yoga, Aerobics, Fitness Training,
Opening Timings : 5:00am to 9:00pm
RAILWAY NEW COLONY, URVASI
9666820768,7095381396
11404 8/2 - 15/2

లీడర్
చదవండి !
చదివించండి!!

కావలెను
చికెన్ షాపులో పనిచేయుటకు అనుభవం గల చికెన్ కట్టర్స్ కావలెను.
98858 20860
11051 8/2 - 15/2

కావలెను
ఓల్డ్‌గాజువాక, న్యూ గాజువాక, కూర్మన్నపాలెం సీతమ్మధార, ద్వారకానగర్ హెచ్.బి కోలనీ, పెదగంట్యాడ శ్రీకాకుళం, ఏళేశ్వరం ఏరియాలలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ, మరియు లేడి సెక్యూరిటి కావలెను.
9000040439
9588 8/2 - 15/2

లెక్చరర్ల శిక్షణా సంస్థ
ఐఐటిజెఇఇ-అడ్వాన్స్ /మెయిన్స్ & నీట్ లెక్చరర్లకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + స్పోకెన్ ఇంగ్లీష్ + స్పోకెన్ హిందీ + స్పీడ్ మ్యాథ్స్‌లందు 75 రోజులు, 700 గంటలు ప్యాకేజీ ట్రైనింగ్ (హైదరాబాద్) బలరాం
94402 79283
98855 26890
11044 01/2-16/2

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11136 11/2 - 12/3

హోమియో
చర్మ,కీళ్ళు, గ్యాస్టిక్, షుగర్, బిపి, ఉబిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

కావలెను
ప్రముఖ ఎమ్.ఎన్.సి కంపెనీలో పార్ట్/ఫుల్ టైమ్ పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.
అర్హత : పదవ తరగతి ఆపైన
90522 40909
99595 86780
11332 8/2 - 15/2

టైలర్స్ కావలెను
నైటీస్ కుట్టుటకు అనుభవం గల టైలర్స్
మర్రిపాలెం ఏరియా, పిఎఫ్ ఆఫీస్ దగ్గరలో పనిచేయుటకు కావలెను.
89789 18337
OFFICE

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి.
AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
99850 61118
11050 7/2 - 23/2

కావలెను
I.B.L బ్యాంక్‌లో పనిచేయుటకు 10th చదివినవారు ఆఫీస్ అసిస్టెంట్, టెలీకాలర్, డ్రైవర్స్ అర్జంటుగా కావలెను.
జీతం : 8000/- + T.A.
70750 64222
11403 8/2 - 15/2

అంబానీ రాక

(మొదటిపేజీ తరువాయి)

ముగ్ధుడైనట్లు అంబానీ చెప్పారు. ఏపీలో పలు రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు అంబానీ ప్రకటించారు. ఏమీ లేకపోయినా పెద్ద పెద్ద పెట్టుబడీదారులను ఆకర్షించేలా చేస్తున్నట్లు సీఎం చాటిచెప్పారు. ఇంతటి సమర్థత ఉన్న నాయకత్వంలో విభజన హామీలు అమలుచేయకపోవడాన్ని వేలెత్తి చూపేలా చేసినట్లవుతుంది. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరించడంలేదనే వాదనలకు బలం పెరిగేలా గట్టి బాబు వ్యూహరచన చేస్తునట్లుంది. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేయాల్సింది చేస్తే అమరావతిని ప్రపంచస్థాయికి తీసుకువెళ్తానన్నట్లుగా సీఎం సవాల్ విసురుతున్నారా అనిపిస్తోంది. మూడన్నరేళ్లుగా చూపించని తొందరని చంద్రబాబు ఇప్పుడు చూపుతున్నారు. బీజేపీపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ ముందుకెళు తున్నారు. పార్లమెంట్‌లో చేసిన నిరసనకు కేంద్రం దిగివచ్చి హామీల అమలుకు డెడ్‌లైన్‌ను విధించినా టీడీపీ స్పీడ్ తగ్గించడం లేదు. స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలంటూ పట్టును బిగిస్తున్నారు. ఈ క్రమంలోనే సీఎం చంద్రబాబు కూడా స్పీడ్ పెంచుతూ తానేంటో తెలియజేస్తున్నారు.

ప్రేమను సొరుగులో దాచుకోవచ్చు..

(మొదటిపేజీ తరువాయి)

తాము గడిపిన మరుపురాని ఘట్టాలను, మరువలేని క్షణాలను పొందుపరుచుకునేందుకు ఓ బ్యాంకు లాంటి స్థలం ఎక్కడైనా ఉందంటే నమ్మలేం. కాని ఇది అక్షరాలా నిజం. ప్రేమికులు తమ జ్ఞాపకాలను నిక్షిప్తం చేసుకునేందు ఓ ఎన్జీవో సంస్థ 'లవ్ బ్యాంక్' ను నెలకొల్పింది. 1844 సంవత్సరంలో ఆంద్రెజ్ స్లాడ్‌కోవిక్ అనే ఓ పేద ప్రేమికుడికి మరీనా అనే అమ్మాయికి మధ్య ఓ ప్రేమకథ నడిచింది. అయితే రోమియో జూలియట్ కథలా కాకుండా ఇది విషాదాంతమవుతుంది. అమ్మాయి తల్లిదండ్రులు ఆమెను ఓ ధనవంతుడికి ఇచ్చి పెళ్ళి చేస్తారు. తరువాతి కాలంలో ఆ భగ్న ప్రేమికుడు తన విఫల ప్రేమానుభూతులను వర్ణిస్తూ 'మరీనా' పేరుతో ఓ పెద్ద పద్యం రాసాడు. పెద్ద అంటే ఇంతా అంతా కాదు. ఏకంగా 2900 పంక్తుల భారీ పద్యం అది. ఇంకా చెప్పాలంటే ప్రేమకథలకే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద పద్యంగా దీనికి గొప్ప పేరు వచ్చింది. బన్స్‌కాస్టియావ్నికా పట్టణంలో మరీనా నివసించిన ప్రాంతం ప్రస్తుతం 'ఎపిసెంటర్ ఆఫ్ లవ్' పేరుతో పిలవబడుతోంది. ఇక్కడ ఆంద్రెజ్ రాసిన భారీ పద్యం 'మరీనా' ను గుర్తు చేసుకుంటూ అక్కడ ప్రదర్శన నిర్వహిస్తారు. ఈ ప్రదర్శనలో 'లవ్‌బ్యాంక్' అతి పెద్ద ఆకర్షణ. ఈ ప్రదర్శనలో ప్రేమికుల మధ్య ఉండే అనురాగాన్ని కొలిచే 'లవ్వోమీటర్' కూడా ఏర్పాటు చేశారు. తాము చిన్నప్పుడు ఎలిమెంటరీ స్కూల్లో తప్పనిసరిగా చదవాల్సి ఉండే పద్యం ఇక్కడ ఉండడం పట్ల సందర్శకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని ప్రదర్శన నిర్వాహకురాలు కటరినా జవోరస్కా చెబుతోంది. ప్రేమికులు తమ ప్రేమ ప్రయాణంలోని మరపురాని శృంగార ఘట్టాలను, అనుభూతులను ఇక్కడ పొందుపరచుకోవచ్చని అంటున్నారు. ఈ గృహంలోని బేస్‌మెంట్‌ను పొడవైన సొరంగంలా చేసి, అందులో ప్రేమ లేఖలను పొంది పరచుకొనేలా లక్ష సొరుగులను ఏర్పాటు చేసినట్టు ఆమె అంటున్నారు. ప్రేమికులు ఇక్కడ సంవత్సరంలో కొన్ని సందర్భాల్లో వచ్చి తమ అనుభవాలతో కూడిన లేఖలను పొందుపరచుకోవచ్చు. ఈ ఎపిసెంటర్ ఆఫ్ లవ్ ని ప్రేమికులకు చక్కని అనుభూతి కలిగేలా తీర్చి దిద్దారని చెబుతున్నారు.

జీవీఎంసీ ఉద్యోగం కోసం.. పెళ్లామే చెల్లెలయింది!

(మొదటిపేజీ తరువాయి)

భార్య ఆదిలక్ష్మి కాంతమ్మకు కోడలు కాగా, ఆమెను కుమార్తెగా చిత్రీకరించాడు. దీనికి గాను ఓటరు కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకంలో ఆదిలక్ష్మి తల్లి పేరు మొండి కాంతమ్మగా నకిలీ నమోదు చేయించాడు. వాటిని జీవీఎంసీకి సమర్పించి ఉద్యోగం కొట్టేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నాడు. అయితే ఆ సమయంలోనే దానిపై ఫిర్యాదులు అందడంతో అధికారులు ఆ ఫైల్‌ను పక్కన పెట్టేశారు. అనంతరం కృష్ణమూర్తి నేరుగా రంగంలోకి దిగి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌లో అతడి వయసు 43 సంవత్సరాలుగా నమోదు చేయించుకున్నాడు. ఆ సమయంలోనే అప్పటి తహశీల్దార్ సుధాకర నాయుడుకు ఫిర్యాదులు అందడంతో కృష్ణమూర్తిని మందలించి క్షమాపణ పత్రం రాయించుకుని, నిజమైన వయసుతోనే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇచ్చారు. దాంతో ఆ దారి కూడా మూసుకుపోయింది. కానీ కృష్ణమూర్తి అడ్డగోలు ప్రయత్నాలు ఆగలేదు. తాజాగా అతడు మున్సిపల్ శాఖకు ఒక అర్జీ చేసుకున్నాడు. తాను వికలాంగుడినని, అందుకే ఆ ఉద్యోగం తన భార్యకు ఇవ్వాలని కోరాడు. ఈ విషయం కూడా బయటకు పొక్కింది. అయినప్పటికీ కూడా కృష్ణమూర్తికి అనుకూలంగా వివరణ ఇచ్చేలా కొందరు అధికారులు కూడా సిద్ధపడినట్టు తెలుస్తోంది. అయితే కృష్ణమూర్తి వికలాంగుడు కాదు. శారీరకంగా ధృడమైన వ్యక్తే. కానీ ఎంత మాత్రం అధికారులు అతడి నకిలీ అభ్యర్థనను మన్నించినా న్యాయంగా అర్హులైన వారికి వెళ్లాల్సిన ఉద్యోగం అనర్హుల ఖాతాలో చేరిపోతుంది. దీనిపై స.హ చట్ట కార్యకర్త త్రిమూర్తి జీవీఎంసీ కమిషనర్, మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. ఎలాగైనా ఆ ఉద్యోగం అర్హులకే దక్కేలా చూడాలని ఆయన కోరుతున్నారు.

ఇలా ఎన్నో... తప్పుడు జనన తేదీలు, ధృవపత్రాలతో జీవీఎంసీలో 'కారుణ్య' నియమాకాలు పొందుతున్నారో. అధికారులుకి కాస్త తడిపితే సంబంధం లేని వ్యక్తులకు కూడా కారుణ్య నియమాకాలు జరపడం వీరికే చెల్లుబాటవుతుంది. దీనిపై అధికారుల దృష్టి సారిస్తే జీవీఎంసీలో జరుగుతున్న అవినీతి వ్యవహారాలు బయటపడే అవకాశమున్నాయని తెలుస్తోంది.

టీడీపీ ఒక డ్రామా కంపెనీ

(మొదటిపేజీ తరువాయి)

రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారని ఆయన అన్నారు. అంబటి రాంబాబు బుధవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. 'జగన్ నిర్ణయాన్ని అనేకమంది స్వాగతించారని,కానీ టీడీపీ నేతలకు మింగుడు పడటం లేదన్నారు. ఎంపీలు తమ పదవులు తృణప్రాయంగా వదులుకుంటుంటే వారిని కించపరచడం ప్రత్యేక హోదాను అవమానించడమే అవుతుందన్నారు. బీజేపీ-టీడీపీ కలిసి ప్రత్యేక హోదాను భూస్థాపితం చేస్తుంటే రాష్ట్రాభివృద్ధి కోసం తమ ఎంపీలు రాజీనామాలకు సిద్ధపడ్డారని చెప్పారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు." ప్రధాని ప్రసంగం సమయంలో మా ఎంపీలు నిరసన తెలిపితే ...టీడీపీ ఎంపీలు మాత్రం మౌనంగా కుర్చీల్లో కూర్చున్నారు.పదవులు త్యజించడం డ్రామానా, మీరు మాత్రం మంత్రి పదవులు వదులుకోరు. డ్రామాలు మావి కావు..మీవి. పార్లమెంట్ బయట మీ ఎంపీలు డ్రామాలు, లోపల ఎంపీ గల్లా జయదేవ్ డ్రామా, అది నాటకం కాదా?. ఒక్క క్షణం కూడా పదవులు వదులుకోలేని మనస్థత్వం చంద్రబాబుది. విబజన హామీలపై కోర్టుకెళ్తామంటూ చంద్రబాబు లీకులు ఇస్తున్నారు. కేంద్రంలో ఉండి కోర్టుకెళ్తామని డ్రామలెందుకు? మీ డ్రామాలు ఆరుకోట్ల మంది ప్రజలు గమనిస్తున్నారు." అని అంబటి అన్నారు. వైసీపీ పోరాటానికి అన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు చేయి చేయి కలిపి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చ్రంద్రబాబు చౌకబారు విమర్శలు మానుకుని దమ్ముంటే టీడీపీ ఎంపీల చేత కూడా రాజీనామా చేయించాలన్నారు. హోదా సాధించేవరకూ రాజీలేని పోరాటం చేస్తాం.' అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

మాల్..గోల్‌మాల్

(మొదటిపేజీ తరువాయి)

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్‌కి జకార్తా కోర్టు భారీ జరిమానాతో పాటు మూడేళ్ళ జైలు శిక్ష కూడా విధించింది. అంతటి ఘన చరిత్ర లూలూ గ్రూప్ సొంతం.

వివరాల్లోకెళితే ...

ఇండోనేసియాలోని లూలూ గ్రూప్ అనుబంధ సంస్థ *'పిటి ఈకే ప్రీమా ఎక్స్‌పోర్ ఇండోనేషియా'* కంట్రీ డైరెక్టర్‌గా *రమాపనీకర్ రాజమోహనన్ నాయర్ (నాయర్)* బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ ఇండోనేషియా ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో పన్నులు బాకీ పడింది. పన్ను బకాయిలు చెల్లించమంటూ ఇండోనేషియా దేశ పన్నుల ప్రాధికార సంస్థ నోటీసులు జారీచేసింది. ఎలాగైనా పన్నులు ఎగ్గొట్టాలని లూలూ గ్రూప్ నిర్ణయించింది. దీంతో నాయర్ రంగంలోకి దిగి పన్నులు ఎగవేతకు గల అన్ని అవకాశాలను పరిశీలించాడు. టాక్స్ అధికారులను కొనేస్తే పన్నులు మాఫీ చేయించుకోవచ్చని భావించాడు. టాక్స్ అధికారులను కలవడానికి ఎవరైనా మధ్యవర్తి ఉంటే పని సుళువవుతుందన్న ఆలోచనతో *ఆరిఫ్ బుడి సులిస్టియో (ఆరిఫ్)* అనే వ్యక్తిని కలిసాడు.

ఇండోనేషియా అధ్యక్షుడు *జొకో విడోడ్ (జొకోవి)* కుటుంబానికి చెందిన *'పిటి రకాబు రజెతెరా'* సంస్థకు ఆపరేషనల్ డైరెక్టర్ గా ఉన్న ఆరిఫ్, అధ్యక్షుడు జుకోవి సోదరి టిటిక్ రేలావతికి భర్త. రకాబు సంస్థ ఫర్నిచర్ ఉత్పత్తులను పిటి ఈకే సంస్థ సహాయంతో అంతర్జాతీయంగా మార్కెట్ చేయడం ద్వారా ఆరిఫ్, నాయర్ల మధ్య వ్యాపార భాగస్వామ్యం కూడా ఉంది. టాక్స్ మినహాయింపు పొందడంలో ఆరిఫ్‌కు మంచి అనుభవం ఉండడంతో, ఆయన పలుకుబడిని ఉపయోగించుకోవడం ద్వారా టాక్స్ ఎగవేయాలని లూలు అనుబంధ సంస్థ భావించింది. ఈ కారణంగా నాయర్ ఆరిఫ్‌ను ఎంపిక చేసుకున్నాడు. ఇరువురు కలిసి వ్యూహం రచించారు. టాక్స్ విభాగం ఉన్నతాధికారులతో సమావేశం అవ్వాలని నిర్ణయించి, ఆ ఏర్పాటు చేసేందుకు ఓ మధ్యస్థాయి అధికారి హండంగ్ సోయకర్నో ని కలిసి డీల్ మాట్లాడుకున్నారు. లూలూ గ్రూప్ సంస్థ ఇండోనేషియా ప్రభుత్వానికి మొత్తం 75 బిలియన్ ఇండోనేషియన్ రూపాయలు (భారత్ కరెన్సీ ప్రకారం రూ.35 కోట్లకు పైగా) టాక్స్ బకాయి ఉంది. ఈ మొత్తాన్ని రద్దు చేయడం కోసం నాయర్ హండంగ్‌కు 6 బిలియన్ ఇండోనేషియన్ రూపాయలు(రూ. 2.8 కోట్లు) చెల్లించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. తొలి విడతగా 1.9 బిలియన్ ఇండోనేషియన్ రూపాయలు (సుమారు రూ. 90 లక్షలు) హండంగ్‌కు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. అయితే ఇక్కడే కథ అడ్డం తిరిగింది. ఈ భారీ మొత్తం నగదుతో నాయర్ పట్టుబడ్డాడు. ఇండోనేషియన్ కరప్షన్ ఇరాడికేషన్ కమిషన్ (కెపికె) అతణ్ణి అదుపులోకి తీసుకొని కేసు విచారణ ప్రారంభించింది. ఈ కేసు ఎంతవరకు వెళ్ళిందంటే విచారణలో భాగంగా ఇండోనేసియా అధ్యక్షుడి బావ ఆరిఫ్ 2017 మార్చి 20న స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. అధ్యక్షుడితో పాటు ఆయన కుటుంబ సభ్యుల పేర్లుకూడా కోర్టులో ప్రస్తావనకు వచ్చాయి. అధ్యక్షుడి కుటుంబ సభ్యుల నుంచి వచ్చే సూచనలు, ఆదేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోర్టు ప్రత్యేక హెచ్చరికలు జారీచేసింది. కెపికె లాయర్లు ఆరిఫ్ పాత్రపైనా తీవ్ర అభియోగాలు మోపారు. టాక్స్ అధికారి హండంగ్‌కి లంచం ఇచ్చే డీల్‌లో ఆరిఫ్ పాత్ర కీలకమైనదని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యక్తిగతంగా హాజరు కావడం అనివార్యమైంది. వాదోపవాదాల అనంతరం జకార్తా కోర్టు నాయర్‌కు మూడేళ్ళ జైలుశిక్షతో పాటు 15,082 అమెరికన్ డాలర్ల (సుమారు రూ.10 లక్షలు)జరిమానా కూడా విధించింది. ఆరిఫ్ పాత్రకు సంబంధించిన విచారణ ఇంకా కొనసాగుతోంది.

ప్రభుత్వ భూమి కబ్జా:
లూలూ సంస్థ కేరళలోని కొచ్చిలో ఓ భారీ షాపింగ్ మాల్‌ను నెలకొల్పింది. సుమారు రూ. 1600 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భారీ మాల్ కోసం లూలూ అధినేత యూసుఫ్ ఆలీ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నాడని సిపిఐ ఎం పార్టీ ఎర్నాకుళం జిల్లా కమిటి ఆరోపిస్తోంది. అచ్యుతానందన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లూలూ సంస్థకి అక్రమంగా భారీ కేటాయింపులు జరిగాయని కొచ్చి మేయర్ టోనీ చామని స్వయంగా ఆరోపించారు. అంటే లూలూ గ్రూపు ప్రభుత్వాలను రొంపిలోకి దింపడంలో దిట్ట అని అర్థమవుతోంది.

గ'లీజు' ఒప్పందం:
అదేవిధంగా కొచ్చి సమీపంలో 10.59 ఎకరాల విస్తీర్ణంలో లూలూ సంస్థ ఓ భారీ కన్వెన్షన్ సెంటర్‌ను నెలకొల్పాలని నిర్ణయించింది. తొలుత ఇది కొచ్చి పోర్టు ట్రస్ట్‌కు చెందినది. అనంతరం కొచ్చి పోర్టు ట్రస్ట్ నిర్వహించిన వేలం ప్రక్రియలో ఓ వ్యాపారవేత్త దీనిని సొంతం చేసుకున్నాడు. కాని 2010లో లూలూ గ్రూప్ రూ. 70 కోట్లు చెల్లించి, ఆ వ్యాపారవేత్త వద్ద నుంచి దీనిని 30 సంవత్సరాలకు లీజుకు తీసుకుంది. ఈ అంశంపై కూడా వివాదం నెలకొని ఉంది.

'రాంగ్' పార్కింగ్ కేసు:
కొచ్చిలోని లూలూ సంస్థకు చెందిన మాల్‌లో అనధికారికంగా పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నారని ఒక పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన ఫోరం లూలూ సంస్థ పార్కింగ్ రుసుము వసూలు చేయడం తప్పని నిర్ధారిస్తూ, ఇంతవరకు వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని ఆదేశాలు జారీచేసింది. అయితే దీనికి లూలు సంస్థ ఎలా స్పందించిందంటే .... ఫోరం బెంచిలోని ఒక జడ్జి పేరున ఉన్న కారు తమ మాల్‌కి వచ్చినప్పుడు పార్కింగ్ ఫీజు వసూలు చేశామని, అందుకు కక్షసాధింపుగా జడ్జి ఈ తీర్పును ఇచ్చారని హైకోర్టులో కేసు వేసింది. దీనిపై విచారణ కొనసాగుతోంది.

లూలూకే ఎందుకు?:
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుబట్టి మరీ భారీ ప్రాజెక్టు అప్పజెప్పిన లూలూ గ్రూప్ నేర చరిత్ర ఇదీ. రుజువైన నేర చరిత్ర ఉన్న లూలూ సంస్థకి ఈ ప్రాజెక్టు ఎందుకు ఇస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. నేర చరిత్ర కలిగిన సంస్థకి ఇక్కడ పెట్టుబడులు పట్టే అవకాశం కల్పించడం వెనుక అంతర్యం ఏమిటో అన్నది చర్చనీయాంశమైంది. ఒక పక్క టెండర్ ప్రక్రియ జరుగుతుండగా ముఖ్యమంత్రి కల్పించుకొని అడ్డగోలుగా లూలూ సంస్థకి ఈ ప్రాజెక్టును అప్పగించడం పలు విమర్శలకు దారితీస్తోంది. ఇక స్థానికంగా ఈ నిర్ణయంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి ప్రభుత్వం లూలూ కి ఇవ్వదలుచుకున్నది ప్రభుత్వ స్థలం. దీనిని ఒక ప్రయివేటు సంస్థ ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మించుకుని, లాభాలు ఆర్జించేందుకు ఇవ్వడమేమిటని ప్రశ్నిస్తున్నారు. మరో పక్క విశాఖలో అవసరానికి మించిన కన్వెన్షన్ హాల్స్ ఉన్నాయని, మళ్ళీ మరొకటి అవసరం ఎంతమాత్రం లేదని చెప్తున్నారు.

భారీ నష్టాల్లో పంజాబ్ నేషనల్ బ్యాంకు షేర్లు

ముంబయి: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రెండో అతిపెద్ద బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంకు షేర్లు బుధవారం మధ్యాహ్నం అమాంతం పడిపోయాయి. పీఎన్‌బీ ముంబయి బ్రాంచ్‌లో దాదాపు రూ.11వేల కోట్ల మేర భారీ కుంభకోణం జరిగినట్లు వార్తలు రావడంతో ఆ కంపెనీ షేర్లు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. రూ.160 షేరు విలువతో బీఎస్‌ఈలో ట్రేడింగ్ ప్రారంభించిన పీఎన్‌బీ మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 8శాతం పడిపోయింది. ప్రస్తుతం ఆ బ్యాంక్ షేరు విలువ రూ.150 వద్ద కొనసాగుతోంది. ముంబయిలోని పీఎన్‌బీ బ్రాంచీలో పలు మోసపూరితమైన, అనధికారిక లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని, కొంతమంది ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఇలా చేసినట్లు తెలుస్తోందని పీఎన్‌బీ నేటి ఎక్స్ఛేంజి ఫైలింగ్‌లో వెల్లడించింది. ఈ కుంభకోణంపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు బ్యాంకింగ్ సెక్రటరీ వెల్లడించారు. ఇప్పటి వరకు పది మంది పీఎన్‌బీ ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.

విశాఖ బీచ్‌లో ఐదుగురు గల్లంతు

(మొదటిపేజీ తరువాయి)

(మొదటిపేజీ తరువాయి)

పోయారు. వీరిలో ఇద్దరు తండ్రి కొడుకులు ఉన్నారు. తొలుత యశ్వంత్ నీళ్లలో మునిగిపోయాడు. కొడుకును రక్షించే ప్రయత్నంలో శివప్రసాద్ మరింత లోతులో చిక్కుకుని మృతి చెందాడు. మృతదేహాన్ని అక్కడి వారు బయటకు తీశారు. అలాగే నదిలో స్నానం చేస్తున్న కొందరు ఎలాగోల యశ్వంత్‌ను రక్షించగలిగారు. కొన ఊపిరితో ఉన్న అతడిని పెనాకిల్ ఆస్పత్రిలో చేర్పించారు.అయితే వీరితో పాటుగా వచ్చిన మిగిలిన అయిదుగురు కూడా సముద్రంలో గల్లంతయ్యారు. శివ ప్రసాద్ మృతదేహం లభించిన కొంత సమయం తర్వాత రమణ అనే వ్యక్తి మృత దేహం లభ్యమైంది. కేసును పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

రిసెప్షనిస్ట్ (M) కావలెను
శ్యామ్ డార్మెటరీ
2వ అంతస్తు, టైటాన్ షోరూం బిల్డింగ్ ద్వారకానగర్, వైజాగ్.
92466 15866
11338 14/2-21/2

TODAY CLASSIFIEDS

షేర్ సర్టిఫికేట్స్ పోయినవి
వై. కేశవరావు అను నేను ఇంటి నుండి జెరాక్స్ షాపుకు వెళ్తుండగా CARBORUNDUM కంపెనీకి సంబంధించిన 5600 షేర్లు (నెం. 2757215-2762814) విలువ గల బాండ్ నెం. 16823, ఫొలియో నెం. CUL 107264 తేది 1-2-2018 పోయినవి. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
9-20-32, లక్ష్మీనారాయణ నగర్, వాటర్‌ట్యాంక్ ఎదురుగా, అనకాపల్లి, విశాఖ జిల్లా.
94931 57967
9987 One day

కావలెను
పూర్ణామార్కెట్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను సిటీ లిమిట్స్‌లో కలవారికి ప్రాధాన్యం
94414 54063
98485 61212
11339 14/2-21/2

డ్రైవర్లు కావలెను
OLA & UBER
టాక్సీ నడుపుటకు బ్యాడ్జి కలిగి అనుభవం గల డ్రైవర్లు వెంటనే కావలెను
జీతం : రూ. 12,000/-
99662 25019
11056 14/2-21/2

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
గురువారం 15-2-2018

ట్యూషన్ ఫీజు చెల్లింపునకు గడువు పెంపు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో పీజీ రెండో సంవత్సరం విద్యార్థులు రూ. 200 అపరాధ రుసుముతో ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు ఈనెల 15వ తేదీ వరకు ప్రత్యేక అనుమతి ఇస్తున్నట్టు రీజనల్ కో ఆర్డినేటర్ రవికుమార్ తెలిపారు. గత ఏడాది నవంబర్‌లోనే ఫీజు చెల్లింపు గడువు ముగిసిపోయిందని, ప్రథమ సంవత్సరం పరీక్షలు రాసిన తరువాత రెండో సంవత్సరం ఫీజు చెల్లించాలనే ఉద్దేశంతో చాలా మంది విద్యార్థులు ఉండిపోయారని పేర్కొన్నారు.


కలెక్టర్‌ను కలిసేందుకు భాదితులతో వెళ్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

శ్రీరాం ప్రాపర్టీస్ భాదితుల్ని ఆదుకోవాలి

ప్రత్యేకఅధికారిని నియమించాలి - ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: శ్రీరాంప్రోపర్టీస్ సంస్థకు ఫ్లాట్లకోసం డబ్బుకట్టి మోసపోయిన భాదితుల సమస్యలు పరిష్కరించడానికి ఒక ప్రత్యేక ఐఏఎస్ అధికారిని నియమించాలని ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుదవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ను 20మంది భాదితులు కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ముందుగా ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు ను కలిసి సమస్యను వివరించారు. అనంతరం ఎంఎల్ఏ తోకలిసి కలక్టరేట్‌కు వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంభీకులనుంచి రూ.250 కోట్లు తీసుకుని ఇప్పుడు మొండిచెయ్యి చూపిస్తే ప్రభుత్వం తరుపున తీసుకోవల్సిన చర్యలు తీసుకుని భాదితులకు న్యాయం చేస్తామన్నారు. ఈవిషయాన్ని ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకువెళతానన్నారు. సమస్య పరిష్కార మయ్యేవరకూ భాదితులకు అండగా వుంటానని హామీ ఇచ్చారు. భాదితుల సంఘం అధ్యక్షుడు బి. రమేష్‌బాబు మాట్లాడుతూ 2018 డిసెంబరు నాటికి అందరికీ ఫ్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్క్రో వంటి జాయింట్ అకౌంట్ ప్రారంభించి ఎల్లప్పుడూ ఫండ్స్ నిల్వ వుంచాలన్నారు. 2014లో ఫ్లాట్లు ఇస్తామని ఇప్పటివరకూ ఇవ్వకపోవడంతో కస్టమర్లకు జరిగిన నష్టాన్ని శ్రీరాంప్రోపర్టీస్ వారే భరించాలన్నారు. భ్యాంకు వడ్డీ, నెలసరివాయిదాలు కూడా సంస్థే చెల్లించాలన్నారు. భాదితుల్లో చాలామంది అద్దె ఇళ్ళల్లో వుంటున్నారని, ఫుల్ అండ్ ఫైనల్ పేమెంట్ చేసిన వారందరికీ శ్రీరం ప్రోపర్టీస్ చే నిర్మంచబడిన వేరేచోట వున్న ఫ్లాట్లు ఇస్తే నెలనెల అద్దెభారం తగ్గుతుందన్నారు.

వినతి పత్రం తీసుకున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పందిస్తూ శుక్రవారం సంస్థ సిఈవో, ఎండీ లతో సమావేశం ఏర్పాటుచేసి సమస్యపరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భాదితుల సంఘం జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర వర్మ, ట్రెజరర్ వెంకటరమణమూర్తి, సెక్రటరీ విజయశేఖర్, వైస్‌ప్రెసిడెంట్ జగదీష్, సత్యన్నారాయణమూర్తి, పీఆర్‌పి రాజు, ప్రభావతి, మురళి, పివి. సాయి, కెసిబి రావు, ఆనందరావు, సుభద్ర, ప్రభావతి తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో వున్నారు.

బధిరులతో వాలంటేన్స్ డే వేడుకలు

కీస్ హోటల్‌లో విభిన్నంగా ప్రేమికుల దినోత్సవం


మ్యాజిక్ షోలో పాల్గొన్న బధిర యువకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరంలోని సరస్వతి పార్కు కూడలి దరి కీస్ హోటల్‌లో విభిన్నంగా ప్రేమికుల దినోత్సవాన్ని జరిపారు. వాలంటేన్స్ డే పురస్కరించుకొని బుధవారం శాంతి ఆశ్రమంకి చెందిన చిన్నారులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కీస్ హోటల్ విశాఖపట్నం యూనిట్ జనరల్ మేనేజర్ పవన్ కార్తీక్ మీడియాతో మాట్లాడుతూ లవ్ విత్ డిఫరెన్స్ అనే కాన్సెప్ట్‌తో ప్రేమికుల దినోత్సవాన్ని తమ హోటల్‌లో నిర్వహించడం జరిగిందన్నారు. శాంతి ఆశ్రమంకి చెందిన బధిర విద్యార్థులకు స్టార్ హోటల్ అనుభూతిని కలిగించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మ్యాజిక్ షో, ఫ్యాషన్ షో, ఆటలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా చిన్నారులందరికీ భోజనం పెట్టి, బహుమతులు అందజేస్తామన్నారు. చెవిటి, మూగ చిన్నారులకు ఆనందం కలిగించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోటల్ ప్రతినిధులు ప్రవీణ్, లోకనాథం, సిబ్బంది పాల్గొన్నారు.

19 నుంచి డీఆర్‌ఎం కప్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: డీఆర్ ఎం కప్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ ఈ నెల 19, 20 తేదీల్లో అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో జరగనుందని రైల్వే డీఆర్‌ఎం ముకుల్ శరణ్ మాథూర్ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి, వివరాలను వెల్లడించారు. అండర్ 12 నుంచి 18 వరకు నాలుగు కేటగిరిల్లో బాల, బాలికలకు పలు అథ్లెటిక్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. అండర్-12 విభాగంలో బాల, బాలికలకు 60, 100, 200 మీటర్ల పరుగుతో పాటు లాంగ్ జంప్, వంద మీటర్ల రిలే పరుగును నిర్వహించనున్నట్లు చెప్పారు. అండర్ 14, 16, 18 కేటగిరీల్లో 100, 200 పరుగును లాంగ్‌జంప్, షాట్‌పుట్ పోటీలను, అండర్ 14 విభాగంలో 600 మీటర్ల పరుగు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్టుకోస్టు రైల్వే వాల్తేర్ క్రీడాధికారి సాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ప్రకటించాలి

- విజయవాడకు కేటాయిస్తే తీవ్రపరిణామాలు తప్పవు
- సీఎం చంద్రబాబు వైఖరి తెలియజేయాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కె.కె.లైన్‌తో కూడిన విశాఖ కేంద్రంగా రైల్వేజోన్‌ను వెంటనే ప్రకటించాలని వామ పక్ష నాయకులు డిమాండ్ చేశారు. విజయ వాడ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటుకు బీజేపీ-టీడీపీ ప్రయత్నాలు చేస్తున్నాయనే వార్తలను ఖండిస్తూ సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో బుధవారం జీవీయంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేయాల్సిన రైల్వేజోన్‌ను విజయవాడకు తరలిస్తే తీవ్రపరిణామాలు తప్పవని హెచ్చరించారు. తక్షణమే ఇటువంటి ఆలోచనలు విరమించుకోవాలని టీడీపీ, బీజేపీ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గతంలో కూడా విజయవాడ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటుకు టీడీపీ ఎంపీలు డిమాండ్ చేశారని, బీజేపీ, టీడీపీ కుమ్మక్కై విజయ వాడ కేంద్రంగా రైల్వేజోన్‌ను ఏర్పాటు చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తు న్నాయని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారని, అసెంబ్లీలో తీర్మానం కూడా చేసారన్నారు. అయితే వీటన్నింటిని తొక్కిపెట్టి విజయవాడ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేయడమంటే ఉత్తరాంధ్ర ప్రజలను వంచన చేయడమేనని అన్నారు. అంతేగాక రాష్ట్రంలో ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రైల్వేజోన్ అసలు రాకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రాజధాని, రైల్వేజోన్, హైకోర్టు, తదితర ప్రధానమైనవన్నీ ఒకేచోట ఏర్పాటుచేయడమంటే రాష్ట్ర విభజన ఉద్యమాలకు మరోసారి తెరలేపడమే అవుతుందన్నారు. బీజేపీ, టీడీపీలు కుట్రలు ఆపి, గత ఎన్నికల్లో విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలన్నారు. కె.కె.లైన్‌తో కూడిన విశాఖ కేంద్రంగా రైల్వేజోన్‌ను వెంటనే ప్రకటించాలన్నారు. దశాబ్దాల కాలంగా విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుచేయాలని ఉత్తరాంధ్ర ప్రజలు పోరాటం చేస్తున్నారన్నారు. రైల్వేజోన్ ఏర్పా టుకు కావాల్సిన అన్ని అర్హతలు విశాఖలో ఉన్నాయన్నారు. విశాఖ డివిజన్ దేశంలోనే అత్యధికంగా ఆదాయం పొందుతున్నదని, జోన్ ఏర్పాటుకు అవసరమైన స్థలం ఉందని అన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటుచేస్తే ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఈ నెల 24వ తేదీ లోగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ రైల్వేజోన్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు నగరంలో జరగనున్న భాగస్వామ్య సదస్సును అడ్డుకోవటానికి సైతం వెనుకాడ బోమని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు, జిల్లా కార్యదర్శి లోకనాథం, సీపీఐ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.మార్కండేయులు, సీపీఎం నగర కార్యవర్గ సభ్యులు ఆర్.కె. ఎస్.వి.కుమార్, బి.జగన్, నగర కమిటీ సభ్యులు పి.మణి, వి.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



జీవీఎంసీ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ,సీపీఎం నాయకులు

వైసీపీ ఎంపీల రాజీనామా బూటకపు ప్రకటన

పవన్ కళ్యాణ్ కోరిన లెక్కలన్నీ ఇస్తాం

రాష్ట్ర ప్రయోజాలకోసం సమిష్టిగా పోరాడాలి

మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖసిటీ,న్యూస్‌లీడర్:అసమర్థ ప్రతిపక్ష నేత జగన్మోహనరెడ్డి చేసిన వైసీపీ ఎంపీల రాజీనామా ప్రకటన బూటకమని, ప్రజలెవ్వరూ నమ్మరని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుదవారం సర్క్యూట్ హౌస్‌లో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 ఫిబ్రవరి 16తేదీన, జూన్ లోను, 2017లోనూ ఇలా గతంలో మూడుసార్లు ఎంపీల రాజీనామా ప్రకటన చేసి మాట నిలుపు కోలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో జనాదరణ లేకపోవడంతో ప్రజల దృష్టి మరల్చడానికి ఇలాంటి ఏదోఒక బూటకపు ప్రకటన చేస్తున్నాడని జగన్ ని ఎద్దేవాచేశారు. బడ్జెట్ ప్రకటన చేసి 14రోజులు కావస్తున్నా బీజేపీనిగాని, నరేంద్రమోడిని గాని ఒక్కమాటకూడా అనకపోవడంలోవున్న అంతర్య మేమిటని ప్రశ్నించారు. ఏప్రిల్ 6తేదీతో పార్లమెంటు సమావేశాలు ముగిసిపోయాక స్పీకర్ ఆమోదం తెలపడానికి సమయం పడుతోందని, ఈలోగా ఎన్నికల నోటీస్ విడుదల అవుతోందని ఇలాంటి తెలివితేటలతో ఏప్రిల్ 16తేదీన ఎంపీలు రాజీనామా చేస్తారని ప్రజల్ని మోసం చెయ్యొద్దన్నారు. రాజీనామాలు ఫిబ్రవరి16 కాకుండా 1వతేదీ అయితే బాగుండునని ఏపీ ప్రజల్ని ఫూల్స్ ని చెయ్యొద్దన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం బీజేపీ నాయకులతో సహా అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్రం లో కేంద్రప్ర భుత్వం ఏర్పాటుచేస్తు విద్యాసంస్థలకు రూ.4500 కోట్లు ఇమ్మని కోరగా కేవలం రూ.218 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. వైసీపీ మునిగిపోతున్న నావ అని వచ్చే ఎన్నికల తర్వాత వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కేలా లేదన్నారు. సిఎం అయిపోతాననే భ్రమలోనుంచి బయటకు రావాలని జగన్‌కు సూచిం చారు. ఈమీడియా సమావేశంలో యలమం చిలి ఎంఎల్ఏ పంచకర్ల. రమేష్‌బాబు పాల్గొన్నారు.

21 నుంచి మార్చి 3 వరకు ఆన్‌లైన్‌లో 'టెట్' పరీక్ష..

ఈ నెల 21 నుంచి మార్చి 3 వరకు ఆన్‌లైన్‌లో టెట్ పరీక్ష జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన విద్యాశాఖాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా టెట్ పరీక్షా కేంద్రాల కేటాయింపుల్లో పొరపాట్లపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేగాక ఇష్టారాజ్యంగా పరీక్షా కేంద్రాల కేటాయింపుపై సంబంధిత అధికారులపై మండిపడ్డారు. అలాగే టెట్ నిర్వహణలో సమస్యలు- ఫిర్యాదులపై రేపు విజయవాడలో సమీక్ష జరుగుతుందని మంత్రి తెలిపారు.

భారతీయ సంస్కృతిని కాపాడుకుందాం

ప్రేమికుల దినోత్సవం వ్యతిరేకిద్దాం

శివాజీపార్కు ఎదురుగా నల్లజెండాలతో నిరసన

జన జాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రేమికుల రోజును బహిష్కరించి, భారతీయ సంస్కృతిని కాపాడుకుందామని జన జాగరణ సమితి రాష్ట్ర ఆర్గనై జింగ్ కార్యదర్శి కె.వాసు అన్నారు. ప్రేమికుల దినోత్సవాన్ని వ్యతిరేకిస్తూ జనజాగరణ సమితి ఆధ్వర్యంలో బుధవారం శివాజీపార్కు గేటు ఎదుట ప్రేమికుల చిహ్నాలను



నిరసన తెలుపుతున్న జనజాగరణ సమితి సభ్యులు

దహనం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ప్రేమికుల రోజును నిషేధించి భారత సంస్కృతిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజున తాత్కాలికంగా క్లబ్‌ల్లో, పార్కుల్లో ప్రేమ అంటూ విచ్చలవిడిగా శృంగార కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. దీనివల్ల సనాతన భారతీయ సంస్కృతి దెబ్బతింటుందన్నారు. భారతీయ సంస్కృతిని మంటగలిపే ప్రేమికుల దినోత్సవాన్ని అందరూ బహిష్కరించా లన్నారు. పాశ్చాత్య సంస్కృతి మోజులో యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రేమికుల రోజు పేరుతో యువత సమాజానికి ఏం సందేశమిస్తున్నారని ప్రశ్నించారు. పవిత్రమైన ప్రేమను అపహాస్యం చేయవద్దని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు టి.దుర్గాప్రసాద్, సంజీవరెడ్డి, అనుదీప్, దామోదరగుప్త, తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రంగా సాగరతీరం

బీచ్‌కి పోటెత్తిన భక్తులు - పుణ్యస్నానాలు ఆచరణం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విశాఖ సాగర తీరం సంద్రంగా మారింది. భక్తజన కోటితో కిట కిలాడింది. మహాశివరాత్రి సందర్భంగా జాగారం చేసిన భక్తు లంతా సముద్రంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు బుధవారం తెల్లవారుజాము నుంచే బీచ్‌కి విచ్చేశారు. మహాశివరాత్రి సంద ర్భంగా మంగళశారం అంతా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసిన భక్తులు రాత్రి జాగా రం చేశారు. అనంతరం బుధవారం తెల్లవారుజామునుంచే నగరంలోని పలు బీచ్‌లలో పుణ్యస్నా నాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌కే బీచ్, అప్పికొండ బీచ్, యారాడ, రుషికొండ, భీమిలి, ముత్యాలమ్మ, సాగర్‌నగర్ తదితర ప్రాంతాలలోని సముద్ర తీరాలు భక్తులతో కిటకిట లాడాయి. సముద్రతీరాలన్నీ భక్తులతో జనసం ద్రంగా మారాయి. భక్తులను బీచ్‌లకు చేరవేసేం దుకు ఆర్టీసీ జిల్లా నలుమూలల నుంచి ప్రత్యేక బస్సులు నడిపింది. అర్ధరాత్రి నుంచే బస్సులు నడిపారు. దీంతో భక్తులంతా పుణ్యస్నానాలు ఆచరించేందుకు తెల్లవారు జామునుంచే సముద్రతీరాలకు చేరుకున్నారు. దీంతో బీచ్ పరిసర ప్రాంతాలన్నీ కోలాహలంగా కనిపించాయి.





పోలీసుల ఆంక్షలు.. ఇబ్బందులు పడ్డ భక్తులు..



సాగరతీరానికి పుణ్య స్నానాలు ఆచరించేందుకు విచ్చేసిన భక్తులకు పోలీసుల ఆంక్షలతో తిప్పలు తప్ప లేదు. అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం 9 గంటల వరకు బీచ్‌రోడ్డు లోకి ఎటువంటి వాహనాలను అనుమతించకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గుర య్యారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు తెల్లవారు జా మునుంచే భక్తులు ఆర్.కె.బీచ్‌కి విచ్చేశారు. అయితే ఇటు సిరిపురం వద్ద, అటు పార్క్ హెూటల్ వద్ద, కోస్టల్ బ్యాటరీ వద్ద వాహనాలు నిలిపివేయడంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. ట్రాఫిక్‌కి అంతరాయం కలుగుతుందనే నెపంతో పోలీసులు వాహనాలకు బీచ్‌రోడ్డులోకి అనుమతిం చలేదు. వాహనాలను చాలా దూరంగా పెట్టి బీచ్‌లో స్నానమా చరిం చేందుకు భక్తులు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో భక్తులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఎట్టకేలకు ఉదయం 9 గంటల నుంచి పోలీసులు వాహనాలను బీచ్‌రోడ్డు వరకు అనుమంతిచడంతో ఊపిరిపీల్చుకున్నారు.

ఆర్టీసీకి హెచ్‌పీసిఎల్ వితరణ



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ఆర్టీసీ ద్వారకా బస్‌స్టేషన్ మౌలికసదుపాయాల కోసం హెచ్‌పీసిఎల్ 38లక్షల ఆర్థిక సహాయందించారని ఆర్టీసీ రీజనల్‌మేనేజర్ సుదీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛభారత్ అభియాన్ లో బాగంగా ఈనిదులు అందిచారన్నారు. హెచ్‌పీసిఎల్ తరుపున సంస్థ జనరల్‌మేనేజర్ ఎస్.రాజారావు బుదవారం ఈసహాయాన్ని ప్రకటించారని తెలిపారు. ఈనిధులతో ద్వారకా బస్‌స్టేషన్ మరుగుదొడ్లుఆదునీకరణ, త్రాగునీరు, డ్రైనేజ్ వంటి సదుపాయాలకు ఖర్చు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు జి.సత్యన్నారాయణ, డి.సత్యన్నారాయణ రాజు, హెచ్‌పీసిఎల్ అధికారులు కె.అప్పారావు, శర్మ, నరశింహరావు, సీతారాంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి హానికరం

రాజకీయపార్టీలు సిద్ధాంతాలు, విలువలకు తిలోదకాలిచ్చి ధనబలం, కండబలానికి పెద్ద పీట వేయటంతోనే ఈ దుస్థితి వచ్చింది. జాతీయోద్యమ కాలంనాటి ఆదర్శాలు ఆవిరై మతం, కులం, వర్గానికి పెద్దపీట వేస్తున్న పార్టీలు గెలుపు గుర్రాలకు పెద్దపీట వేస్తున్నాయి. ఈ క్రమంలో పార్టీ అభ్యర్థుల గుణగణాలకు స్థానం లేకుండాపోయింది. పార్లమెంటు, అసెంబ్లీల్లో ఆసీనులైన ప్రజాప్రతినిధుల రూపురేఖలే ప్రజాస్వామ్య పరిణతికి ముఖచిత్రంగా రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. జనజీవితంలో బయట చేతులు కలుపటానికే సంకోచించే, సిగ్గుపడే వ్యక్తులతో రాజకీయనేతలు భుజంభుజం రాసుకుని తిరుగుతూ నేరగాళ్లతో అంటకాగటం ప్రజాస్వామ్యానికే హానికరం. నేర నిరూపణ జరిగి ఎన్నికలకు అనర్హులుగా ప్రకటింపబడిన వ్యక్తులు పార్టీలను నడిపిస్తూ, ఎన్నికల్లో పాల్గొనే వ్యక్తుల ఎంపిక ప్రక్రియను చేపట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పు పట్టిం ది. నిబంధనల ప్రకారం దోషిగా తేలిన వ్యక్తి ఎన్నికల్లో పాల్గొనకూడదు. అయితే, అదే వ్యక్తి పార్టీ పదవిలో ఉంటూ తన ప్రతినిధులను పోటీకి దింపుతాడు. అంటే వ్యక్తిగా తాను చేయకూడని పనిని సమిష్టిగాతన ప్రతినిధులతో చేయించగలడు. ఇది పవిత్రమైన ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అంశంఅని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. కనీసం అనర్హతగా ప్రకటించిన కాలం వరకు అయినా రాజకీయాలకు, పార్టీలకు దూరంగా ఉండాలని సూచించింది. నేరమయ రాజకీయాల పట్ల సుప్రీం కోర్టు స్పందన ఇదే మొదటిసారి కాదు. దశాబ్దకాలంగా నేరమయ రాజకీయాల ప్రక్షాళనా బాధ్యతను న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్ భుజాన వేసుకున్నాయి. సందర్భానుసారంగా నేరస్థ రాజకీయాల పట్ల తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తూ, రాజకీయ ప్రక్షాళనకు నడుంకట్టాయి. చట్టసభల్లో ప్రవేశించిన వారిపై నమోదైన కేసుల విచారణలో జాప్యాన్ని అత్యున్నత న్యాయస్థానం గతంలో తీవ్రంగా తప్పుపట్టింది. ఈ కేసుల సత్వర విచారణకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించి చాలా కాలమేమీ కాలేదు. ఇప్పుడు తాజా వ్యాఖ్య ద్వారా నేరమయ రాజకీయాల ప్రక్షాళన అవసరాన్ని మరోసారి గుర్తుచేసింది. స్వరాజ్యాన్ని సురాజ్యంగా మలుచుకునే క్రమంలో ఎంతమేరకు పురోగతి సాధించామో కానీ, నేరమయ రాజకీయాల్లో మాత్రం చాలానే పురోగతి ఉన్నది. ఆర్థిక పురోగతి, పారిశ్రామికీకరణ, అక్షరాస్యత, పేదరిక నిర్మూలన, ప్రజారోగ్యం, జీవన ప్రమాణాల పెరుగుదలలో మనం ఆశించిన దానికి ఆమడ దూరంలో ఉన్నాం. కానీ రాజకీయాల్లో మాత్రం నానాటికీ నేరస్తుల సంఖ్య పెరుగుతున్నది. సమాజాన్ని నేరాల నుంచి విముక్తి కలిగించాల్సిన రాజకీయ వ్యవస్థ తానే నేరమయం అయిపోయింది. ఇలాంటి నేపథ్యంలోంచే భారతీయ ఎన్నికల వ్యవస్థను, రాజకీయపార్టీల అభ్యర్థుల తీరుతెన్నులు, గుణగణాలపై అసోసియేషన్ ఫర్ డెమాక్రటిక్ రైట్స్ (ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్‌ఈడబ్ల్యూ) అధ్యయనం చేశాయి. పదేండ్ల కాలాన్ని ప్రామాణికంగా చేసుకుని పరిశోధన చేసిన ఈ స్వచ్ఛంద, పౌరసంస్థలు చట్టసభల్లో తిష్టవేసిన ప్రజాప్రతినిధుల నేర చరిత్రను విప్పిచెప్పాయి. మన రాజకీయ పార్టీల డొల్లతనాన్ని బయటపెట్టాయి. **2004**లో దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన **62,8 47**మందిలో **11,063** మంది తమపై క్రిమినల్ కేసులున్నాయని ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించుకున్నారు. ఇదేకాలంలో గెలిచిన వారిలో కూడా **8,790**మందిపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో **5,253** మందిపై తీవ్రమైన కిడ్నాప్, హత్య, దోపిడీ లాంటి నేరారోపణలున్నాయి. తీవ్రమైన నేరాలం టే ఐదేండ్లకంటే ఎక్కువ శిక్షపడటానికి అవకాశం ఉన్న కేసులు అని అర్థం. ఇక **543**మంది లోక్‌సభ సభ్యుల్లో **162**మందిపై క్రిమినల్ కేసులుండగా అందులో **7 6**మందిపై తీవ్రమైన నేరారోపణలున్నాయి. **40** మంది రాజ్యసభ సభ్యులపై నేరాభియోగాలుండగా, **16**మందిపై తీవ్రమైన నేరారోపణలున్నాయి. దేశవ్యాప్తంగా **4032**మంది ఎమ్మెల్యేల్లో **1258**మందిపై నేరారోపణలుండగా, **15** శాతం మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయి. ఈ ఎంపీ, ఎమ్మెల్యేల్లో కాంగ్రెస్ వారు ఎనిమిది శాతం ఉంటే, బీజేపీ వారు **13**శాతం ఉన్నారు! రాజకీయపార్టీలు సిద్ధాంతాలు, విలు వలకు తిలోదకాలిచ్చి ధనబలం, కండబలానికి పెద్ద పీట వేయటంతోనే ఈ దుస్థితి వచ్చింది. జాతీయోద్యమ కాలంనాటి ఆదర్శాలు ఆవిరై మతం, కులం, వర్గానికి పెద్దపీట వేస్తున్న పార్టీలు గెలుపు గుర్రాలకు పెద్దపీట వేస్తున్నాయి. ఈ క్రమంలో పార్టీ అభ్యర్థుల గుణగణాలకు స్థానం లేకుండా పోయింది. పార్లమెంటు, అసెంబ్లీల్లో ఆసీనులైన ప్రజాప్రతినిధుల రూపురేఖలే ప్రజాస్వామ్య పరిణతికి ముఖచిత్రంగా రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. జనజీవితంలో బయట చేతులు కలుపటానికే సంకోచించే, సిగ్గుపడే వ్యక్తులతో రాజకీయనేతలు భుజంభుజం రాసుకుని తిరుగుతూ నేరగాళ్లతో అంటకాగటం ప్రజాస్వామ్యానికే హానికరం. ఇప్పటికైనా పార్టీలు అధికారం కోసం అడ్డదారుల తొక్కే సంస్కృతికి తిలోదకాలివ్వాలి.

పంపకాలు ఏ ప్రాతిపదికన?

ఈ నెల 15న, ఢిల్లీలో కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల,కృష్ణానది నిర్వహణ బోర్డు, గోదావరి నది నిర్వహణ బోర్డు చైర్మన్ల సమావేశం జరుగనున్నది. ఇందులో ప్రాజెక్టులపై బోర్డుల అధికార పరిధి అంశం ప్రధానంగా చర్చకు రావచ్చు. ట్రిబ్యునల్ కేటాయిం పులు లేకుండా బోర్డుల అధికార పరిధిలోకి తేవడానికి ప్రాజెక్టులను నోటిఫై చేయడానికి ఒకవేళ పూనుకుంటే, అది రాష్ట్రాల హక్కులను హరించడమే అవుతుంది. కేంద్రం వెంటనే తెలంగాణ రాష్ట్రం నదీ జలవివాదాల చట్టం 1956, సెక్షన్-3 కింద ఇచ్చిన ఫిర్యాదును ట్రిబ్యునల్‌కు నివేదించాలి.

తెలంగాణ, ఏపీ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న ప్రాజెక్టులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో ఉన్నాయి. గోదావరి నదిపై ఉమ్మడి ప్రాజెక్టులు, నీటి లభ్యత వివాదాలేవీ లేనందున గోదావరి బోర్డుకు ప్రాజెక్టుల జూరిస్ డిక్షన్ అవసరం లేదు. కృష్ణానదిపై ఉమ్మడి ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలపై ఈ నాలుగేండ్లలో ఏవో చిన్న అవగాహన లోపాలు తప్ప బోర్డు ఆదేశాలను రెండు ప్రాజెక్టుల అధికారులు సాఫీగానే అమలు చేశారు.

రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉండి రెండు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీ అధీనంలో ఉంటే, నాగార్జునసాగర్ నిర్వహణ తెలంగాణ అధీనంలో ఉన్నది. కానీ ఈ ప్రాజెక్టుల నీటి విడుదల కృష్ణా బోర్డు ఆదేశానుసారంగా జరుగుతుంది. కృష్ణా బోర్డు, ఇరు రాష్ట్రాలు నివేదించిన ఇండెంట్ల ఆధారంగా నీటి పంపకాలను చేసి ఇరు రాష్ట్రాలకు ఆదేశాలిస్తున్నది. వాటిని ప్రాజెక్టు అధికారులు పాటిస్తారు. 2015 జూన్‌లో కేంద్ర ప్రభుత్వ సమ క్షంలో ఇరు రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందం ప్రాతిపదికగా ఇరు రాష్ట్రా లు ఇండెంట్లు పెడుతున్నాయి, తదనుగుణంగా బోర్డు నీటి విడుదల ఆదేశాలు ఇస్తున్నది.

కృష్ణా జలాలపై బచావత్ ట్రిబ్యునల్ (1976) ఉత్తర్వులు అమలులో ఉన్నాయి. ఆ ట్రిబ్యునల్ ప్రాజెక్టులవారీ కేటాయింపులు చేయలేదు. కేం ద్రం, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం బ్రిజేశ్ ట్రిబ్యునల్‌ను పొడిగించి, ప్రాజెక్టులవారీ కేటాయింపు అంశాన్ని నివేదించింది. (ట్రిబ్యునల్‌కు సూచించిన అంశాలు సంకుచిత పరిధిని కలిగి ఉన్నాయని, నీటి పంపకాలపై తమ ఫిర్యాదును అంతర్రాష్ట్ర నది జలవివాదాల చట్టం సెక్షన్-3 ప్రకారం, ట్రిబ్యునల్‌కు సూచించాలని తెలంగాణచేసిన ఫిర్యాదు మూడున్నరేండ్లుగా కేంద్రం వద్ద పెండింగులోఉన్నది) బ్రిజేశ్ ట్రిబ్యునల్ వద్ద విచారణలు కొనసాగుతున్నాయి. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు లేనప్పుడు, కృష్ణా బోర్డు వాటిని తన పరిధిలోకి తీసుకున్నా ఏ ప్రాతిపది కన పంపకాలు చేస్తుంది.

స్వతహాగా బోర్డు అధికారులకు ప్రాజెక్టులన్నీ తమ ప్రత్యక్ష అధికారంలో ఉండాలన్న అభిప్రాయం ఉంటుంది. అయితే రాజకీయ, చారిత్రక కారణాల వల్ల, బోర్డులు ప్రాజెక్టులను తమ పూర్తి అధికార పరిధిలోకి తీసుకోవడం వల్ల ప్రయోజనాలేమీ ఉండకపోగా, మరింత సంక్లిష్టమ య్యే అవకాశం ఉన్నది. ఈ రెండు బోర్డులూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014 ద్వారా ఏర్పడ్డాయి. ఆ చట్టం ప్రకారం బోర్డులు చేయవలసిన విధుల్లో ప్రాజెక్టుల నుంచి రెండు రాష్ట్రాలకు నీటి సరఫరా నియం త్రణ ప్రధానమైంది. అయితే, ఆ సరఫరా ట్రిబ్యునళ్ల కేటాయింపులకు అనుగుణంగా, గతంలో ఆంధ్రప్రదేశ్ అంతర్రాష్ట్ర ఒప్పందాల ద్వారా ఏవైనా ఏర్పాట్లు ఉంటే వాటికి అనుగుణంగా జరుగాలి. అంతే తప్పా బోర్డులకు స్వయంగా నీటి కేటాయింపులు జరిపి సరఫరా చేసే అధికా రం లేదు. ప్రాజెక్టుల వారీ కేటాయింపులు ట్రిబ్యునళ్లు ఇంతవరకు చేయ లేదు.




కాబట్టి బోర్డులు అధికార పరిధిలోకి ప్రాజెక్టులను తీసుకు న్నా పంపకాలు చేయలేదు.

బచావత్ ట్రిబ్యునల్ గంపగుత్తగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిం చిన 811 టీఎంసీల నీటిని, మిగులు జలాలనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జీవోల ద్వారా పునఃకేటాయింపులు చేసింది. ఆ కేటాయింపులు తెలంగాణ రాష్ట్రానికి ఆమోదయోగ్యం కావు. అయినప్పటికీ, తాత్కాలికంగా జూన్ ఆ కేటాయింపులను 512:299 నిష్పత్తిలో పంచడానికి అంగీకరిం చింది (తగు కేటాయింపుల కోసం బ్రిజేశ్ ట్రిబ్యునల్ వద్ద వాదిస్తున్నది). రాష్ట్రాలు ఆ నీటిని తమకు అవసరమైన చోట వాడుకోవచ్చు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా, అంతర్రాష్ట్ర ఒప్పందం ద్వారా చెన్నై నగరానికి మంచినీటి సరఫరాకు 15 టీఎంసీలు తప్ప ఏ విధమైన సాధికారత లేకున్నా ఎస్‌ఆర్‌బీసీ, తెలుగు గంగ ప్రాజెక్టులకు ఏపీ వాటా లోంచి నీటిని తరలించడాన్ని తెలంగాణ అభ్యంతరం చెప్పలేదు. అట్లాగే హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్టు ద్వారా తరలించడాన్ని ఆక్షేపించలేదు. అయి నప్పటికీ ఏపీ కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల జూరిస్ డిక్షన్ ఇవ్వాలని బలంగా కోరుతున్నది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం ఏపీ వైఖరికి కారణ మే మంటే, నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టుకు, ఎస్‌ఆర్‌బీసీ, కేసీ కెనాల్, తెలుగు గంగ, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ఆయకట్టు కంటే ప్రాధాన్యం ఇవ్వాలంటే, ప్రత్యక్షంగా రాజకీయంగా సమస్యలు రావచ్చు కాబట్టి, పరోక్షంగా కేఆర్‌ఎంబీ ద్వారా సాధించు కోవడం ఏపీ ఉద్దేశం కావచ్చు.

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం బోర్డుల విధుల్లో కొత్త ప్రాజెక్టుల సాంకేతిక పరిశీలన కూడా ఉంది. రాష్ట్ర విభజన నాటికే, ఆంధ్ర ప్రాంత ప్రాజె క్టులను దాదాపుగా అన్నింటిని కట్టుకున్నారు. మిగిలినవి పూర్తయ్యే దశలో ఉన్నాయి. వాటిలో అధిక శాతం అనుమతులు లేనివి. తెలంగాణ రాష్ట్రం ప్రాజెక్టులు దాదాపుగా అన్నీ ఇంకా నిర్మాణంలో ఉన్నాయి. విభ జన చట్టం ఆరు ప్రాజెక్టులను మాత్రమే కట్టబడుతున్న ప్రాజెక్టులుగా పేర్కొన్నది. వాటిలో రెండు మాత్రమే తెలంగాణకు చెందినవి.

పార్లమెంట్‌లో విభజన చట్టం చర్చకు వచ్చినపుడు నదీ జలాల విషయమై తెలంగాణకు అవసరమైన సవరణలేవీ పరిగణించే అవకాశమే లేకుండింది. తెలంగాణవాదులు (వ్యాసకర్తతో సహా) ఢిల్లీకి వెళ్లి నిస్సు హతో తిరిగివచ్చారు. నిజానికి, కృష్ణానది నిర్వహణ బోర్డు పేరు ఒక తగని పేరు (మిస్నోమర్). ఎందుకంటే కృష్ణానది బేసిన్ అంతా దాని పరిధిలోకి రాదు. కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న కృష్ణా బేసిన్ పరీ వాహక ప్రాంతాలు మాత్రమే వస్తాయి. అంటే కర్ణాటక, మహారాష్ట్రల్లో ఉన్న 71 శాతం కృష్ణా పరీవాహక ప్రాం తం కృష్ణా బోర్డు పరిధిలో ఉండదు. ఇక అంధ్ర ప్రదేశ్‌లో 70 పైగా ఆయకటు కృష్ణాబేసిన్ అవల పెన్నా గుండ్లకమ్మ తదితర ఇతర బేసిన్లలోనే ఉంది. ఆ ప్రాంతాలపై కృష్ణా బోర్డు పరిధిపై స్పష్టతలేదు.

బుద్ధుడు సందేశాలు



సారి పుత్రుడు - మౌద్గల్యాయనుడు

ఆలోచించి, "పావనమూర్తి నా కానుకను స్వీకరించాలని కోరుతున్నాను" అన్నాడు. బుద్ధుడు మౌనంగా తన సమ్మతిని తెలిపాడు. మగధ రాజు సంతృప్తి చెందాడు. బుద్ధుడు తన ఉపదేశంతో అతనికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించి తన స్థావరానికి తిరిగి వెళ్ళిపోయాడు.

ఆ కాలంలో సంజయుని అనుచరులలో ముఖ్యులైన ఇద్దరు బ్రాహ్మణులు, సారి పుత్ర, మౌద్గలాయనులు ఆధ్యాత్మిక జీవితం గడుపుతుండేవారు. వారిద్దరూ వాగ్దానం చేశారు- ముందుగా ఎవరు నిర్వాణం పొందితే వారు రెండవవానికి చెప్పాలి అనుకొన్నారు. సారి పుత్రుడు ఒకనాడు అస్సాజీ అనే పూజ్య భిక్షువును చూసాడు. అతడు వినయంగా శాంతంగా గంభీరంగా భిక్ష కోరడం చూసి సారి పుత్రుడు ఇలా అనుకొన్నాడు: 'నిజంగా ఈ శ్రమణుడు సరియైన దారిలోనే ఉన్నాడు. ఆయన గురువెవరో, ఆయన మతమేమిటో అడిగి తెలుసుకొంటాను." సారి పుత్రుని ప్రశ్నలకు అస్సాజీ, "నేను బుద్ధుని అనుచరుడిని, నేను కొత్తగా చేరాను కాబట్టి బౌద్ధ సిద్ధాంతం యొక్క సారాంశాన్ని మాత్రమే చెప్పగలను," అని సమాధానమిచ్చాడు. "నాకు కావలసింది సారాంశమే, పూజ్యుడా, అది నాకు చెప్పవూ" అని అడిగాడు సారి పుత్రుడు. అస్సాజీ ఈ పద్యం చదివాడు:

కారణాల నుంచి ఉద్భవించే అన్ని వస్తువులకు
కారణమేమిటో వెల్లడించాడు బుద్ధుడు
చివరికి మన ఉద్రేకాలన్నీ ఎలా
సమసిపోతాయో చెప్పాడు సిద్ధార్థుడు

ఈ పద్యం విని సారి పుత్రుడు నిర్మలమైన సత్య దర్శనాన్ని పొందాడు. "ఇప్పుడు నాకు స్పష్టంగా కనిపిస్తున్నది. దేనికైతే ఆరంభమంటూ ఉంటుందో దానికి అంతం కూడా ఉంటుంది. ఇదే సిద్ధాంతమైతే నిర్వాణం చేరుకొనే స్థితికి వచ్చాను. ఇంతవరకూ ఇది నాకు కనిపించకుండా దాగి ఉన్నది," అన్నాడు. సారి పుత్రుడు మౌద్గల్యాయనుని వద్దకు వెళ్ళి నిర్వాణ రహస్యం తనకు తెలిసిందని చెప్పాడు. "అయితే మనం జ్ఞాన బుద్ధుని ఆశ్రయిద్దాం. ఆయనే మనకు ఆచార్యుడు", అని వారిద్దరూ బుద్ధుని వద్దకు బయలుదేరారు. వారిని దూరంనుంచే చూసి ఆయన తన శిష్యులతో "వీరిద్దరి రాక శుభ సూచకం" అన్నాడు.

ఇద్దరు స్నేహితులు వచ్చి బుద్ధుని శరణు జొచ్చారు. ధర్మాన్ని, సంఘాన్ని ఆశ్రయిస్తున్నామని ప్రమాణాలు చేసారు. వారిని బౌద్ధ సంఘ సభ్యులుగా దీక్షనిచ్చిన అనంతరం బుద్ధుడు శిష్యులతో ఇలా అన్నాడు:

దిన ఫలాలు

గురువారం -15-2-2018

మేషం: ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. దూర ప్రాంతాల నుంచి శుభవార్తలు అందుకుంటారు. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు.

వృషభం: బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సన్నిహితులతో అకారణంగా విభేదాలు ఏర్పడే అవకాశం ఉంది. అన్ని విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి.

మిథునం: కర్కాటకం మిత్రుల నుంచి శుభవార్తలు అందుకుంటారు. ఉద్యోగులు పదోన్నతులు లాంటి శుభవార్తలు వింటారు. కొత్తపనులకు శ్రీకారం చుడతారు.

కర్కాటకం: మిత్రుల నుంచి శుభవార్తలు అందుకుంటారు. ఉద్యోగులు పదోన్నతులు లాంటి శుభవార్తలు వింటారు. కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

సింహం: ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. అనుకోని వ్యక్తుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు.

కన్య: వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. శ్రమకు తగిన ఫలితం కష్టమే. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

తుల: బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు లాభిస్తాయి. కొత్తమిత్రులు పరిచయమవుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

వృశ్చికం: ఆర్థికలావాదేవీలు అనుకూలంగా ఉంటాయి. బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకోని విధంగా ధనలాభం పొందుతారు. వాహనయత్నాలు ఫలిస్తాయి.

ధనస్సు: వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. కుటుంబసభ్యులతో కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. ఉద్యోగులకు స్థానచలనం తప్పదు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

మకరం: వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలను కొంత వరకు అధిగమిస్తారు. చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది.

కుంభం: ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

మీనం: జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆహ్వానాలు అందుతాయి.

ఆరోగ్యం


చర్మ ఛాయ బాగుండాలని ఎవరికి మాత్రం ఉండదు. అది సాధ్యం కావాలంటే రాసుకునే క్రీంలూ, అప్పుడప్పుడూ వేసుకునే పూతలతోపాటూ చర్మానికి కాస్త మర్దన కూడా అవసరమే. దానివల్ల ఎన్నో లాభాలు కూడా ఉన్నాయి తెలుసా. మరి అందుకేం చేయాలంటే...

- కనీసం వారానికి ఒకసారైనా ముఖాన్ని మర్దన చేసుకో వడం వల్ల రక్త ప్రసరణ బాగుం టుంది. అంతేకాదు ముఖ కండరాలు ఉత్తేజితమై.. చర్మాన్ని మెరిపించడానికి ఈ మర్దన దోహదం చేస్తుంది.
- తరచూ మర్దన చేసుకోవడం వల్ల వృద్ధాప్య ఛాయలు కూడా దూరమవుతాయి. చాలామందికి, పెదాలూ, కళ్ల చుట్టూ చర్మం త్వరగా ముడతలు పడిపోతుంది. అలాంటి వారికి మర్దన చక్కగా ఉపయోగపడుతుంది. ఆ సమస్యలు దూరం అవుతాయి.
- చర్మంపై నల్లగా మారిందా.... అయితే వారానికి ఒకసారి మర్దన చేసుకుని చూడండి.




ముఖానికి మర్దనా ముఖ్యమే

- నిరంతరం ముఖం మర్దన చేసకోవడం వల్ల చర్మం బిగుతుగా ఉంటుంది. అంతే కాదు ముఖచర్మంపై వ్యర్థాలు పేరుకోకుండా ఉంటాయి.
- మర్దన వల్ల కళ్ల అలసట దూరమవు తుంది. నల్ల మచ్చలు కూడా తగ్గుతాయి. మర్దన చేసేటప్పుడు తప్పనిసరిగా ఏదో ఒక నూనె ఉపయోగించాలి. సున్నిత చర్మతత్వం ఉన్నవారు మాత్రం అతిగా మర్దన చేయకపోవడం మంచిది.



కొందరికి స్కిల్ అలెర్జీ వుంటుంది. బయటికి వెళ్లినపుడు వాతావరణ కాలుష్యం వల్ల వారి చర్మం మరింత అందవిహీనంగా మారుతుంది. అటువంటి వారు పసుపును చర్మానికి ఉపయోగిస్తే.. ఆ అలెర్జీలకు చెక్ పెట్టవచ్చు. అలా పట్టించడం వల్ల చర్మం ఆరోగ్యంగా తయారవడంతోపాటు సౌందర్యం మెరుగవుతుంది.

చరిత్రలో ఫిబ్రవరి 15



1564 : ప్రసిద్ధ శాస్త్రవేత్త గెలీలియో (గెలీలియో గలీలీ) జననం.
1827 : అమెరికాకు చెందిన ఇన్‌వెంటర్ మరియు ప్రాట్ విట్నీ కంపెనీ స్థాపకుడు ఫ్రాన్సిస్ ప్రాట్ జననం.
1869 : ప్రముఖ ఉర్దూ కవి మీర్జా గాలిబ్ మరణం.
1921 : చరిత్రకారుడు, బీహార్ కు చెందిన రచయిత రాధాకృష్ణ చౌదరి జననం.
1948 : ప్రముఖ హిందీ కవయిత్రి "సుభద్రాకుమారి చౌహాన్" జననం.
1956 : వెస్టిండీస్ కు చెందిన ప్రముఖ మాజీ క్రికెట్ క్రీడాకారుడు డెస్మండ్ హేన్స్ జననం.
2001 : మానవుని జన్యువు యొక్క పూర్తి నిర్మాణం నేచర్ పత్రికలో ప్రచురించబడినది.

గెలీలియో గెలీల ఇటలీకు చెందిన భౌతిక శాస్త్రవేత్త, గణితజ్ఞుడు, ఖగోళిక శాస్త్రజ్ఞుడు మరియు తత్వవేత్త. టెలిస్కోపు (దూరదర్శిని)ను వాడుకలోకి తెచ్చాడు. గెలీలియో ఇటలీలోని పీసా నగరంలో జన్మించాడు. చిన్న వయసులో తండ్రి వద్దనే విద్యాభ్యాసం చేశాడు. తరువాత పీసా విశ్వవిద్యాలయంలో వైద్య విద్యార్థిగా చేరాడు. అయితే అక్కడి గణితశాస్త్ర ఉపన్యాసాలకు ప్రభావితుడై వైద్యవిద్యను విడిచి, గణిత శాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. ఆ తరువాత అక్కడే గణితశాస్త్రంలో ఉపన్యాసకులుగా చేరాడు. గెలీలియో కాలం అనగా 16 వ శతాబ్దం వరకు క్రీ..పూ. 4వ శతాబ్దంలో గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ ప్రతిపాదించిన సిద్ధాంతాలే ప్రాచుర్యంలో ఉండేవి. సృష్టిలోని సత్యాలనన్నిటినీ స్వచ్ఛమైన ఆలోచనల ద్వారా మాత్రమే వివరించవచ్చును. ప్రయోగాల ప్రమేయం ఏ మాత్రం అవసరం లేదన్నది అరిస్టాటిల్ సిద్ధాంతాల్లోని పెద్ద లోపం. ఉదాహరణకు: అరిస్టాటిల్ సిద్ధాంతం ప్రకారం వేర్వేరు బరువులు గల రెండు వస్తువులను కొంత ఎత్తు నుంచి స్వేచ్ఛగా వదిలితే ఎక్కువ బరువు గల వస్తువు తక్కువ కాలంలో భూమిని చేరుకుంటుంది. దీనితో ఏకీభవించని గెలీలియో పీసా గోపురం 180 అడుగుల ఎత్తు పైనుంచి 100 పౌండ్లు, 1 పౌండు బరువు గల రెండు ఇనప గుండ్లను ఒకేసారి క్రిందికి వదలి, అవి రెండూ ఒకే కాలంలో భూమిని చేరుకుంటాయని ప్రయోగం ద్వారా నిరూపించాడు. గురుత్వ త్వరణం గూర్చి ఆ కాలం నాటికే అర్థం చేసుకోగలిగాడు. గెలీలియో ఎన్నో మూఢ నమ్మకాలను శాస్త్ర వాదనల ద్వారా ప్రయోగాల ద్వారా తొలగించగలిగాడు. 20 సంవత్సరాల వయస్సప్పుడు ఈయన ఒక రోజు ప్రార్థన కోసం చర్చికి వెళ్ళాడు.

శ్రీవేంకటేశ్వర వైభవము

వేదోపబృంహణమగు భవిష్యోత్తర పురాణమువలన ఈ వేంకటాచలమునకు, శ్రీనివాసాద్రి, వేదాద్రి, శేషాద్రి అను నామములు కూడా తెలియవచ్చుచున్నవి. అనుభూయమానమైన శ్రీ స్వామివారియొక్క ప్రభూతమైన మహాత్మ్యమున్నూ తెలియవచ్చుచున్నది. ఇందువలననే బ్రహ్మాండపురాణము, స్కాందపురాణము,

"వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన!
వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి'॥

తా॥ బ్రహ్మాండమునందు వేంకటాద్రితో సమానమైన స్థానము లేదు. వేంకటేశ్వరునితో సమానమైన దేవుడు (అవతారము) పూర్వకాలము నందులేదు. రాగల కాలమునందును ఉండబోడు అని చెప్పుచున్నవి.

కనుకనే అర్చావతారముననున్న శ్రీస్వామి వారు పూర్వయుగముల యందలి రామకృష్ణావతారములవలె, ధర్మాచరణమును తత్త్వ ప్రబోధము మొదలగు కార్యములను చేయక మౌనము నాశ్రయించి దక్షిణహస్తముచేత తమ పాదాబ్జములను శ్రీకృష్ణావతార చరమసందేశంలోని శరణవరణస్థాన మునుగా చూపుచూ, కటియందుగల మరియొక హస్తముచేత నిజ పాదాబ్జగాములగు వారలకు సంసార సముద్రము కటిదఘ్నము (కటి లోతు) అగునని చూపుచూ, వారు అను శ్రుత్యుక్తమైన సంసారపద వీపారమగు శ్రీ వైష్ణవపద మును బడయగలరు అని సూచించుచున్నారు. మరియు సర్వమును చూచుచు చూడనివారివలెయుండి నిగ్రహాను గ్రహములను చేయుచున్నారు. ఆశ్రితప్రార్థనానుసారముగా త్రివర్గరూపములగు ధర్మ, అర్థ, కామములను వరములుగా నిచ్చుచున్నారు. సంసార బద్ధజీవులను అతిసౌలభ్యముగా తన సన్నిధానమునకు రప్పించుకొనుచున్నారు. ఇష్టార్థసిద్ధియగుటచేత సంతృప్తులగు నాయాశ్రితులర్పించు కానుకలను స్వీకరించుచున్నారు. వారలకు మాయావిమోచకములగు తీర్థ ప్రసాదములను తమ యంతరంగపురుషులచేత నందచేయుచు వారలను చరమపురుషార్థకాంక్షావశులనుగా చేయుచున్నారు.

ఇటుల సర్వశక్తులను ప్రత్యక్షముగా చూపుచూ సూచించుచూ శ్రీ వేంకటాద్రియందు వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి

సంసార బద్ధ జీవులకు సన్నిధాన ప్రవేశం



వారు స్వయం వ్యక్తమగు అర్చావతారముగ తెలియవలసియున్నది.

అర్చావతారము అనగా:- పరమేశ్వరుడు లోకానుగ్రహార్థమై ఐదు ప్రకా రములుగా నున్నాడు. 1. పరస్వరూపము, 2. వ్యూహస్వరూ పము, 3. విభవస్వరూపము, 4. అన్తర్యామిస్వరూపము, 5. అర్చా స్వరూపము అని శాస్త్రములు చెప్పుచున్నవి.

1. పరస్వరూపము: అనగా నిత్యవిభూతి యందుగల శ్రీ వైకుంఠ మునందు మహామణి మండపమున విశాలజ్ఞానముగల అనంత గరుడ విష్వక్సేనాది నిత్య సూరులచే తను, లీలా విభూతినుండి భక్తి ప్రపత్త్యుపాయములచేత బ్రహ్మపథమున నిత్యవిభూతిని ప్రవేశించిన ముక్త పురుషులచేతను, అనుభవింపబడుచు శేషపర్యంకమునందు దివ్య మంగళ విగ్రహవిశిష్టుడై శ్రీ భూదేవులతో వేంచేసియుండు స్వరూపము.

2. **వ్యూహస్వరూపము:-** అనగా లీలా విభూతికి సంబంధించిన సృష్టిస్థితి సంహారములను నిర్వహించుటకును, ముముక్షువులగు ఉపాసక జీవకోటి ననుగ్రహించుటకును వేంచేసియుండు స్వరూపము. ఈ వ్యూహస్వరూపము విష్ణు, పురుష, సత్య, అచ్యుత, అనిరుద్ధరూపములచే అయిదు విధములుగా నున్నదని వైఖానసశాస్త్రము చెప్పుచున్నది.

"ఈ వ్యూహమూర్తులు - పురుష, సత్య, అచ్యుత, అనిరుద్ధ మూర్తులుగా నున్నారని వైఖాన సవేత్తలు వాసుదేవ, సంకరణ, ప్రద్యుమ్న, అనిరుద్ధమూర్తులుగా నున్నారని పాంచరాత్రవేత్తలు చెప్పుచున్నారు. ఉభయమతములలోను సంజ్ఞాభేదమేగాని అర్థభేదములేదు" అని మహాభారతము చెప్పుచున్నది.

3. విభవస్వరూపము:- అనగా సాధుపరిత్రాణమును, దుష్టశిక్షణ మును, ధర్మసంస్థాపనమును కావించి లోకము ననుగ్రహించు రామ కృష్ణాది స్వరూపము.

4. అన్తర్యామిస్వరూపము:- అనగా జ్ఞానగోచరుడై అన్తర్నియంతయై హృదయకమలకోశాన్తర్వర్తి సుషిరమధ్య గత వైశ్వానరభాస్వరతనుపీతశిఖా మధ్య విద్యోతమానమగు స్వరూపము.

5. అర్చాస్వరూపము:- అనగా ఆశ్రితుల కభి మతమగు ద్రవ్యముల యందావిర్భవించి విభవస్వరూపవైలక్షణ్యముగ దేశ కాలాదినియమములేక సర్వసహిష్ణువై అర్చకపరాధీ నుడై ఆలయగృహాదులయందు వేంచేసి యుండు స్వరూపము.

పరమేశ్వరుడు సర్వకళ్యాణగుణములు కలవాడై యున్నను ఆశ్రితుల ఆశ్రయణమునకు సౌకర్యమును కలుగజేయు కళ్యాణగుణములు వాత్సల్యము, సౌశీల్యము, స్వామిత్వము, సౌలభ్య ము అను నాలుగు గుణములై యున్నవి. అందులో ఆశ్రితుల ఆశ్రయణమునకు సౌలభ్యము మొదటిదై కార్యసిద్ధికి పునాదుగా నున్నది.

15న మరిడిమాంబ మహోత్సవం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల గ్రామం గవరపేటలో శ్రీమరిడిమాంబ అమ్మవారి మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ మాదేటి అప్పారావు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామమంతా విద్యుద్దీపాలంకరణ చేశారు. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఉత్సవానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

పారిశుధ్యం కోసం ఎన్ని కోట్లయినా ఖర్చుచేస్తాం

కమిషనర్ హరినారాయణన్



వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పీలా, కమిషనర్ హరినారాయణన్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా విశాఖ జీవీఎంసీకి 14 కోట్ల రూపాయల వ్యయంతో పారిశుధ్య వాహనాలను కొనుగోలు చేశామని జీవీఎంసీ ప్రధాన కమిషనర్ హరినారాయణన్ తెలిపారు. బుధవారం ఉదయం జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో అనకాపల్లి జీవీఎంసీకి నూతనంగా ప్రభుత్వం సమకూర్చిన వాహనాలను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ అనకాపల్లి జోన్‌కు కోటి రెండు లక్షల రూపాయల విలువైన ఐదు ఐచర్ వాహనాలతో పాటు ఒక బాబ్‌కట్‌ను సమకూర్చడం జరిగిందన్నారు. మరికొద్ది రోజుల్లో 25 లక్షల రూపాయల



నూతనం వాహనాలతో ఎమ్మెల్యే పీలా, కమిషనర్ హరినారాయణన్, అధికారులు, నాయకులు

వ్యయంతో 80 చెత్తబుట్టలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనకాపల్లి పట్టణానికి పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నాయుళ్లవీధి, నూకాంబిక అమ్మవారి ఆలయం రోడ్డు, చింతావారివీధి రోడ్డు, పెరుగుబజార్‌రోడ్డుల విస్తరణ పనులను త్వరతగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం పెరుగుబజార్ రోడ్డును 65 అడుగులకు విస్తరించాల్సి ఉన్నప్పటికీ ఎమ్మెల్యే పీలా కోరిక మేరకు 50 అడుగులకే రోడ్డు విస్తరణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు కూడా రోడ్డు విస్తరణకు సహకరిస్తున్నారని, పట్టణాభివృద్ధికి ఇది ఎంతో ఉపయోకరంగా ఉంటుందన్నారు. నూకాంబిక ఆలయం రోడ్డును 60 అడుగులకు విస్తరించనున్నట్టు ఆయన చెప్పారు. పట్టణంలో ప్రధానంగా మెయిన్‌రోడ్డు, పూడిమడకరోడ్డు డ్రైన్లను ఎంత ఖర్చు అయినా పారిశుధ్యం మెరుగుపరిచేందుకు నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కోరిక మేరకు జీవీఎంసీ పరిధిలో కమ్యూనిటీహాల్ నిర్మాణానికి కోటి మూడు లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే సీసీ డ్రైన్లు 30 పనులకు గాను పది కోట్ల రూపాయలను నిధులను మంజూరు చేయడం జరిగిందని ఈ పనులు నెల రోజుల్లో ప్రారంభిస్తామని చెప్పారు. 2013 సంవత్సరంలో అనకాపల్లి



పార్కింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పీలా, కమిషనర్ హరినారాయణన్


మున్సిపాలిటీ జీవీఎంసీలో విలీనమైన తర్వాత అనకాపల్లి జోన్‌కు ప్రథమ ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. జీవీఎంసీ విలీన గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీహాళ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. గత ఏడాది అనకాపల్లిజోన్ పరిధిలో 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయడం జరిగిందని, ఈ ఏడాది మరో 20 కోట్ల జరుగుతుందన్నారు. జీవీఎంసీ పరిధిలో గల ఉన్న అన్ని పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగా అనకాపల్లిలో ఉన్న ఎనిమిది పాఠశాలలకు రెండు కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని కమిషనర్ హరినారాయణన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభాని, ఈఈ మెకానికల్ రాయల్‌బాబు, డీఈ మెకానికల్ వెంకటరావు, ఎస్ఈ శివప్రసాద్‌రాజు, ఈఈ ఉదయ్‌కుమార్, ఏఈ మసాక్, డీఈ వెంకటేశ్వరరావు, ఏఈలు కనకరాజు, రాజశేఖర్, నానాజీ, ఏసీపీ అమ్మాజీరావు, తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, టీపీఆర్‌వో రజని, టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీశ్వరరావు, కొణతాల వెంకటరావు, బీఎస్ఎంకె జోగినాయుడు, మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, గుత్తా ప్రభాకర్‌చౌదరి, సిరసపల్లి సన్యాసిరావు, ముత్తిపాటి గోపాలరావు, పాపారావు, గొల్లవిల్లి కోటేశ్వరరావు, కశిరెడ్డి గోవింద్, కాంద్రేగుల చిన్న పాల్గొన్నారు.

ప్రధాన హరినారాయణ పట్టణంలో సుడిగాలి పర్యటన...

జీవీఎంసీ ప్రధాన కమిషనర్ హరినారాయణ ఎమ్మెల్యే పీలాతో కలిసి జోన్ పరిధిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఇందులో భాగంగా నాయుళ్లవీధి, పెరుగుబజారురోడ్డు, చింతావారివీధి, నూకాంబిక అమ్మవారి ఆలయం రోడ్లు తదితర రోడ్లను బుధవారం పరిశీలించారు. అలాగే విలీనగ్రామాలైన రాజుపాలెం ప్రధాన రహదారి నుంచి రాజుపాలెం గ్రామం వరకు ప్రసిద్ధిగాంచి శ్రీ సూర్యనారాయణమూర్తి దేవాలయంకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎంత వీలైతే అంత విస్తరణ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు భీమునిగుమ్మం జీవీఎంసీ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసి పాఠశాల హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని హెచ్‌ఎంను నిలదీశారు. విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తుందని, విద్యార్థులకు అందించే వసతుల్లో నిర్లక్ష్య వైఖరిగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హరినారాయణ హెచ్చరించారు.

మసిబారిన కల్యాణ మండపం

సింహాచలం దేవస్థానంలో దయనీయ పరిస్థితి



సింహాచలం, న్యూస్‌లీడర్: పవిత్ర పుణ్యక్షేత్రం సింహాచలంపై కొలువుదీరిన శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి సన్నిధిలో స్వామి, అమ్మవార్ల నిత్య కళ్యాణ మండపం మసిబారింది. ప్రతినిత్యం, నిత్య కళ్యాణం, పచ్చతోరణం అన్నచందన భక్తులకు ఆ స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా చేసి చూపిస్తున్న అధికారులు, వైధికులకు స్వామి మంటపం మసిబారి, అంధ విహీనంగా దర్శనమిస్తుంది. సాక్షాత్తు ఆ మహా విష్ణువుకే ప్రతీరోజు కళ్యాణ వైభోగాన్ని చేస్తూ మండపం శుభ్రం చేసే విషయాన్ని మరిచారు. ఒక భక్తుడు మీడియాకు చెబితే కాని, అధికారులకు చలనం కలగలేదు. శుభ్రం చెయ్యాలనే ఆలోచన దేవస్థానం అధికారులకు, అర్చకులకు అర్ధం కాలేదు. ఎప్పుడూ ప్రధాన అర్చక పోస్టుల కోసం, పురోహిత పోస్టుల కోసం కుమ్ములాడుకోవడమే తప్ప, స్వామి సేవకు ముందుకు రావడం లేదని విమర్శలు వస్తున్నాయి. దీనికి కారణం పర్యవేక్షణా లోపం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తూ భగవంతునికి భక్తునికి మధ్య అర్చకులు, అధికారులు వుండి సేవ అంగరంగ వైభవంగా జరపాలేగాని, విధులకు వచ్చామా? వెళ్లామా అన్నదే ఇక్కడ జరుగుతోందని భక్తులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. మరో ప్రక్క అర్చకులకు ప్లేటు కలెక్షన్ల మీద ఉన్న శ్రద్ధ స్వామి సేవలో లేదని భక్తులు అంటున్నారు. ఈ దేవాలయంలో ఒకరిద్దరు తప్పా, మిగతా వారంతా కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా వుంటున్నారనేది అక్షర సత్యం. మరో పక్క ఏదైనా కార్యక్రమం చేద్దామన్నా, ఎటువంటి డొనేషన్లు, ఇతర వస్తువులు అందిద్దామన్నా... ఇంజనీరింగ్ అధికారులు అడ్డుపుల్ల వేస్తున్నారనేది అధికారుల వాదన. ఇలా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఆలయ సాంప్రదాయాలకు, ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారు. అధికారులు... అర్చకులు ఇకనైనా కళ్లు తెరవండి. స్వామి సేవలో తరించండి. లీడర్‌తో ఓ భక్తుడి ఆవేదన.

హేమగిరిపై పార్కింగ్ స్థలం ఏర్పాటు



రోడ్డు నిర్మాణపనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పీలా, ఆనంద్‌కుమార్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: మండలంలో సత్యనారాయణపురం పంచాయతీ శ్రీ హేమగిరి సత్యనారాయణస్వామి కొండపైకి విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు సహకారంతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఉదయం భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న నిర్మాణ పనులను కృషి హాస్పటల్ సీఈవో ఆడారి ఆనందకు మార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ కొండపైన 1500 అడుగుల స్థలాన్ని గుర్తిందామని ఈ స్థలంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా పార్కింగ్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అలాగే ఈ రహదారిని వచ్చే కార్తీకమాసం నాటికి ప్రారంభిస్తామని పీలా అన్నారు. ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ డెయిరీ ఛైర్మన్ తులసీ రావు సహకారంతో ఇప్పటికే 70 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి మరో 40లక్షలు ఖర్చు చేస్తామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పీలా ఈ రోడ్డును ప్రారంభించేటప్పుడు ఈ పనులు పూర్తి చేస్తారా? ఇక్కడి స్థానిక నాయకులు, ప్రజలు అను మానం వ్యక్తం చేసేవారని అన్నారు. అయితే ఈ పనుల ను రాత్రిబవళు కష్టపడి పూర్తిచేసిన కాంట్రాక్టర్ ఇంజినీరింగ్ అధికారులను ఆనంద్‌కుమార్ అభినందిం చారు. అలాగే ఎమ్మెల్యే పీలా కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ తాకాశి ఉమామహేశ్వరరావు(బాబు), ఆర్ఈసీఎస్ ఛైర్మన్, డెయిరీ డైరెక్టర్ మలసాల రమణరావు, మండలపార్టీ అధ్యక్షుడు పచ్చికోరు రాము, అర్బన్‌జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, ఏఈ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి భక్తి పాటల పోటీలు



పోటీలలో గెలుపొందిన విజేతలు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మహాశివరాత్రి సందర్భంగా స్థానిక కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో మంగళవారం రాత్రి జిల్లాస్థాయి భక్తి పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సీనియర్స్, జూనియర్స్ 70 మంది గాయనీ గాయకులు పాల్గొన్నారు. సీనియర్స్‌లో కె. సోమేశ్వరి, కెవిఎం నాయుడు, కె. రాజు, జూనియర్స్‌లో పి.రాజేశ్వరి, ఎస్.ఖ్యాతిశ్రీ, పి.శివకిరణ్‌లు గెలుపొందారు. ఈ పోటీల్లో 30 మంది ఫైనల్స్‌కు ఎంపికయ్యారు. న్యాయనిర్ణేతలుగా బి. సత్యనారాయణ, డీవీ కృష్ణారావు, కె. నారాయణరావు వ్యవహరించారు.

42వార్డు టీడీపీ కార్యకర్తల సమావేశం

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 42వార్డులో టీడీపీ కార్యకర్తల సమావేశం శాంతినగర్ సామాజికభవనములో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి వార్డు టీడీపీ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేత మునకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి బలభద్రరాజు, సుబ్బారావు చౌదరి, సాంబశివరావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఉద్యమానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సాయం తీసుకోండి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: బీసీ రిజర్వేషన్ల కోసం అడ్డదారులు తొక్కకుండా ఉద్యమానికి కాపు సామాజిక వర్గం నేతలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సాయం తీసుకోవాలని భారత రిజర్వేషన్ల పరిరక్షణ దళం జాతీయ కన్వీనర్ గుడాల సత్యనారాయణ ముదిరాజ్ తెలిపారు. నిజమైన బీసీ కులాలైన 148 బీసీ కులాలవారు కాపుల్ని బీసీలుగా గుర్తించడానికి అంగీకరించలేదని, అయినప్పటికీ కాపుకుల నాయకులు బీసీ సంఘం అనే మేకతోలు కప్పుకొని బీసీలుగా నమ్మించే ప్రయత్నాలు చేయడం మానుకోవాలని ఆయన తెలిపారు. ఈ నెల 12వ తేదీన కాపు కులస్థులైన కోరుకొండ సాంబశివరావు, కేఎస్ఏ రామయ్యనాయుడు, జాజుల రమేష్ తదితరులు బీసీ సంఘం పేరుతో విశాఖజిల్లా కలెక్టర్‌ను కలిసి బీసీల సమస్యలపై వినతిపత్రం అందించినట్లు పత్రికలలో ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ కులాలు 148 ఉండగా కాపుకులస్తులు బీసీ కులాలతో కలవడానికి ఎంత ప్రయత్నించినా వారితో కలిసి నడవడానికి నిజమైన బీసీలు ఇష్టంలేక కాపులకు సామాజిక సహాయ నిరాకరణ చేస్తున్నారని ఆయన తెలిపారు. కాపు ఉద్యమానికి బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీల సాయంతో రాజ్యాధికార సాధన ఉద్యమం చేసి రాష్ట్రంలోని కమ్మ, రెడ్డి సామాజిక వర్గాల నుంచి అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి రంగం సిద్ధం చేయాలని, వెనుకబడి పోయిన కాపులుగా ముద్రవేసుకోవడానికి ప్రయత్నించవద్దని గుడాల కోరారు.

రైల్వేజోన్ ఏర్పాటు కోసం సంతకాల సేకరణ



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : రైల్వేజోన్ ఏర్పాటు చేయాలంటూ సంతకాల సేకరణ కార్యక్రమం విశాఖ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ననపల పాండు రంగరావు అధ్వర్యంలో స్థానిక జీవీఎంసీ 39 వార్డు బిర్లా జంక్షన్ కూడలిలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని, రైల్వేజోన్ ప్రకటించాలని, పోలవరం పనులు నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తూ సంతకాల కార్యక్రమం చేపట్టారు. పార్లమెంట్ సమావేశాలు 3 రోజులు అయినప్పటికీ కూడా విభజన హామీనిగాని రైల్వే జోనల్ గానీ ఏ మాత్రం పట్టించుకోకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని సందర్భంగా ఆయన అన్నారు పార్లమెంటు రాజ్యసభలో చేసిన చట్టాలకు విలువ లేకుండా పోయిందన్నారు. అత్యధిక ఆదాయం ఆర్జిస్తున్న వాల్తేర్ డివిజన్‌కు బడ్జెట్ కేటాయింపులో దశాబ్దాలుగా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఇవ్వాలి ఇచ్చి తీరాలని అంటుంటే విశాఖ విశాఖ, విజయవాడ, గుంతకల్లు మూడు రీజియన్లు కలిపి ఏపీ రైల్వే ఇవ్వాలని ఇటీవల కొత్త ప్రతిపాదన తెరపైకి వచ్చిందన్నారు విభజన సమయంలో చట్టం చేసినప్పుడు మాట్లాడకుండా ఇప్పుడు కొత్తగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విభజన హామీలను అమలు చేయాలని ఆంధ్ర రాష్ట్రానికి న్యాయం చేయాలని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు మేధావులు సంఘ సంస్కర్తలు సంతకాల సేకరణలో పాల్గొన్నారు.

మృత్యుంజయ హోమం



హోమం జరుపుతున్న గాయత్రీ పరివార్


ఎలమంచిలి, న్యూస్‌లీడర్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలమంచిలి పట్టణంలో బైపాస్ రోడ్డులో వెలసిన శ్రీసోమ స్కంద ఆలయం వద్ద గాయత్రీ పరివార్ ఏర్పాటు చేసిన మృత్యుంజయ హోమం ప్రజలను ఆకట్టుకుంది. ఈ హోమంలో గాయత్రీ పరివార్ సభ్యులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 108 హోమాలను ఏర్పాటు చేసి హోమం చుట్టూ భక్తులను కూర్చోబెట్టి హోమ సామగ్రి ఉచితంగా అందజేసి భక్తులచే మృత్యుంజయ హోమాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు దైవ దర్శనానికి వచ్చిన భక్తులంతా హోమం వద్ద కూర్చోని భక్తి శ్రద్ధలతో హోమం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఆడారి ఆనందకుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొటారు సాంబ, కొటారు శ్రీరాములు, నగిరెడ్డి శ్రీను, ఆడారి వెంకట్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యారాడలో కోళ్ల ఫారం దగ్ధం



గాజువాక : న్యూస్‌లీడర్ పారిశ్రామిక ప్రాంతం యారాడ గ్రామంలో బుదవారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం చోటు చేసుకొంది. ఈ ప్రమా దంలో కోళ్ళఫారాలు దగ్ధం కావడంతో లక్షల్లో ఆస్తినష్టం సంభవించినట్లు కోళ్ళ ఫారం యజమాని భోరుమన్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. యారాడ గ్రామంలో సత్యాల అప్పారావు అనే రైతు గత నాలుగు సంవత్స రాలుగా తనకున్న స్థలంలో గల అరటి తోటలో కోళ్ళ ఫారం నిర్వహిస్తున్నాడు. బుధవారం తెల్లవారు జామున కోళ్ళ ఫారం అగ్ని మంటలు వ్యాపించడం స్థానికులు కంగారు పడి బిగ్గరగా అరవటంతో గ్రామంలో ఉన్న వారు మంటలను అదుపుచేసే ప్రయత్నాలు చేపట్టారు. ఒక దానికి నిప్పు అంటుకోగా ప్రక్కనే ఉన్న మరో షెడ్డుకు నిప్పు రాజుకోవడం వల్ల మరింత ఆస్తి నస్టం వాటిల్లింది. అప్పటికే ఫారంలో ఉన్న 3 వందల కోళ్ళు అగ్నికి ఆహుతి కాబడ్డాయని తెలియ వచ్చింది. కోళ్ళ పెంపకానికి సంభందించి గుడిసెలతో పాటుగా దాణా కూడా కాలి బూడిద కావడంతో సుమారు 3 లక్షల రూపాయలు ఆస్తినష్టం వాటిల్లినట్లు యజ మాని అప్పారావు తెలిపారు. శివరాత్రి కావడంతో తెల్లవారు జామున ఎవరైనా ఆకతాయిలు కోళ్ళ ఫారంకు నిప్పు పెట్టి ఉంటారని అనుమానాలు వ్యక్తం జేస్తున్నారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆకట్టుకున్న హిమలింగం



అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలం లోని తుమ్మపాల గ్రామంలో వెలసిన శ్రీసదాశివ నంద సోమేశ్వరస్వామివారి ఆలయం వద్ద మహాశివరాత్రి సంద ర్భంగా హిమలింగం ఏర్పాటు చేశారు. శివా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ హిమలింగం భక్తులను ఆకట్టుకుంది. గ్రామంలోని భక్తులు ఈ లింగాన్ని చూసేందుకు తరలివచ్చారు. రాత్రి కి లింగోద్భవ కాలంలో ఆలయ అర్చకులు గురుమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శివ నామస్మరణ



గాజువాక : న్యూస్‌లీడర్ దశబ్దాల చరిత్ర కలిగిన అప్పికొండ సోమేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రిని పుర స్కరించుకొని జీవియంసి అధికారులు, పోలీస్ అధికారులు భక్తులకు అసౌకర్యం కలుగకుండా పూర్తి భద్రతలతో పాటుగా పలు సౌకర్యాలు కల్పించారు. గత ఏడాది కన్నా ఈఏడాది పెద్ద ఎత్తున భక్తులు రానున్న తరుణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడమే కాకుండా జీవియంసి 10 లక్షల రూపాయలతో మరుగుదొడ్లను, భక్తులకు క్యూలైన్ల సందర్భంగా వస్తున్న అసౌకర్యాన్ని నివారించేందుకు పర్మినెంట్ షెడ్లను ఏర్పాటు చేసారు. మంగళవారం ఉదయం నుండే లక్షల్లో భక్తులు భారులు తీరారు. మంగళవారం రాత్రి జాగారంతో పాటుగా భక్తులు సముద్రస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొన్నారు. శివరాత్రిని పురస్కరించుకొని ఆర్‌టిసి ప్రత్యేక బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేసారు. బుదవారం తెల్లవారు జామునుండి భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఏన్నో ఎళ్ళ చరిత్ర కలిగిన అప్పికొండ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చెందిన క్రమంలో దూర ప్రాంతానుండి భక్తులు స్వామివారిని దర్శించుకొనేందుకు తరలి వచ్చారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కణ



అనకాపల్లి, న్యూస్‌లీడర్: దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతిదేవి విగ్రహాలతో పాటు శ్రీ ఆంజనేయస్వామి చరిత్రను తెలియజేసే విగ్రహాలను కమిషనర్ హరినారాయణన్ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఆలయ మర్యాదలతో కమిషనర్ హరినారాయణన్‌కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈల పాట గాయకుడు విజయ్‌బాబు, స్వర్ణకంకణదార గ్రహీత శిల్పి విల్లూరి పరమేశ్వరరావులను ఈ సందర్భంగా కమిషనర్ హరినారాయణన్, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, అర్బన్ జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర, ధర్మకర్తలు సూరే సతీష్, రీసు అప్పలాచారి, పీలా అచ్యుతరామారావు, బూడిద అప్పారావు, అర్చకులు పులకండం గిరిబాబు, పులకండం ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఆధునీకరణకు చర్యలు

యువత పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

ఎంపీ కంభంపాటి హరిబాబు



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని ఎంపీ కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. ఈమేరకు ఆర్అండ్‌బి కూడలి వద్ద ఉన్న మారియట్ హోటల్‌లో నిర్వహించిన అవగహన సదస్సులో పాల్గొన్న ఆయన ఆయన ఈసందర్భంగా మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం చిన్న పరిశ్రమల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడుతుందన్నారు. విద్యార్థులే పరిశ్రమల ఏర్పాటు చేసు కునే విధంగా ప్రభుత్వం పలు అవకశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థి దశ నుండే పరిశ్రమల ఏర్పాటుకు ఆశక్తి చూపితే భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడే అవకాశ ముందన్నారు. ముఖ్యంగా మనభారత దేశంలో తయా రుకాబడిన వస్త్రాలు, నిత్యావసర వస్తువులు, కూరగా యలు, పండ్లకు విదేశాల్లో మంచి డిమాండ్ వుందని అన్నారు. నాణ్యమైన కూరగాయలు, పండ్లు నిల్వ వుంచే విధంగా విజయనగరం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసేవిధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : ఇటీవల ఊర్వశి కూడలి వద్ద జరిగిన రోడ్ ప్రమాదం మరవక ముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. కేవలం అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రోషణి (7) అనే చిన్నారి మృతి చెందగా మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో జరిగిన రోడ్ ప్రమాదంలో కంది కట్ల గౌతమ్ (19) మృతి చెందాడు. ప్రమాదానికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కంచరపాలెం, అశోకనగర్ ప్రాంతానికి చెందిన గౌతమ్ మంగళవారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై ఐటిఐ కూడలి ప్రధాన రహదారిపై వెళ్తున్న సమయంలో ఊర్వశి కూడలి వద్దకు చేరుకునే సరికి అటుగా వెళ్తున్న పాద చారునికి ఢీ కొనడంతో గౌతమ్ తలకి తీవ్ర గాయలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో గాయపడ్డ మరో వ్యక్తికి స్థానికులు కేజిహెచ్‌కు తరలించారు. ఘటన స్థలాన్ని కంచరపాలెం సిఐ చంద్రశేఖర్, కంచరపాలెం ట్రాఫిక్ సిఐ జి.శ్రీనివాసరావు పరిశీలించారు.

బీఆర్‌టీఎస్ రహదారిపై ఎన్ని ప్రమాదాలు జరిగిన ట్రాఫిక్ పోలీసులు తీరు మారదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వారం గడవక ముందే బీఆర్‌టీఎస్. రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. బీఆర్‌టీఎస్ రహదారి పనులు పూర్తి కాకపోవటం వలనే నిత్యం రహదారి ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, మరో ప్రక్క ట్రాఫిక్ పోలీసులు కనీసం బీఆర్‌టీఎస్ రహదారి వైపు కన్నెత్తైనా చూడటం లేదని కేవలం ప్రమాదాలు జరుగుతున్న సమయంలోనే ట్రాఫిక్ పోలీసులు దర్శనమిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీఆర్‌టీసీ నిర్మాణ పనులను పూర్తిగావించి ప్రమాదాల భారిన పడకుండా స్థానికులను కాపాడలని కోరుతున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
గురువారం 15-2-2018

16న బీఎస్ఎన్ఎల్ అదాలత్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 16న డాబాగార్డెన్స్ బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో టెలికం అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ నిళిని వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 31వ తేదీ వరకు నమోదు చేసుకున్న ఫిర్యాదులు ఈ అదాలత్‌లో పరిగణించనున్నట్లు ఆయన తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల పునర్నియామకం వద్దు



రైల్వే అధికారులకు వినతిపత్రం అందిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : భారత రైల్వేలో ఉద్యోగ విరమణ చేసిన వారిని తిరిగి నియమించుకునేందుకు వీలుగా జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు డీవైఎఫ్ఐ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డీఆర్ఎం కార్యాలయంలోని అధికారులకు వినతి పత్రం అందజేసారు. దేశంలో నిరుద్యోగులు ఉపాధి కోసం తిప్పలు పడుతుంటే ఉద్యోగ విరమణ చేసిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించడం దారుణమాని ఆయన అన్నారు. విభజ చట్టంలో ఇచ్చిన హామీ మేరకు విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

అంతర్జాతీయ స్థాయికి విశాఖ హాకీ క్రీడాకారుడు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి బట్టు పృధ్వీరెడ్డి(14) 55వ జాతీయ రోలర్, ఇన్‌లైన్ హాకీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం గెలుపొందాడు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించే శిబిరంలో శిక్షణ పొందిన పృధ్వీరెడ్డి ఆంధ్రప్రదేశ్ రోలర్ ఇన్‌లైన్ హాకీ జట్టులో భాగస్తుడయ్యాడు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ బిజూబేబి మాట్లాడుతూ విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా చదువుతో పాటు క్రీడల్లో కూడా వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

మాతృభాషలోనే విద్యాబోధన జరగాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని, మాతృభాషలో పాఠశాల విద్య చదివితే విద్యార్థులకు మంచి అవగాహన కలుగుతుందని విద్యా వికాస్ వేదిక కన్వీనర్ టీఆర్. అంబేద్కర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత స్థాయికి వెళ్లేకొద్ది ఏ భాషలో అయినా చదివేందుకు కావలసిన విజ్ఞానం అందుతుందని ఎన్నో మాతృభాషా పరిరక్షణ సంస్థలు, మేధావులు చెబుతున్నారని ఆయన తెలిపారు. మనపక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక, కేరళాలలో మాతృభాషలోనే బోధన కొనసాగుతుందని ఆరాష్ట్రాలు విద్యారంగంలో మనకంటే ముందున్నాయని ఆయన అన్నారు. పాలకులకు పేదల మీద ప్రేమ వుంటే పెరిగిన జనాభాకి అనుగుణంగా పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల మూసివేత

విజయనగరం, న్యూస్‌లీడర్ : విజయనగరం జిల్లాలో 2017-2018 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు గాను ధాన్యం దిగుబడి అంచనా పూర్తి అయిన సందర్భంగా జిల్లాలో వున్న అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీచేసినట్టు ఏపీ పౌరసరఫరాల శాఖ ఒక ప్రకటలో తెలిపారు.

ఘనంగా త్రిమూర్తి శివ జయంతి ఉత్సవాలు



మాట్లాడుతున్న కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం, న్యూస్‌లీడర్: ఈ జగత్ అంతా శివమయమని, పంచ భూతాలు, సూర్యచంద్రులు ఇలా మనలను పెంచి పోషించేవన్నీ ఈశ్వరుని విశ్వరూపమని శాసన మండలి సభ్యులు, వైసీపీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కొలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శివరాత్రి సందర్భంగా పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ప్రజాపతి బ్రహ్మకుమారీస్ ఐశ్వర్య విశ్వ విద్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన 82వ త్రిమూర్తి శివ జయంతి ఉత్సవాలలో కొలగొట్ల ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశ్వరుడు సర్వదేవతా స్వరూపడని అష్ట సిద్ధులు, నవ నిధులు ఈశ్వరుని చెంతనే ఉన్నాయన్నారు. పరమాత్మ చెప్పిన జ్ఞానామృతాన్ని ప్రతీ ఒక్కరూ అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజయోగిని బీకే అన్నపూర్ణ, బ్రహ్మకుమారీస్, ఎంకె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చీటింగ్ కేసులో ఆరుగురి వ్యక్తుల అరెస్టు

రామభద్రపురం, న్యూస్‌లీడర్ : చీటింగ్ కేసులో ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశామని ఎస్ఐ డిడి నాయుడు తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మహిమ గల చెంబు ఉందని వీరు నెల్లూరు వాసి కె.శేషగిరిని మోసం చేశారన్నారు. ఈ చెంబు విలువ రూ.1 కోటి 13 లక్షలని వారు నమ్మబలికారన్నారు. నెల్లూరి వాసి నుంచి రూ.13 లక్షలు వసూలు చేశారన్నారు. దీంతో కె.శేషు, రవి, శ్రీపతికౌసల్య, మోహనరావు, దాసు, ఎ.నాగును రాజాం రోడ్డులో అరెస్టు చేశామని చెప్పారు. వీరి వద్ద నుండి రూ.1 లక్ష నగదు, చెంబును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఆయనతో పాటూ కానిస్టేబుల్ తిరుపతిరావు, శ్రీనివాసరావు ఉన్నారు.

వైఎస్ఆర్ ఎంపీల రాజీనామాలతో టీడీపీలో కలవరం

వైఎస్ఆర్ సీపీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కాంతారావు

ఏయూ,న్యూస్‌లీడర్ : బడ్జెట్ నిధులలో కేంద్రప్రభుత్వం ఏపికి ప్రత్యేక హెూదా ప్రకటించకపోగా ప్రత్యేక ప్యాకేజికి చట్టబద్దత కల్పించకపోవడం శోచనీయమని వై.యస్.ఆర్.విద్యార్థి రాష్ట్ర కార్యదర్శి బి.కాంతారావు అన్నారు.వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి జరిగిన అన్యాయాన్ని గురించి పార్లమెంట్ సభ్యులతో ఏప్రియల్ లో రాజీ నామాలకు సిద్దమవ్వటాన్ని స్వాగతి స్తున్నట్లు వై.యస్.ఆర్.విద్యార్థి పేర్కొం ది.నేడు ఏ.యులోని జ్యోతిరావుపూలే విగ్రహంవద్ద ప్రత్యేకహెూదాపై విద్యా ర్థులతో ప్రత్యేక హెూదా-ఆంధ్రులహక్కు పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి విభాగ నాయకులు కాంతరావు మాట్లాడుతూ, కేంద్రం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో దేన్ని కూడా నిలుపుకోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు,ప్రధాని మోది ఆంధ్ర రాష్ట్ర ప్రజలను దారుణంగా వంచిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్రాభివృద్ధికి 15 ఏళ్ళ పాటు ప్రత్యేకహెూదా కావాలని డిమాండును తుంగలో తొక్కేశారన్నారు.తెలుగుదేశం పార్టి నాయకులు ప్రజలను ప్రత్యేకహెూద-ప్రత్యేక ప్యాకే జి ఒకటేనని నమ్మించి నట్టేట ముం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ఇపుడే ఏదో ప్రజలకు అన్యాయం జరిగినట్లు పార్లమెంటు సభ్యులతో ప్రచారం చేస్తున్నట్లు ధ్వజ మెత్తారు. అమరావతి రాజధానిగా ప్రకటించి నపుడే ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. కేంద్రం ఇటీవలెప్రకటించిన బడ్జెటిల ప్రత్యేక ప్యాకేజి, ఉన్నతవిద్యకునిధులు,రైల్వేజోన్,ఏయిమ్స్,కడపఉక్కుకర్మాగారం,రాజధాని నిర్మాణానికి అయ్యేపూర్తి నిధులు,పోలవరం వంటి అంశాల ప్రస్తావన బడ్జెట్లో లేకుండ చేయడం సిగ్గుచేటన్నారు.భవిష్యత్తును తెలుసుకోకుండానే బ్రహ్మాం డమన్న చంద్రబాబు మాజి కేంద్ర మంత్రి, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయడు, ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీలను సన్మానించటం ఆంధ్రరాష్ట్ర ప్రజలు చేసుకున్న దుర దృష్టమన్నారు. ఎక్కడైనా భారతీయ జనతా పార్టీ, టీడీపీ నాయకులు కనిపిస్తే ప్రత్యేకహెూదాపై నిలదీయాలన్నారు.ఏపికి కేంద్రమంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించిన ప్యాకేజిని స్వాగతించిన బీజేపీ నాయకులకు అసలు ప్యాకేజి అంటే ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. పార్లమెంట్ సాక్షిగా ఏపి అభివృదిధికి ఇచ్చిన హామీని ఎన్.డి.ఏ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మొహం చాటేసినట్లు దుయ్యబట్టారు. ఎన్నాళ్ళు పరిపాలన సాగిందనేది కాదని.. ప్రజలమనన పొందామనేది ముఖ్యమన్నారు. విభజన జరిగిన రాష్ట్రాన్ని విస్మరించి హెూదా మరియు ముందస్తు ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు కేంద్రం పారిశ్రామిక రాయితీలు ఇస్తున్నారన్నారు. ఒకసారి ప్రత్యేకహెూదా వస్తే చంద్రబాబు పరిశ్రమల ఏర్పాటు కోసం విదేశాలు తిరగాల్సిన అవసరం ఉండదన్నారు. ఇప్పటికి 16 సార్లు విదేశాలకు,29 సార్లు ఢిల్లికి వెళ్ళి వచ్చిన సి.ఎం వల్ల ప్రజలకు ఒరిగిందేమిటన్నారు. హెూదా వస్తే కేంద్రానికి జి.యస్.టి పన్ను కొంత కాలం వరకట్టాల్సి నఅవసరం ఉండదన్నారు. ప్రత్యేకహెూదా సాధించే వరకూ నిరంతర పోరాటం చేస్తూనే ఉంటామని విద్యార్థులందరు ఉద్యమాలకుసిద్దపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో భాగంగా తుల్లిచంద్రశేఖర్,డా.మోహన్,జానకి రామ్, భుజంగరావు, కుమారస్వామి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో డివైన్ టచ్ విద్యార్థుల ప్రతిభ

మధురవాడ, న్యూస్‌లీడర్ ఇటీవల మధురవాడ మిథిలాపురి కాలనీలో గల మినీ ఇండోర్ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఇస్కాన్ అనుబంధ విద్యాసంస్థ డివైన్‌టచ్ ప్లే స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్‌షిప్‌లలో పాల్గొని తమ ప్రతిభను కనబరచి ఎం.కృతి బంగారు పతకాన్ని, బి.వైష్ణవి బ్రాంజ్ పతకాన్ని, ఎం. శంతన్ బ్రాంజ్ పతకాన్ని, ఎం.ప్రయాజ్ఞ చరిష్‌తేజ్ బ్రాంజ్ పతకంతో పాటు ప్రశంసా పత్రాలను పొందా రు. వీరికి కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్)లో గొప్ప శిక్షకునిగా పేరుగాంచిన ఎ.మాకరాజు కరాటే శిక్షణ ఇచ్చారు. పత కాలను సాధించిన విద్యార్థులను డివైన్ టచ్ ప్లే స్కూల్ ప్రిన్సిపల్ నేహాదాస్, ఇస్కాన్ పిఆర్ఓ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ అధ్యాపక బృందం అభినందించారు. భవిష్య త్తులో మరిన్ని పతకాలను సాధించాలని ఆశీర్వదించారు.



పతకాలు సాధించిన విద్యార్థులు



వాక్‌థాన్ చేస్తున్న ఉద్యోగులు

హెచ్‌పీసీఎల్‌లో వాక్‌థాన్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: చమురు, సహజ వాయువుల పొదుపు ఉద్యమంలో భాగంగా హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ (హెచ్‌పీసీఎల్) సంస్థ 'సక్షమ్' పేరిట ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది. సంరక్షణ్ సమతా మహెూత్సవ్ 2018గా న్యూ బ్లాక్ టెర్మినల్ వద్ద బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు వాక్‌థాన్ ను నిర్వహించారు. చమురు, సహజ వాయువులను పొదుపుగా వినియోగించడంపై ప్రజలకు అవగాహన కలిగించే ఉద్దేశంతో ఈ కార్యక్ర మం చేపట్టినట్లు హెచ్‌పీసీఎల్ వర్గాలు వెల్లడించాయి.

31వ వార్డులో సంజీవయ్య జయంతి ఉత్సవం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదర సంజీవయ్య జయంతి సందర్భంగా 31వ వార్డు కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం పేద మహిళలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38 ఏళ్లకే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షులుగా కూడా పనిచేశారని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న తక్కువ కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, వంశధార ప్రాజెక్టుకి కూడా ఆయన శంకుస్థాపన చేశారని అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని ఈ సేవా కార్యాక్రమం చేపట్టామని అన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు ప్రోత్సాహంతో చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మహిళా నేతలు మధుర, రాజు, బేబీ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు బియ్యం పంపిణీ చేస్తున్న గోపాల్‌రెడ్డి

రెండు పంటలకు నీరందించడం అసాధ్యం

- ఎమ్మెల్యే కూన బహిరంగ చర్చకు రావాలి
- చింతాడ రవికుమార్

ఆమదాలవలస, న్యూస్‌లీడర్: శ్రీకాకుళం శాసనసభ్యుడు కూన రవికుమార్ ప్రకటించిన విధంగా వంశధార, నారాయణపురం ఆయకట్టు కింద ఉన్న వ్యవసాయ భూములకు రెండు పంటలకు నీరు అందివ్వడం సాధ్యంకాదని ఆముదాలవలసకు చెందిన చింతాడ రవికుమార్ అన్నారు. ఈ అంశంపై తనవద్ద పూర్తి సమాచారంతో కూడిన ఆధారాలు ఉన్నాయని చెబుతూ, శాసనసభ్యుడు కూన రవికుమార్ బహిరంగ చర్చకు రావాలని సవాలు చేస్తూ బహిరంగ లేఖ రాశారు. నదుల అనుసంధానం ద్వారా 2018 సంవత్సరం నుంచి రెండు పంటలకు నీరందిస్తామని చెబుతున్న కూన రవికుమార్ ముందుగా శ్రీకాకుళం జిల్లాలోని నదులు, కాలువలు, ఆయకట్టులు, వాటి సామర్థ్యం, ఆయకట్టు భూముల విస్తీర్ణం, నీటి పారుదల పరిస్థితులను అధ్యయనం చేసి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన కీలక సాంకేతిక అంశాలను ప్రస్తావించారు. వంశధార జలాల్లో ఆంధ్ర వాటా 35 టీఎంసీలు రబీ పంటకు కేటాయిస్తే ప్రధానమైన ఖరీఫ్ సీజన్‌కు సుమారు రెండు లక్షల ఎకరాలకు అవసరమైన 28 టీఎంసీల నీటిని కేటాయించడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. వర్షాలు విస్తారంగా కురిసే ఖరీఫ్ సీజన్లోనే ఆయకట్టు చివరి భూములకు నీరందించే పరిస్థితి లేదని, వర్షపాతం అంతంత మాత్రంగా ఉండే రబీ సీజన్లో ఎలా సాధ్యమవుతుందని అడిగారు. వంశధార నీటిని నారాయణపురం ఆయకట్టుకు అందించేందుకు కేంద్ర జలవనరుల సంఘం ఉందా అని సూటిగా ప్రశ్నించారు. అన్ని అంశాలను పరిశీలించకుండా రెండు పంటలకు నీరందిస్తామంటూ బాధ్యతారహితంగా ప్రకటన చేయడంతో రైతులు రెండో పంటకు సిద్ధమవుతారని, తద్వారా తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. లేఖలో శ్రీకాకుళం జిల్లాలోని నదులు, కాలువలు, ఆయకట్టులు, నీటి సామర్థ్యాలకు సంబంధించిన మొత్తం వివరాలను పొందుపరిచానని, వీటిని పరిశీలించిన అనంతరం కూన రవికుమార్ తనతో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని చింతాడ రవికుమార్ సవాలు విసిరారు.

కోడి పందేలు, గొలుసు దుకాణాలపై పోలీసుల దాడులు

విజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లా ఎస్పీ జి.పాలరాజు ఆదేశాలతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, కౌంటరు ఇంటెలిజెన్సు పోలీసులు జిల్లా వ్యాప్తంగా పేకాట, పశువుల అక్రమ రవాణాదారులు, గొలుసు దుకాణాలపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. జామి మండలంలో కోడి పందేలు ఆడుతున్న ముగ్గుర్ని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.3,160 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను జామి పోలీసులకు అప్పగించారు. విజయనగరం పట్టణం పిడబ్ల్యు మార్కెట్‌లో ఖైనీలు, గుట్కాలు విక్రయిస్తున్న ఒక వ్యక్తిని స్పెషల్ బ్రాంచ్‌పోలీసులు అదుపులోకి తీసుకొని, వారి నుండి రూ.40వేలు విలువ కలిగిన ఖైనీ, గుట్కాలను స్వాధీనం చేసుకొని 1వ పట్టణ పోలీసులకు అప్పగించారు. గజపతినగరంలో ఖైనీలు, గుట్కాలు విక్రయిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.2వేలు విలువ చేసే ఖైనీ, గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. కొత్తవలస శివార్లలో పేకాట ఆడుతున్న 12మందిని స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకొని, రూ. 67,020ను స్వాధీనం చేసుకున్నారు. పార్వతీపురం నుండి పెదమానాపురం వ్యాను లారీలో అక్రమంగా తరలిస్తున్న 27 పశువులను, ఒక వ్యక్తిని స్పెషల్‌బ్రాంచ్ పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు పెద మానాపురం పోలీసులు అదుపులోకి తీసుకొని, వారిపై కేసు నమోదు చేశారు. కొమరాడ మండలంలో గొలుసు దుకాణం ద్వారా మద్యం విక్రయిస్తున్న ఒకరిని అరెస్టు చేశారు. గజపతినగరం నుండి అక్రమంగా తరలిస్తున్న 2250 కిలోల ప్రజా పంపిణీ బియ్యాన్ని స్పెషల్ బ్రాంచ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



శివరాత్రి సందర్భంగా 6,7 వార్డులలో సముద్ర స్నానానికి వచ్చిన భక్తులకి ప్రసాదం,మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లు వెలగపూడి రామకృష్ణబాబు పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో పోతనరెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అక్కరబోయిన రాంబాబు, ఉమ్మిడి దాసు తదితరులు పాల్గొన్నారు

-న్యూస్‌లీడర్, విశాఖపట్నం

వైఎస్ఆర్ సీపీ క్యాలెండర్ ఆవిష్కరణ



మల్కాపురం జీవీఎంసి 45 వార్డు ఏకేసీ కాలనీ బుధవారం వైస్సార్ .సీపీ కార్యాలయం తో వైస్సార్ సీపీ క్యాలెండరు వైస్సార్ సీపీ 45 వార్డు అధ్యక్షుడు గుంద్రాపు .నాగేశ్వరరావు ఆవిష్కరించారు .అనంతరం అయన మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర నికి రావలసిన నిధులు అన్ని కేంద్రం ఇస్తుంది అని ప్రజలను మభ్యపెట్టి నిద్రపోయిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎన్నికలు దగ్గర రావడం తో ఇప్పుడు సరికొత్త నాటకానికి తెర తీసి ,కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని మేము వాటిపైన పోరాడుతున్నాం అని తెలుగు ప్రజలను మోసం చేయడం సరి కాదు చంద్రబాబు నాయుడు అని 45వ వార్డు అధ్యక్షుడు నాగేశ్వరరావు అన్నారు . ఈ కార్యక్రమంలో వారాది నారాయణరావు, గేదల రమణ, అన్నిపు సూర్యనారాయణ ,సోమాదుల సురేష్ , కేబుల్ రాజు ,కొట్యాన రవి, దుర్గ , వెంకట ప్రసాద్ ,కాంతారావు ,సురిబాబు, ఎన్.శివ, ఎ .రమణ ,జె .శివ, పాల్గొన్నారు

సీపీఎం రాష్ట్ర కమిటీకి జిల్లా నుంచి ఆరుగురు ఎన్నిక



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సీపీఎం రాష్ట్ర కమిటీకి విశాఖ జిల్లా చెందిన ఆరుగురు నాయకులు ఎన్నికయ్యారు. వీరిలో సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శులు ఎంఎఎస్.శర్మ, సిహెచ్.నర్సింగరావు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా తిరిగి ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, అరకు డివిజన్ కార్యదర్శి కిల్లో సురేంద్ర, గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు తిరిగి ఎన్నిక కాగా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ప్రభావతి కొత్తగా రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు.

దళితవాడల అభివృద్ధే ధ్యేయం

బొబ్బిలి, న్యూస్‌లీడర్ : దళిత వాడాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి తమ్మిరెడ్డి దామోదరరావు అన్నారు. మడలంలోని గొంగడవలసలోని దళిత కాలనీలో దళితతేజం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వీధిలో పర్యటించి సమస్యలు, సౌకర్యాలను పరిశీలించారు. ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దళిత వాడలలోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. దళిత వాడల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దళిత వాడలో సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యం ఇప్పటికే కల్పించామన్నారు. దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఎస్సీ కార్పొరేషన్‌ద్వారా రుణాలు అందిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి బి. సూర్యనారాయణ, సర్పంచ్ జి శ్రీనివాసరావు, ప్రవీణ్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టు కేంద్రం దగ్ధం

గరివిడి, న్యూస్‌లీడర్ : పట్టణంలోని ఇంధిరానగర్ కాలనీలో సంభవించిన అగ్ని ప్రమాదంలో వర్మీ కంపోస్టు కేంద్రం దగ్ధమైంది. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. పక్కనే ఉన్న నీలగిరి తోటల్లో అగ్గి రాజుకోవడంతో ఆ నిప్పులు ఎగిరి వర్మీ కంపోస్టు యూనిట్‌పై పడి కాలిపోయి ఉంటుందని స్థానికులు అనుమానిస్తున్నారు. కాగా రూ.9 లక్షలు అంచనా వ్యయంతో గత ఏడాది ప్రారంభించిన ఈ కేంద్రానికి ఇప్పటికే రూ.3 లక్షల వరకూ ఖర్చు చేశారు. సిమెంట్ స్థంభాలపై తాటాకులతో వేసి నిర్మించారు. నిర్మించిన షెడ్ మొత్తం కాలిపోయిందని ఆస్తినష్టం సుమారుగా రూ.3 లక్షలు ఉంటుందని ఎంపిడిఓ అన్నపూర్ణదేవి చెప్పారు. లోపల ఉన్న వర్మీకంపోస్టు సామాగ్రి కాలిపోయినట్లు చెప్పారు. వర్మీకంపోస్టు దగ్ధమవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు.

చుక్కపేటలో మూడిళ్లు దగ్ధం

దత్తిరాజేరు, న్యూస్‌లీడర్ : మండలంలోని చుక్కపేటలో జరి గిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన మంగళగిరి సన్యాసప్పదు, కృష్ణ, తిరుపతికి చెందిన మూడిళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో మూడు కుటుంబాలకు చెందిన లక్షా 60వేల నగదు కాలి బూడిదయ్యింది. తిరుపతి భార్య గౌరీ దేవునికి దీపం పెట్టి బయటకు వెళ్లిన సమయంలో ఎలుకలు దీపాన్ని ఈడ్చుకు పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబు తున్నారు. గజపతి నగరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

రెండు బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

తెర్లాం, న్యూస్‌లీడర్ : మండలంలోని రాజాం- రామభద్రపురం రోడ్డు చినపాలవలస జంక్షన్ వద్ద రెండు బైకులు ఢీకొని ముగ్గురు గాయాల పాలయ్యారు. వివరాలిలా ఉన్నాయి. పాములవలసకు చెందిన బడే సూర్యనారాయణ వెళుతుండగా జరిగిన ఈ ప్రమాదంలో ఆయన చెయ్యి విరిగిపోగా వెలగవలసకు చెందిన మీసాల అప్పలనాయుడుకు కాలు విరిగింది. అదే గ్రామానికి చెందిన చేపేన కన్నయ్యకు స్వల్ప గాయాల య్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో రాజాం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాలుష్యం తగ్గింపునకు జర్మనీ వినూత్న ఆలోచన

అందరికీ ఉచిత ప్రయాణం



20 పట్టణాల్లో ప్రమాద స్థాయికి చేరిన కాలుష్యం

డీజిల్ వాహనాలను నిషేధించే ఆలోచన

జర్మనీ : పెరిగిపోతున్న కాలుష్య మహమ్మారికి బ్రేక్ వేసేందుకు జర్మనీ ఓ వినూత్నమైన ఆలోచన చేసింది. ప్రజలందరికీ ప్రభుత్వ రవాణా వ్యవస్థలో ఉచిత ప్రయాణం కల్పించాలన్నది ప్రతిపాదన. దీనివల్ల వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గిపోతుందన్నది ఆలోచన. 20 ప్రముఖ పట్టణాల్లో నైట్రోజన్ ఆక్సైడ్ స్థాయి యూరోపియన్ ప్రమాణాలను మించిపోవడం అక్కడి ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. 2020 వరకు ఈ కాలుష్యాన్ని నిరోధించలేని పరిస్థితి కూడా ఉంది. పట్టణ వాయు నాణ్యత నియంత్రణలో విఫలమవుతున్నం దుకు జర్మనీపై యూరోపియన్ యూనియన్ చర్యలు తీసుకునే అవకాశం ఉండడంతో, దీనికి నిరోధంగానే జర్మనీ సర్కారు తాజా ప్రతిపాదన చేసింది. ఉచిత రవాణా సౌకర్యం వల్ల అయ్యే వ్యయాలపై ఇప్పటికైతే స్పష్టత లేదు. అవసరమైతే మున్సిపాలిటీలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భారాన్ని పంచుకుంటాయని అక్కడి ప్రభుత్వ ప్రకటన స్పష్టం చేసింది. నైట్రోజన్ ఆక్సైడ్ స్థాయిలు పెరిగిపోయిన పట్టణాల్లో డీజిల్ వాహనాలను నిషేధించే ఆలోచన కూడా చేస్తోంది.

పవన్‌కు నటన రాదు..

రేవంత్ మాలో ఇమడలేరు

మీడియాతో కిషన్‌రెడ్డి చిట్‌చాట్



హైదరాబాద్: ఇప్పటికిప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని భాజపా శాసనసభ పక్ష నేత జి.కిషన్ రెడ్డి అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం అనంతరం పాత్రికేయులతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తన మనసులో మాటల్ని బయటపెట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంతో దూప్ ఫైటింగ్ చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తామే బలమైన శక్తిగా ఎదుగుతామన్నారు. ఇందుకోసం మార్చి నుంచి ఉధృతంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. పాదయాత్ర కూడా చేయాలనే ఆలోచన ఉందన్నారు. ఈ విషయంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బుధవారం జరగనున్న రాష్ట్ర పార్టీ కోర్ కమిటీ సమావేశంలో అమిత్ షా టూర్‌పై చర్చిస్తామన్నారు. ఇప్పట్నుంచి అమిత్ షా తరచూ తెలంగాణలో పర్యటిస్తారని, కర్ణాటక ఎన్నికలకు వచ్చిన ప్రతిసారీ తెలంగాణకు వస్తారని చెప్పారు. భాజపాతో తెంచుకోవాలనుకుంటే చంద్రబాబుకే ఎక్కువ నష్టమన్నారు. రేవంత్ రెడ్డి భాజపాలో ఇమడగలిగే వ్యక్తి కాదన్నారు. తమ పార్టీలో క్రమశిక్షణ చాలా ఎక్కువగా ఉంటుందని, వ్యక్తిగత దూషణలకు పార్టీలో తావుండదని కిషన్‌రెడ్డి అన్నారు. నాగం జనార్ధన్ రెడ్డికి తమ పార్టీ చాలా ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. భాజపా సంప్రదాయం కాకున్నా నాగంకు, ఆయన కుమారుడికి గత ఎన్నికల్లో టికెట్లు ఇచ్చామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురించి ప్రస్తావిస్తూ.. ఆయనకు నటనే సరిగ్గా రాదని, పవన్ హావభావాలు చూస్తే నవ్వొస్తుందన్నారు. అలాగే, పవన్ రాజకీయ నాయకుడుగా పనికిరారని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తన దృష్టిలో పవన్ కల్యాణ్ కన్నా ఆయన అన్నకొడుకు వరుణ్ తేజ్ మంచి నటుడు అని అభిప్రాయపడ్డారు. సినీ విమర్శకుడు కత్తి మహేష్ లాంటి వాళ్ళను మీడియానే పైకి లేపిందన్నారు.

పకోడీల అమ్మకానికి స్థలం కావాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నిరుద్యోగ యువత పకోడీలు అమ్ముకునేందుకు వీలుగా నగర పరిధిలో కొంత వ్యాపార స్థలాన్ని కేటాయించాలని మహారాష్ట్ర నాగపూర్ లోని కాంగ్రెస్ కార్పొరేటర్ సందీప్ సహారే స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ను కోరారు. అంతే కాకుండా నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ స్థలం ఇవ్వలేని పక్షంలో తమ కార్యకర్తలు ఉద్యమం చేపడతారని ఆయన హెచ్చరించారు. ఇటీవల ప్రధాని నరేంద్రమోదీ తన ప్రసంగంలో పకోడీలు అమ్ముకోవడం కూడా ఒక రకంగా ఉపాధి కల్పన కిందే వస్తుందని పేర్కొన్న నేపథ్యంలో ఈ పరిస్థితి చోటుచేసుకుంది.

పీఎన్‌బీలో భారీగా మోసపూరిత లావాదేవీలు

ముంబై : పంజాబ్ నేషనల్ బ్యాంకు ముంబై బ్రాంచిలో భారీగా మోసపూరిత లావాదేవీలు చోటుచేసుకున్నాయి. తన బ్యాంకులో దాదాపు రూ.11,359 కోట్లకు పైగా విలువైన మోసపూరిత లావాదేవీలను గుర్తించినట్టు పంజాబ్ నేషనల్ బ్యాంకు బీఎస్‌ఈ ఫైలింగ్‌లో పేర్కొంది. కొంతమంది అకౌంట్ హోల్డర్స్ ప్రయోజనార్థం ముంబైలోని తమ ఒక బ్రాంచులో ఈ మోసపూరిత లావాదేవీలు జరిగాయని తెలిపింది. ఈ నగదును ముంబై బ్రాంచు నుంచి విదేశాలకు పంపినట్టు తెలిసింది. ఈ లావాదేవీల ఆధారంగా విదేశాల్లోని వినియోగదారుల బ్యాంకు అకౌంట్లకు నగదును పంపినట్టు కనిపిస్తున్నాయని పేర్కొంది. ఈ విషయాన్ని ఇప్పటికే లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు విచారించడం ప్రారంభించాయని పీఎన్‌బీ తెలిపింది. పారదర్శకతమైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకే బ్యాంకు కట్టుబడి ఉందని పీఎన్‌బీ చెప్పింది. ఈ వార్తల నేపథ్యంలో పీఎన్‌బీ బ్యాంకు షేరు భారీగా పడిపోయింది. దాదాపు 6 శాతం ఈ బ్యాంకు షేరు క్షీణించింది.

వాలంటైన్స్ డే- మూతపడ్డ పార్కులు



హైదరాబాద్: ప్రేమికుల దినోత్సవం (వాలంటైన్స్ డే) సందర్భంగా హైదరాబాద్‌లో పార్కులు మూసివేశారు. ప్రేమ జంటలు కనిపిస్తే పెళ్లిళ్లు చేస్తామని భజరంగ్ దళ్ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. అంతేకాకుండా నగరంలోని పలు ప్రాంతాల్లో భజరంగ్ దళ్? కార్యకర్తలు బుధవారం ఆందోళనకు సిద్ధమయ్యారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా మారువేశాల్లో షీ టీమ్స్ నిఘా పెట్టాయి. అంతేకాక పార్కులు, హోటల్స్, పబ్బులు, బార్ల వద్ద పోలీస్ బందోబస్తు పెరిగిపోయింది. నగరంలో హుస్సేన్ సాగర్, నెక్లెస్ రోడ్డులో పోలీసులు బందోబస్తును పెంచారు. మరోవైపు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

అగ్గిపెట్టె ఇవ్వలేదని మాజీ సైనికాధికారి హత్య

పుణె: మహారాష్ట్రలోని పుణె నగరంలో దారుణం చోటుచేసుకుంది. అగ్గిపెట్టె ఇవ్వలేదన్న కారణంగా ఆర్మీ మాజీ అధికారిని దారుణంగా కొట్టి చంపాడో దుండగుడు. ఫిబ్రవరి 1న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి 21 ఏళ్ల నిందితుడిని పుణె పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. 67 ఏళ్ల కెప్టెన్ రవీంద్రకుమార్ బాలి డా.కొయాజి రోడ్‌లో తన క్యాంపు ఏరియాకు సమీపంలో టెంట్ వేసుకొని ఒంటరిగా నివసిస్తున్నాడు. రాబిన్‌సన్ ఆంటోనీ అనే 21 ఏళ్ల యువకుడు ఫిబ్రవరి 1న తన స్నేహితుడితో కలిసి నగర శివారులో మద్యం సేవించి రాత్రి ఇంటికి ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. అయితే కొయాజి రోడ్‌లో వీరి వాహనం పెట్రోల్ అయిపోవడంతో ఆగిపోయింది. ఈ సమయంలో అతని స్నేహితుడు బండి తోస్తుండగా.. రాబిన్‌సన్ సిగరెట్ కోసం అక్కడ రోడ్డు పక్కనే టెంట్‌లో ఉన్న బాలిని లేపి అగ్గిపెట్టె అడిగాడు. అగ్గిపెట్టె లేదని చెప్పడంతో మద్యం మత్తులో కోపంతో పక్కనే ఉన్న సిమెంట్ ఇటుకతో బాలి తలపై మోదాడు. రాబిన్‌సన్ స్నేహితుడు అతన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పటికీ నిందితుడు ఆగలేదు. తలపై తీవ్రంగా కొట్టడంతో బాలి మృతి చెందాడు. అనంతరం రాబిన్‌సన్ ఈ ఘటన గురించి తన స్నేహితులకు ఫోన్‌లో చెప్పి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకొని పుణె నుంచి ముంబయికి పారిపోయాడు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బాబూ! వేదాలు వల్లించొద్దు

మీ స్వార్థం కోసం పవన్‌ను బలిచేయడం న్యాయమా?

చరిత్రలో చెడ్డవారిగా మిగిలిపోవద్దు

టీడీపీ ఎంపీలు, మంత్రులతో రాజీనామా చేయించండి

సీఎంకు ముద్రగడ లేఖ



అమరావతి : కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. తమ పరపతి కాపాడు కోవడం కోసం ప్రత్యేక ప్యాకేజీ ఉద్యమాన్ని పవన్ కల్యాణ్ మీద వేసి బలిచేయడం న్యాయమా అని ప్రశ్నించారు. ఇప్పటికే పవన్ కల్యాణ్‌ను బీజేపీ నాయకులకు దూరం చేశారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రయోజనాల కోసం రోడ్డెక్కాలని సూచించారు. తిరుపతి సభలో ఆంధ్రప్రదేశ్‌కు పదిహేనేళ్ళ ప్రత్యేక హెూదా కావాలని అన్న చంద్రబాబు, ఓటుకు నోటు కేసులో రాజీ పడి ప్రత్యేక ప్యాకేజీకి అంగీకరించారని విమర్శించారు. ఎన్నికల హామీల అమలు గురించి తాను, ఇతర బీజేపీ నేతలు ప్రశ్నిస్తే వైఎస్ జగన్‌కు అమ్ముడు పోయారని ఎదురు దాడి చేయడం తెలుగుదేశం నాయకులకు అలవాటుగా మారిందంటూ మండిపడ్డారు. ప్రత్యేక హెూదా, విభజన హామీలు రాష్ట్రానికి తేవాలంటే వైఎస్ జగన్, పవన్ కల్యాణ్, తనలాంటి వారు ఏ ఒక్కరో సరిపోరని ఆయన అన్నారు. చంద్రబాబుకు రాష్ట్రంపై ఏమాత్రం ప్రేమ, అభిమానం, చిత్తశుద్ధిపై అభిమానం ఉంటే ఓటుకు నోటు కేసుకు భయప డకుండా కేంద్రంలో తమ పార్టీ మంత్రులను, ఎంపీలతో రాజీనామాలు చేయించాలంటూ డిమా డ్ చేశారు. ముఖ్య మంత్రి హెూదాలో ప్రత్యేక హెూ దా ఉద్యమాన్ని ముందుండి నడిపించాలన్న ఆయన, రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నరని పేర్కొన్నారు. చరిత్రలో గొప్పవారిగా ఉండటానికి ప్రయత్నించాలని, చెడ్డవారుగా మిగిలిపోవద్దంటూ చంద్రబాబును ఉద్దేశించి అన్నారు. రాష్ట్రం కోసం నిస్వార్థంగా పనిచేయాలని, అంతే కాని వేదాలు వల్లించొద్దంటూ హితవు పలికారు.

మహారాష్ట్ర విద్యార్థులకు పాఠ్యాంశంగా 'మోదీ జీవిత చరిత్ర'



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అనుబంధ పాఠ్యాంశంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవితాన్ని వివరించే పుస్తకాన్ని చేర్చాలని మహారాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం 1.5 లక్షల పుస్తకాలను ఖరీదు చేయనుంది. వ్యక్తుల జీవిత చరిత్రలు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ఉండకూడదన్న మోదీ ఇదివరకటి వ్యాఖ్యల నేపథ్యంలోనూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. కాగా మహారాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ మహారాజా ఛత్రపతి శివాజీ పై రాసిన 3.4లక్షల పుస్తకాలను కొననుంది.

భారత్‌పై ట్రంప్ అసంతృప్తి



వాషింగ్టన్: అమెరికాకు చెందిన హార్లీ-డేవిడ్‌సన్ మోటారుసైకిళ్ల దిగుమతిపై భారత్ అధిక సుంకం వసూలు చేస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇది అంత మంచిది కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఇలాగే ఉంటే భారత్ నుంచి అమెరికాకు దిగుమతయ్యే మోటార్‌సైకిళ్లపైనా సుంకాన్ని పెంచుతామని హెచ్చరించారు. స్టీల్ పరిశ్రమకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ సభ్యులతో సమావేశమైన ట్రంప్ భారత్‌పై ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే తాజాగా భారత్ వీటిపై కస్టమ్స్ సుంకాన్ని మరింత తగ్గించింది. విదేశాల్లోనే పూర్తిగా తయారై దిగుమతి చేసుకునే ఈ బైక్‌లపై ప్రాథమిక సుంకాన్ని 50 శాతానికే పరిమితం చేసింది. గతంలో ఇది 800సీసీ అంతకన్నా తక్కువ సామర్థ్యం గల బైక్‌లపై 60శాతం, 800సీసీ అంతకన్నా ఎక్కువ సామర్థ్యం గల బైక్‌లపై 75శాతం సుంకం ఉంది. అయితే దీన్ని 50 శాతానికి తగ్గించిన తర్వాత ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇటీవల భారత ప్రభుత్వం హార్లీడేవిడ్‌సన్ బైక్‌లపై టారిఫ్‌ను 75శాతం నుంచి 50శాతానికి తగ్గించింది. కానీ ఇది సరిపోదు అని ట్రంప్ అన్నారు. అమెరికా భారత్ నుంచి దిగుమతి చేసుకునే బైక్‌లకు సుంకాన్ని విధించడంలేదని, భారత్ మాత్రం అధిక సుంకం వేస్తోందన్నారు. ఇలా ఉండకూడదని.. పరస్ప రం ఒకేలా ఉండాలని పేర్కొన్నారు. చాలా దేశాలతో ఇలాగే జరుగుతోందన్నారు. తమ బైక్‌లు ఇతర దేశాల్లోకి వెళ్లాలంటే పెద్ద మొత్తంలో సుంకం చెల్లించాల్సి వస్తోందన్నారు. ఇరు వైపులా ఒకేలా సుంకాలు చెల్లించేలా 'రెసిప్రోకల్ ట్యాక్స్' విధానం ఉండాలని వెల్లడించారు. ట్రంప్ ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయినప్పుడు జరిగిన సంభాషణను కూడా పరోక్షంగా ప్రస్తావించారు. 'భారత్ నుంచి ఓ గొప్ప జెంటిల్‌మెన్ ఫోన్ చేశారు.. మోటార్‌సైకిళ్లపై టారిఫ్‌ను 75శాతం, 100శాతం నుంచి కేవలం 50శాతానికి తగ్గించేశామని చెప్పారు. అయితే అమెరికాకు భారత్ నుంచి వేల సంఖ్యలో బైక్‌లు దిగుమతి అవుతున్నాయి.. కానీ వీటికి మనం విధించే సుంకం ఎంతో తెలుసా.. సున్నా 'అని శాసనకర్తలనుద్దేశించి ట్రంప్ అన్నారు. అందుకే తాను రెసిప్రోకల్ ట్యాక్స్ ఉండాలని అంటున్నానని చెప్పారు. తాను భారత్‌ను నిదించట్లేదని.. ఉదాహరణ కోసం చెప్పానని చెప్పుకొచ్చారు. అమెరికా విధానాన్ని అవకాశంగా తీసుకుని ఇతర దేశాలు లాభపడుతున్నాయి.. అలా కాకుండా ఇరు దేశాల నుంచి పరస్పరం ఒకేలా సుంకాలు వసూలు చేసుకునే విధానం ఉండాలని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

కేంద్ర మాజీ మంత్రి బుల్లిరామయ్య కన్నుమూత



తణుకు: కేంద్ర మాజీ మంత్రి, ఆంధ్రా షుగర్స్ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ బోళ్ల బుల్లి రామయ్య(92) పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలోని స్వగృహంలో మృతి చెందారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుల్లిరామయ్య 1926, జులై 9న తూర్పుగోదావరి జిల్లా తాటిపాక గ్రామంలో జన్మించారు. ఆయనకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. 1953 సంవత్సరంలో ఆంధ్రా షుగర్స్ లో చేరిన ఆయన వివిధ హోదాలలో పనిచేసి ఛైర్మన్, మేనేజింగు డైరక్టరు స్థాయికి ఎదిగారు. ఆంధ్రా షుగర్స్ కర్మాగారంలో ఆరువందల టన్నుల గానుగాట స్థాయి నుంచి ఆరువేల టన్నుల గానుగాట స్థాయికి సాంకేతికంగా అభివృద్ధిపరచటంలో కీలకపాత్ర వహించారు. 1984లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ రంగప్రవేశం చేశారు. రాజకీయాల్లో ప్రవేశించిన వెంటనే 1984లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా పోటీచేసి గెలుపొం దారు. 1984, 1991, 199 6, 1999 ఎన్నికల్లో ఏలూరు పార్లమెం టరీ నియోజకవర్గం నుంచి తెలుగు దేశంపార్టీ తరఫున పోటీచేసి గెలుపొం దారు. 1996-98 మధ్య కేంద్ర వాణి జ్యశాఖ సహాయమంత్రిగా పనిచేశారు. జిల్లా రాజకీయాలలో రెండు దశాబ్దాల పాటు కీలకపాత్ర వహించిన బోళ్ల బుల్లిరామయ్య వివాదారహితుడిగా, సౌమ్యుడిగా, స్నేహశీలిగా గుర్తింపు పొందారు. పారిశ్రామికవేత్తగా, రాజకీయవేత్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ఆయన మృతి వార్త తెలియగానే ఆంధ్రా షుగర్స్ కుటుంబసభ్యులు, తెదేపా శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పలు వురు ప్రముఖులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సీఎం చంద్రబాబు సంతాపం

బుల్లి రామయ్య మృతిపట్ల తెదేపా జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మంత్రులు నారా లోకేశ్, కామినేని శ్రీనివాస్, కళా వెంకట్రావు తదితరులు ఆయన మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

ప్రియా ప్రకాశ్‌పై పోలీస్ కేసు నమోదు



హైదరాబాద్ : గత నాలుగు రోజులుగా సోషల్ మీడియాలో ఆమె ఒక ట్రెండింగ్. తన కొంటె చూపులతో కుర్రకారు మనసులను అమాంతం దోచేసింది. తనే ప్రియా ప్రకాశ్ వారియర్. కేరళకు చెందిన ఈ అమ్మడు ఒక్క టీజర్‌తోనే వార్తల్లో నిలిచింది. తన కనుసైగలతో యువతను కట్టిపడేసింది. లక్షలాది మంది యువతీ యువకులు ఈ వీడియోను తమ వాట్సప్ స్టేటస్‌గా పెట్టుకున్నారంటే అతిశయోక్తి కాదు.అయితే ఈ బ్యూటీపై హైదరాబాద్‌లో పోలీస్ కేసు నమోదైంది. ఫరూక్ నగర్‌కు చెందిన కొంత మంది యువకులు ఫలక్‌నుమా స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా పాట చిత్రీకరణ జరిగిందని, ప్రియా ప్రకాశ్‌తో పాటు చిత్ర నిర్మాత, దర్శకులపై తగిన చర్యలు తీసుకోవాలంటూ వారు తమ లిఖితపూర్వక ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఒరు ఆదార్ లవ్' అనే మలయాళ సినిమాతో ప్రియాప్రకాశ్ వారియర్ అరంగేట్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో కనుసైగలతో, కన్నుగీటుతూ యువకుడిని ప్రేమమైకంలో ముంచెత్తే ప్రియాప్రకాశ్ వీడియో ఇప్పటికే సెన్సేషనల్ అయింది. ఈ ఒక్క వీడియోతో ఓవర్‌నైట్ ఆమె నేషనల్ స్టార్ అయిపోయింది. ఇన్‌స్టాగ్రామ్‌లో తనకు మిలియన్‌కుపైగా ఫాలోవర్లు యాడ్ అయ్యారు.

విశాఖకు రైల్వేజోన్ ప్రకటించాల్సిందే

ఎంపీ రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం: వి శాఖ కేంద్రంగా రైల్వేజోన్ ప్రకటించాల్సిందేనని శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్‌నాయుడు పునరుద్ఘాటిం చారు. బుధవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో రైల్వే సమస్యలపై భాష తెలియని ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే జోన్ అవశ్యకతపై ప్రధాని, రైల్వే మంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 4 రైల్వే డివిజన్లను కలుపుకుని కొత్త రైల్వే జోన్ ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. కుర్దా డివిజన్‌లోని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 7 స్టేషన్లను కొత్త జోన్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. రైల్వేజోన్ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా కట్టుబడి రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు.

ఢిల్లీలో దారుణం

నెల రోజులుగా సూట్‌కేసులోనే బాలుడి మృతదేహం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఇంట్లో అద్దెకుండే వ్యక్తి యజమాని కుమారుడిని దారుణంగా చంపి, మృత దేహాన్ని సూట్‌కేసు లో దాచిన సంఘటన ఢిల్లీలో చోటుచేసుకుంది. నింది తుడు సుమారు నెల క్రి తం ఈ హత్య చేసి ఉండొచ్చని మృతదేహం పరిస్థితిని బట్టి తెలుస్తోందని పోలీసులు చెబుతున్నారు. తన ఇష్టానుసారం పార్టీలు చేసుకోవడాన్ని బాలుడి తల్లిదండ్రులు అడ్డుకోవడంతో నిందితుడు విసుగు చెందినట్టు భావిస్తున్నారు.

వాలంటైన్ వేడుకలను నిషేధించిన లక్నో వర్సిటీ

లక్నో: వాలంటైన్స్ డే వేడుకలను లక్నో యూనివర్సిటీ నిషేధించింది. మహాశివరాత్రిని పురస్కరించుకుని అధికారులు బుధవారం వర్సిటీకి సెలవు ప్రకటించారు. వాలంటైన్స్ డే కూడా కావటంతో విద్యార్థులెవరైనా క్యాంపస్‌లో తిరిగినా, కూర్చున్నట్లు కనిపించినా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈనెల 14వ తేదీన తమ పిల్లలను వర్సిటీకి పంపవద్దంటూ తల్లిదండ్రులకు కూడా సమాచారం పంపారు. విదేశీ సంస్కృతి మోజులో పడిన కొందరు గత ఏడాది వర్సిటీ క్యాంపస్‌లో వాలంటైన్స్‌డే జరిపినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

కన్నైనా గన్నైనా ప్రియ స్టైలే వేరు

'ఒరు అదార్ లవ్' హీరోయిన్ ప్రియప్రకాశ్ వారియర్ ఇంకో సారి సంచలనం సృష్టించింది. మొన్న కంటి సైగలతో కుర్ర కారును ఉర్రూత లూగించిన ఈ అందాల భామ, తాజాగా ఫ్లైయింగ్ కిస్‌ను గన్‌లో లోడ్ చేసి ప్రియుడి వైపు ఫైర్ చేస్తూ మరోమారు కుర్రాళ్లను కట్టిపడేసింది.



పోటెత్తిన జన సంద్రం



















-ఫొటోగ్రాఫర్, న్యూస్‌లీడర్, విశాఖపట్నం

ఘనంగా దాడి రత్నాకర్ వివాహ వార్షికోత్సవం



హోమంలో పాల్గొన్న దాడి రత్నాకర్ దంపతులు



శుభాకాంక్షలు తెలియజేస్తున్న అభిమానులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: గవరపాలెం మాజీ మంత్రి దాడి వీరభద్రరావు స్వగృహంలో ఆయన తనయుడు రత్నాకర్, అచ్యుత దంపతుల వివాహ వార్షికోత్సవం వేడుకలు నిరాంబరంగా నిర్వహించారు. ముందుగా అభిమానులు ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు భారీ బాణాసంచాను అభిమానులు వెలిగించారు. ఈ కార్యక్రమంలో విల్లూరి రాజశేఖర్, దొడ్డి రమణ, మేడిశెట్టి సత్తిబాబు, యల్లపు శ్రీనివాసరావు, అరేపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో కూరగాయల మార్కెట్ వద్దగల సాధువుగుడివద్ద జరిగిన మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన హోమం కార్యక్రమంలో డైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్, అచ్చుత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహన్యాసక పూర్వక రుద్రాభిషేక మును ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ భూలోకనాయుడు, కాంగ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కశింకోట గవరపేట శివాలయంవద్ద జరిగిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు డైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్ బహుమతులను మంగళవారం రాత్రి అందజేశారు. మొదటి బహుమతిగా 15తులాల వెండి, రెండవ బహుమతిగా వాసింగ్ మిషన్ అందజేశారు. ఈ పోటీలు స్పోర్ట్సు గయిస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వేగి రామకోటి, వేగి వెంకటరావు, వేగి దొరబాబు, పెంటకోట శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ, భీశెట్టి నాగేశ్వరరావు, కొయిలాడ నాగు, బుద్ధ శ్యాం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ముఖలింగంలో శివరాత్రి ఉత్సవాలు



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: శ్రీకాకుళం జిల్లా ముఖలింగంలో వేంచేసియున్న శ్రీ ముఖ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం జాగరణతో వేడుకలు మొదలయ్యాయి. బుధవారం పడియా కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి విశేష కుంకుమార్చ నలు నిర్వహించారు. అలాగే గురువారం స్వామి వారికి,అమ్మవారికి పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహిస్తారు. అంతేకా కుండా పవిత్ర వంశధార నదీ తీరంలో పితృ శ్రార్ధాది తిల తర్పణాలు మొదలైనవి నిర్వహి స్తారు. 16వ తేదీన స్వామి వారికి చక్రతీర్థ స్నానం (త్రిశూల స్నానం) జరిపిస్తారు.అలాగే మధ్యాహ్నం 12గంటలకు స్వామి వారి ఉత్సవ మూర్తులను అత్యంత సుందరంగా అలంకరిం చబడిన నంది వాహనంపై మంగళవాయిద్యాలతో ఉత్తర దిశగా ఊరేగిస్తూ వంశధార నదీ తీరంలో గల తీర్థ ఘట్టంపై అర్చకస్వాముల వేదమంత్రోచ్ఛారణల మధ్య ఈ శూలస్నానం జరుగుతుంది. సాయంత్రం 67గంటలకు స్వామి వారి ఆలయంలో లింగాభరణ కార్యక్రమం నిర్వహిస్తారు.



ముఖలింగం విశిష్టతపై పుస్తకం

ముఖలింగం విశిష్టతను చాటిచెప్పేలా బొంగు ధనుంజయుడు అనే వ్యక్తి ఒక పుస్తకాన్ని రచించారు. 'శ్రీ ముఖలింగేశ్వర విలాసము' అనే శీర్షికతో ఆలయ స్థలపురాణం, ఆలయ చరిత్ర, స్థాపన, స్వామి వారి మహిమలకు సంబంధించి పుస్తకంలో విషయాలను పొందు పరిచి ఆలయ ప్రతిష్టను గురించి విస్తృత ప్రచారం చేస్తున్నారు.

ముఖలింగేశ్వర స్వామి వారి విశిష్టత



ఈ పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీకాకుళం పట్టణానికి 50కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇచ్చట వెలసిన శివుడు స్వయంభూగా ప్రతీతి. ఈ ఆలయాన్ని గంగ వంశపు రాజ వంశానికి చెందిన 2వ కామార్గవుడు 8వ శతాబ్ధంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. అనంతరం పర్లాకిమిడి రాజులు విష్ణువర్ధన మధుకర్ణ గణపతి ఆలయం పూర్తి చేయించి స్వామివారికి అర్చకులకు, భోగరాగాదులను ఏర్పాటు చేయించారు. ఈ ఆలయా నికి పర్లాకిమిడి రాజులు శాస్వత ధర్మకర్తలు.ఎక్కడా లేని విధంగా ఇక్కడి స్వామి వారికి ముఖం ఉంటుంది. ఇక్కడ మధు, కల్పవృక్షము ఉద్భవించినందున స్వామి వారికి గోకర్ణ, మధుకేశ్వరాయ అనే నామంకూడా ఉంది. వాస్తురీత్యా నిర్మించబడిన ఈ ఆలయంలో గంగచాళక్య శిల్పకళ గోచరిస్తుంది. శ్రీ శ్రీముఖలింగంలో తీర్థ రుషి, అఘోర, సద్యోజాత, వామదేవ మూర్తులు, అష్టలింగములు,వివిధ గణపతిమూర్తులు,కుమార స్వామి, భైరవస్వామి, శ్రీమహావిష్ణువు, పంచపీతా రాధన, స్థలము, కుభేరస్వామి, వారాహి అమ్మవారి ఆలయాలు ఉన్నాయి. త్రికోణాకృతిలో శ్రీ భీమేశ్వర, సోమేశ్వర, ఆలయాలు కూడా ఇక్కడ కలవు. ఇకపోతే బిందు, గయ, హంస,పిశాచ విమోచన, పక్షిమోచర, జంబు, సూర్య,సోమ తీర్థాలు ఉండడం విశేషం. ఈ క్షేత్ర విశేషాన్ని కుమారస్వామి, అగస్త్య మహర్షికి చెప్పినట్టుగా సంద్క పురాణం ఉత్తర భాగంలో 9వ అధ్యాయంలో పేర్కొనబడింది.



Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖ రూరల్
విశాఖపట్నం
గురువారం 15-2-2018

వృద్దులకు చీరలు పంపిణీ

గొలుగొండ, న్యూస్‌లీడర్: సుగుణకుమార్ వర్ధంతికి నిరుపేద వృద్దులకు మృతిని తల్లిదండ్రులు సింహాద్రి రాము చీరలు పంపిణీ చేశారు. మండలంలో జోగుంపేట గ్రామంలో సుగుణకుమార్ 5వ వర్ధంతిని పురస్కరించుకొని జోగుంపేట, పప్పుశెట్టిపాలెం, గొలుగొండ గ్రామాలకు చెందిన వంద మంది నిరుపేద వృద్దులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఏటా తమ కుమారుడు వర్ధంతిని అతని ఆత్మశాంతికి వృద్దులకు చీరలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిరుపేద మహిళలు ఉన్నారు.

నా ఉన్నతికి కారణం రాంగోపాల్ వర్మ

ఇప్పటి వరకు 150 సినిమాలకు మ్యూజిక్ కంపోజింగ్

టాలీవుడ్, బాలీవుడ్ మ్యూజిక్ కంపోజర్ రవిశంకర్



మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న సినీ మ్యూజికల్ నైట్ బృందం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఇప్పటి వరకు 150 సినిమాలకు అసిస్టెంట్ మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేశానని టాలీవుడ్, బాలీవుడ్ మ్యూజిక్ కంపోజర్ సర్కార్ - 3 ఫేమ్ చదరం రవిశంకర్ అన్నారు. బుధవారం ఉదయం విజయరామరాజుపేట మరిడిమాంబ ఆలయంలో సాక్షి హెరాల్కర్‌తో కలిసి ఏర్పాటైన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన ఈ ఉన్నతికి కారణం దర్శకులు రాంగోపాల్ వర్మ అని చెప్పారు. మ్యూజిక్ కంపోజర్‌గా రామ్‌గోపాల్ వర్మ సినిమా ప్రపంచానికి తనను పరిచయం చేశారన్నారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ అమితాబ్‌బచ్చన్‌తో తాను మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేశానని, జీవితంలో ఇది నాకు మరిచిపోలేని సంఘటన అని అన్నారు. రామగోపాల్ వర్మ దర్శకత్వం వహించిన రంగీలా - 2 సినిమాకు కూడా తానే మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేశానన్నారు. వర్మతో ఇప్పటి వరకు ఎనిమిది సినిమాలలో పనిచేశానన్నారు. తనను ముంబై తీసుకెళ్లింది కూడా వర్మేనని తెలిపారు. అళ్ల అవినాష్, తాను నీరాజనం సినిమాను తీయడం జరిగిందన్నారు. తాను ప్రపంచంలో అమెరికా, సింగపూర్, మలేసియా, దుబాయ్ తదితర దేశాలలో పర్యటించడం జరిగిందన్నారు. తన స్వగ్రామం మునగపాక మండలం గణపర్తి అని, తండ్రి రైల్వేలో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసేవారని, తనకు చిన్నప్పటి నుంచి మ్యూజిక్ అంటే ఇష్టమని, తాను ఇంతవాడిని అయ్యేందుకు మా తల్లిదండ్రులు సహకారమేనన్నారు. తన భార్య పీహెచ్‌డీ విద్యనభ్యసిస్తుందని, తనకు ఇద్దరు కుమార్తెలని తెలిపారు. రెహ్మాన్, వాసురావు, కోటి, వందేమాతరం శ్రీనివాసుల వద్ద అసిస్టెంట్ మ్యూజిక్ కంపోజర్‌గా తాను పనిచేశానని అన్నారు. తాను మొదటి మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేసిన చిత్రం ప్రియమణి నటించిన చిత్రం చండీ అని అన్నారు. ఇప్పటి వరకు 20 సినిమాలకు మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేశానన్నారు. మంచు మనోజ్ నటించిన ఎటాక్ సినిమాకు కూడా తాను మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేశానన్నారు. అమితాబచ్చన్ బాలీవుడ్ సర్కార్ - 3 సినిమాకు కూడా తానే మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేశానన్నారు. ప్రస్తుతం ఐదు సినిమాలకు మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేస్తున్నానని తెలిపారు. నట సామ్రాట్ అక్కినేని నాగార్జున నటించనున్న చిత్రానికి కూడా తాను మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేస్తున్నానని రవి శంకర్ తెలిపారు. ముందుగా శ్రీమరిడిమాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు విజయరామరాజుపేటలో జరగనున్న శ్రీమరిడిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తమచే ఏర్పాటు చేసిన సినీ మ్యూజికల్ నైట్‌ను అందరూ ఆశీర్వదించాలని కోరారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు అళ్ల రామకృష్ణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో అళ్ల రామచంద్రరావు, పలకా సత్యనారాయణ, యల్లంకి సత్తిబాబు, బొట్టా నాయుడు, పలకా రాము, కుండల రామకృష్ణ, పిట్టల బుద్దేషు, దాడి జగన్, ఆదారి స్వామి (అడ్వకేట్), ఆదారి కుమార్, ఉగ్గిన నర్సింగరావు, అప్పికొండ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టాలీవుడ్, బాలీవుడ్ మ్యూజిక్ కంపోజర్ రవిశంకర్

భయపడుతూ పరీక్షలకు హాజరు కావద్దు

ప్రశాంతంగా ఉంటేనే మంచి ఫలితాలు సాధిస్తారు

మునగపాక, న్యూస్‌లీడర్: పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు భయంతో పరీక్షలకు హాజరు కారాదని ప్రశాంతంగా ఉంటూ చదువుకొంటేనే మంచి ఫలితాలు సాధించవచ్చన ప్రముఖ విద్యావేత్త రమాకుమారి విద్యార్థులకు సూచించారు. స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్టువారి ఆధ్వర్యంలో మండలంలోని తోటాడ, తిమ్మరాజుపేట, పాటిపల్లి కస్తూర్బా ఆడపిల్లల పాఠశాల తదితర పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ఏ విధంగా రాస్తే మంచి ఫలితాలు సాధిస్తారు, భయపండాకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లోకన్నా తెల్లవారుజామున చదవుకోవాలని, చదివేటప్పుడు ప్రతీ గంటకు ఒకసారి 10 నిముషాలు విశ్రాంతి తీసుకోవాలని, అర్థంకాని విషయాలను రాసుకొని అర్థం చేసుకోవాలని, పరీక్షలు పూర్తయ్యేవరకు టీవీ, సెల్‌ఫోన్‌ల జోలికిపోకూడదని తదితర అంశాలను రమాదేవి వివరించారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రమాదేవి

9 మంది మావోయిస్టు మిలీషియా సభ్యులు లొంగుబాటు



లొంగిపోయిన మిలీషియా సభ్యులు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
నర్సీపట్నం ఏఎస్పీ అరీఫ్‌హఫీజ్ ఎదుట బుధవారం తొమ్మిది మావోయిస్టు మిలీషియా సభ్యులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏఎస్పీ వారి వివరాలను తెలియజేశారు. జర్త బొబ్బిలి(28), వంతల వీరన్న(45), జర్తా బాలరాజు(48), పాంగి మాగే(45), జర్త గంగమ్మ(40), కాకురి నారాయణమ్మ(40), కాకురి పార్వతి(20), జర్త సీతమ్మ(40), కాకురి లక్ష్మి(38)ల తొమ్మిది మంది లంగిపోయారు. వీరందరూ . కొయ్యూరు మండలం మఠంభీమవరం పంచాయతీ మండపల్లి గ్రామానికి చెందిన వారు. నిషేధిత మావోయిస్టులైనా కుడుమల వెంకటరావు అలియాస్ రవి, విఆర్‌ఎల్ గోపాల్ అలియాస్ ఆజాద్, జంబ్రిల వద్ద మూడు సంవత్సరాల క్రితం బయపెట్టి బలవంతంగా మిలీషియా సభ్యులుగా నియమించమైందని, మావోయిస్టులు భయపెట్టి, బలవంతం చేయడం వలన అక్రమంగా ఆయుధాలు కలిగి ఉంది సంచరిస్తున్న నిషేధిత మావోయిస్టులకు భోజనాలు పెట్టడం, వారిని ఒక గ్రామం నుండి మరొక గ్రామంకు దారి చూపడం, ప్రజలను భయపెట్టి బలవంతంగా మావోయిస్టు మీటింగ్లకు తరలించుట, అసాంఘిక కార్యక్రమాలలో పాలుపంచుకునేందుకు వారికి అన్ని విధాలా సహకరిస్తూ పోలీసు వారి కదలికలను వారికి ఎప్పటికప్పుడు తెలియ జేయడం వంటి కార్యక్రమాల్లో పాల్గొనట్లు ఆయన తెలిపారు. మావోయిస్టులు భయపెట్టి బలవంతంగా తీసుకొని వెళ్లడం వలన వారికి సహకరించినట్లు మావోయిస్టులు యొక్క హింసాత్మకంగా విధానాలు చూసి అటువంటి అసాంఘిక కార్యక్రమాలు తప్పు అని తెలుసుకొని స్వేచ్ఛాయుతమైన జీవనం కోసం లొంగిపోయినట్లు ఏఎస్పీ తెలిపారు. మావోయిస్టు మిలీషియా సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోవాలన్నారు. అటువంటి వారిపై తగిన పునరావాసం కల్పిస్తామని ఏఎస్పీ నర్సీపట్నం తెలియజేశారు.

ఇళ్ల మంజూరు పేరిట మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

కీలక నకిలీ స్టాంపులు, పత్రములు స్వాధీనం



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
ఎన్టీఆర్ గృహాలు ఇప్పిస్తానని ఆశచూపి ఒక్కొక్కరి దగ్గర నుంచి 7 వేలు వసూలు చేసి మోసగాడిని ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీసులు అరెస్టు చేస్తారు. ఈ మేరకు బుధవారం ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మళ్ల శేష మాట్లాడుతూ విశాఖలో టాయిలెట్లు నిర్మిస్తున్న లాజిస్టిక్ సంస్థలో గాజువాక ప్రాంతమునకు చెందిన కుప్ప నాగేశ్వరరావు అనే వ్యక్తి సూపర్ వైజర్ గా పనిచేస్తున్నాడు .ఈ క్రమంలో వజ్రపు హరీష్ తో పరిచయం ఏర్పడింది.ఆ వ్యక్తితో కలిసి ఇల్లు కావలసిన వారికి నకిలీ ఈమెయిల్స్ పంపడం, బ్యాంకుల లావాదేవీలు చేయడము నకిలీ పట్టాలు తయారు చేయించడం వంటివి చేసేవాడు. ఈ క్రమంలో ఈ పూర్తి ప్రతి ఇంటికి ఇళ్లు కావాల్సిన వారికి సర్వే నిమిత్తం వాళ్ళ ఇళ్లకు వెళ్లేవాడు వారికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు ఇప్పిస్తానని నమ్మ బలికి వారి వద్ద డబ్బులు గుంజాడు. తోజీవీఎంసీలోని అకౌంట్ సెక్షన్లో పనిచేస్తున్నానని తనకు అధికారులతో సత్సంబంధాలు ఉన్నాయని అందరిని నమ్మ దలచి అక్కడితో ఆగకుండా దరఖాస్తుల ఏళ్లకు ఓ వ్యక్తిని పంపించి సర్వే కూడా చేయించాడు. వారికి గుర్తింపు కార్డులు కూడా తయారు చేయించి వాట్సప్‌లో చేస్తుండేవాడు. అనంతరం వారందరికీ మెసేజ్లు పంపించి డబ్బులు కట్టాలని మెసేజ్ చేసేవాడు .దీంతో పలువరు నమ్మదలచి అయిదువేల నుంచి ఏడువేల వరకు అతనికి సమర్పించు కున్నారు. అనంతరము ఎంతకీ ఇళ్లు మంజూరు కాకపోవడంతో మోసపోయామని బాధితులు గ్రహించారు. అయితే ఈ నేపథ్యంలో మరో వ్యక్తికి ఇల్లు మంజూరు చేస్తానని నమ్మించి డబ్బులు తీసుకునే పనిలో ఉండగా ఈ విషయం తెలుసుకున్న బాధితులంతా అక్కడకు చేరుకున్నారు.ఎన్ఏడీ వద్ద గల కాపుకాచి బాధితుని ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీసులకు అప్పగించారు. ఇప్పటి వరకు గాజువాక మల్కాపురం ఎన్.ఏ.డి కొత్తరోడ్డు, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం తదితర ప్రాంతాల నుంచి బాధితులు తరలి వచ్చారని తెలిపారు. ఈ కేసు నిమిత్తం ఇరువురిపై 420, 468 కేసులు నమోదు చేసి వాళ్ళు రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు జే సురేష్, కె నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపై అవగాహన

రోలుగుంట, న్యూస్‌లీడర్:
జె.పి.అగ్రహారం గ్రామంలో గ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌పిసిఎల్ ఏరియా సేల్స్‌మేనేజర్ అనిసుర్ రెహమాన్ మాట్లాడుతూ కొత్త గ్యాస్ కనెక్షన్, రిజిస్ట్రేషన్, వినియోగదారునికి సంబంధించి వివరించారు. గ్యాస్ వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు, పొదుపు చిట్కాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ సత్యవతి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంపిడిఒ శచీదేవి, వెలుగు ఏపిఎం ఎం.లక్ష్మి పాల్గొన్నారు.

పెంటకోట జ్యోతికి ఘన నివాళులు



నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి దాడి

మునగపాక, న్యూస్‌లీడర్: మునగపాక మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సూరిశెట్టి సుధారాణి మాతృమూర్తి, పెంటకోట గాంధీ సతీమణి స్వర్గీయ పెంటకోట జ్యోతి సంతాప సభ బుధవారం మునగపాకలో నిర్వహించారు. ఈ మేరకు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జ్యోతి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే అనకాపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, మాజీ డీఎస్పీ పెంటకోట సత్యనారాయణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు దాడి ముసిలినాయుడు, సూరిశెట్టి రాము, పొలమరశెట్టి కుమారస్వామి, వైసీపీ ఎలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, మళ్ల సంజీవరావు తదితరులు నివాళులు అర్పించినవారిలో ఉన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయండి



మాట్లాడుతున్న ఎంపీడీవో దేవిడ్‌రాజ్

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల మండలం 28 పంచాయతీల్లో నిర్మాణం అవుతున్న మరుగుదొడ్లు వెంటనే పూర్తి చేసే విధంగా సిబ్బంది పనిచేయాలని ఎంపీడీవో దేవిడ్‌రాజ్ అన్నారు. బుధవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ దిగువస్థాయి సిబ్బందితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 25వ తేదీలోపు మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు మాడుగుల మండలంలో మూడువేల వరకు మరుగుదొడ్లు నిర్మాణం జరిగిందని, ప్రస్తుతం 2,976 మరుగుదొడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. 146 మంది వివిధ కారణాలు చెబుతూ మరుగుదొడ్లు నిర్మించడానికి ముందుకు రావడంలేదన్నారు. ఇప్పటి నుంచి సిబ్బంది గ్రామాలలో పర్యటించి మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కె.అప్పారావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



కశింకోట, న్యూస్‌లీడర్:
మహాశివరాత్రి పురస్కరించుకొని మండలంలోని పిసినికాడ రైల్వే ట్రాక్ ప్రక్కన గల శివాలయంలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్‌ఈసీఎస్ వైస్‌పర్సన్ మలసాల రమణారావు, వేగి గోపీకృష్ణ, ఆదారి నర్సింగరావు, కాంట్రేగుల సతీష్, సిదిరెడ్డి శ్రీనివాస్, పంచదార్ల సూరిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పన్ను చెల్లింపులకు ఎర్ర నోటీసులు ఇవ్వడం సరైంది కాదు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
విశాఖపట్నం కార్పొరేషన్ కన్న నర్సీపట్నం మున్సిపాలిటీలో ఎక్కువ పన్నులు వేశారని న్యాయపోరాటం చేస్తున్న పన్ను చెల్లింపుదారులకు ఎర్ర నోటీసులు ఇస్తామని, ఇంట్లో సామాన్లు తీసుకుపోతామని బెదిరిస్తున్న మున్సిపల్ అధికారులు వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ట్యాక్స్‌పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె.త్రిమూర్తులరెడ్డి, కె.శివనారాయణరాజు అన్నారు. పన్నులు తగ్గిస్తామని, జరిమానా లేకుండా చేస్తామని, పత్రికా ప్రకటన ద్వారా హామీ ఇచ్చిన మంత్రి వర్యులు అయ్యన్నపాత్రుడు తమ హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. పన్నుల మదింపుతో తేడాలు జరిగాయని అధికారులు తమను తప్పుదారి పట్టించారని చెబుతూ వచ్చిన మున్సిపల్ కౌన్సిలర్లు, పాలకవర్గం ఇప్పుడు నోరుమెదపకపోవడం ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. పన్నుల మదింపులో జరిగిన అవకతవకలు సరిచేయాలని అందుకు ఒక కమిటీని వేయాలని డిమాండ్ చేస్తున్నాము తప్ప పన్నులు కట్టడానికి ఏ విధమైన అభ్యంతరం లేదన్నారు. పన్నులు కట్టడానికి ఏ విధమైన అభ్యంతరం లేదన్నారు. పన్ను చెల్లింపుదారుల డిమాండ్లను పరిష్కరించని పక్షంలో నర్సీపట్నంలో పెద్ద ఎత్తున నిరాహారదీక్ష ఆందోళన పోరాటాలకు సిద్ధమౌతామని హెచ్చరించారు. ప్రజలను చైతన్యపరచ దానికి కార్యాచరణ రూపొందించామన్నారు.

కనుల పండువుగా మహా జాగరణ

కొత్తకోటలో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ

వేలాదిగా తరలివచ్చిన భక్తులు



వీరభద్రరావును సన్మానిస్తున్న పివిఎస్ఎన్.రాజు

రావికమతం, న్యూస్‌లీడర్:
మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలో గల కొత్తకోటలో రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాజాగరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మంగళవారం సాయంత్రం 6 గంటలకు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, రాజన్న ఫౌండేషన్ చైర్మన్ పివిఎస్ఎన్.రాజుల జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం తోడపెద్దుని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర భక్తులు వేలాది మంది భక్తులు పాల్గన్నారు. తదనంతరం సద్గురు రామకృష్ణానంద ప్రభోదించిన భక్తి ప్రవచనాలు గ్రామస్థులకు ఉర్రూతలూగించాయి. తదనంతరం విశాఖపట్నం, అనకాపల్లికి చెందిన బాల కళాకారులు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే మండలంలో గల పలువురు కళాకారులు వివిధ రకాలుగా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అబ్బురపరిచాయి. తదనంతరం జరిగిన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సోమేశ్వరస్వామి వారి ఆలయం వేద పండితులు బ్రహ్మశ్రీ చెరుకుపల్లి సంతోష్‌కుమార్, వేఫా రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన రుద్రాభిషేకం, రుద్ర హోమంలో వేలాది మంది భక్తులు పాల్గొని భక్తి పారవశ్యంతో పరవశించారు. అలాగే గ్రామంలో అందించిన 3వేల శివలింగాలను ఈ హోమంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు ఈ శివలింగాలను సమీపంలో గల కల్యాణ పోతురాజుబాబు ఆలయ సమీపంలో గల జలాశయంలో నిమజ్జనం చేశారు.

తరలివచ్చిన నాయకులు:
మహాజాగరణ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్యే, వైసిపి అధికార ప్రతినిధి కరణం ధర్మశ్రీ, కొత్తకోట సర్పంచ్ కోట నీలవేణి దంపతులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ఉగ్గిన నర్సయ్యనాయుడులు ఈ కార్యక్రమం పాల్గన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావుకు, కరణం ధర్మశ్రీకి, రాజన్న ఫౌండేషన్ అధిపతి పివిఎస్ఎన్.రాజు ఘనంగా సత్కరించారు.

తీర్థాల ద్వారా గ్రామాల అభివృద్ధి: పైల ప్రసాదరావు



విరాళం అందజేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల మండలం వీరవల్లి అగ్రహారం గ్రామంలో ఉమా భీమలింగేశ్వరతీర్థ మహోత్సవానికి ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శివదుర్గా యూత్ అధ్వర్యంలో సయ్యపురెడ్డి హరి, సుంకరబాబులు, అగస్త్రరావు సత్తిబాబు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పైలా ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామాల్లో తీర్థాలు జరిపించడం ద్వారా ఆధ్యాత్మికంగా గ్రామాల అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ తీర్థాల ద్వారా బంధువులు, స్నేహితులు ఏడాదికి ఒకసారి కలుసుకొని ఒకేచోట కలిసి కష్టసుఖాలు తెలుసుకుంటారన్నారు. అనంతరం స్వామివారి ఆలయానికి విరాళంగా నగదు అందించారు. ఈ కార్యక్రమంలో దొండా రమేష్, సయ్యపురెడ్డి శ్రీధర్, ఎం.అశోక్, జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణపులోవ జలాశయంలో పడి వ్యక్తికి గాయాలు

రావికమతం, న్యూస్‌లీడర్:
కల్యాణపులోవ జలాశయంలో ప్రమాదవశాత్తు జారి పడిన భక్తునికి కాలువిరిసింగి. బుధవారం ఉదయం మండలంలో గల అర్జాపురం గ్రామానికి చెందిన ముచ్చకర్ల అచ్చంనాయుడు కుటుంబ సమేతంగా కల్యాణపులోవ తిరునాళ్లకు వెళ్లాడు. సమీపంలో గల జలాశయంలో స్నానమాచరించేందుకు నీటిల దిగగా ప్రమాదవశాత్తు జారిపడటంత రాళ్ల మధ్యలో కుడి కాలు ఇరుక్కుపోవడంతో విరిగినట్లు పలువురు తెలిపారు. అచ్చంనాయుడును 108 ద్వారా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

16న ఉచిత నేత్ర వైద్య శిబిరం

మాడుగుల, న్యూస్‌లీడర్:
ఈ నెల 16వ తేదీ శుక్రవారం ఉదయం మాడుగుల పంచాయతీ భవనంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెలికాని అచ్యుతరావు తెలియజేశారు. బుధవారం ఉదయం ఆయన మాట్లాడుతూ చెలికాని సేవా ట్రస్టు సేవా కార్యక్రమాలలో భాగంగా శంకర్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.
కంటి సమస్యలతో బాధపడుతున్నవారు కళ్లు మసక కలిగిన వారు ఈ వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు, కంటి అద్దాలను కూడా తమ ట్రస్టు ద్వారా అందించే ఏర్పాటు చేశామని చెప్పారు.

రాధాకృష్ణ ఆలయానికి రహదారి సౌకర్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల మండలం దబ్బగుంట గ్రామంలో రైతుల పొలాల మధ్య వెలిసిన రాధాకృష్ణ ఆలయానికి సర్పంచ్ పెంటకోట అప్పారావు అధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు. ఎంతో కాలంగా ఈ రహదారి మట్టి రాళ్లతో నిండి ఉన్న కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి గమనించి పంచాయతీ సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. రాధాకృష్ణ ఆలయానికి సీసీ రోడ్డు నిర్మించడంపై ఆ ప్రాంత రైతులు ఆదారి బాబ్జీ, కాళ్ల సూర్యనారాయణ, కాళ్ల జగ్గారావు, రాపేటి సన్నిబాబు, యల్లపు బుల్లిబాబుతో పాటు ఆ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణ

నాతవరం, న్యూస్‌లీడర్:
రానున్న ఎన్నికల దృష్ట్యా టీడీపీ కార్యకర్తలు ఇప్పటి నుంచే పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాతవరం టీడీపీ మండలాధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోరారు. బుధవారం నాతవరం మండలం మర్రిపాలెం గ్రామంలో నాతవరం మండల స్థాయి తెలుగుదేశం పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ 2019లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కార్యకర్తలు ఇప్పటి నుంచే సైనికుల్లా పని చేయాలన్నారు. పదవుల కోసం ఆశ పడకుండా పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో నాతవరం మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, ఎస్సీసెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, నాతవరం మండల యూత్ అధ్యక్షులు వెంకటరమణ, నాతవరం పార్టీ అధ్యక్షులు ఇటంశెట్టి దివానం, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లందరికి ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
మండలంలోని తుమ్మపాల ముదిరాజ్ నగర్‌లో గల ముదిరాజ్ కళ్యాణ మండపంలో మంగళవారం విశాఖజిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘ జిల్లా అధ్యక్షుడు కనికెళ్ల బాబాజీరావు అధ్యక్షత వహించి జిల్లాలోను, రాష్ట్రంలోను ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు గుడాల సత్యనారాయణ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో ముదిరాజ్‌లు వివిధ రాష్ట్రాలలో వివిధ కేటగిరిల్లో రిజర్వేషన్లు పొందడం విడ్డూరంగా ఉందన్నారు. ముదిరాజ్‌లకు దేశంలో ఒకే కులం, ఒకే దేశం ఒకే రిజర్వేషన్ మాత్రమే అమలు జరిపితేనే రిజర్వేషన్ విధానం ద్వారా సమన్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో ముదిరాజ్‌లకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తేనే ఈ వర్గానికి సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయంపై భారత రాష్ట్రపతికి వినతిపత్రం అందించగా సానుకూలంగా స్పందించారన్నారు. ముదిరాజ్‌ల సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఏప్రిల్ నెలలో అనకాపల్లిలో భారీ బహిరంగసభ నిర్వహించ బడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఉండ్రు గోవిందరావు, గుత్తికొండ గణేశ్వరరావు, అనపర్తి శంకరరావు, మొలుగు రమణ, వేల్పులవీధి కాళిదాసు, అంగులూరి చిన్న, గెద్దం గురునాథరావు, అంగులూరి సత్యనారాయణ, సూరంపూడి రఘు రామయ్య, సన్నికంటి దుర్గా అప్పలరాజు, మొలుగు కోటేశ్వరరావు పాల్గొన్నారు.